సింద్‌బాద్ సాహసయాత్రలు
చిత్రవిచిత్రమైన అనుభవాలు
ఏమా అనుభవాలు? ఏమా సాహసయాత్ర?
వెంటనే కొని చదవండి
బాలల మనోరంజని బాలరంజని

ఆంధ్ర పత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From VIJAYAWADA & HYDERABAD — Regd. H/V.J No. 49

సంపుటం 77 సంచిక: 94 — విజయవాడ గురువారం 5-7-90 — పుటలు:8 వెల: రు. 1-30 పైసలు

రచయిత ఎవరో ఊహించండి!
అతి త్వరలో మీకోప్రత్యేకసీరియల్
ఆంధ్రపత్రిక లో
భారత మహాకావ్యం

హిందువుల హక్కులు కాలరాస్తే సహించం

మద్రాసు, జూలై 4 రామజన్మభూమి వివాదంలో హిందువుల హక్కులను కాలరాయడానికి జాతీయ ఫ్రంట్ ప్రభుత్వం ప్రయత్నిస్తే భారతీయ జనతా పార్టీ ప్రతిఘటిస్తుందని బి జె పి కార్యదర్శి శ్రీ జె పి. మాథుర్ బుధవారం తెలియజేశారు

ఈ విషయంలో జాతీయ ఫ్రంట్ నాయకులు పార్లమెంటు వెలువల ఏమన్నప్పటికి తమ పార్టీ పట్టించుకోదని, ఈ వివాదంలో హిందువుల హక్కులకు భంగకరంగా వారు పార్లమెంటులో ఎటువంటి ప్రయత్నాలు చేసినా తాము ప్రతిఘటిస్తామని ఆయన ఇక్కడ జరిగిన విలేకర్ల సమావేశంలో తెలిపారు

రామజన్మ భూమి ఆలయ నిర్మాణానికి విశ్వహిందూ పరిషత్ చేపట్టే శాంతియుత ఆందోళనాకార్యక్రమాలకు బి జె పి మద్దతు లభిస్తుందని శ్రీ మాథుర్ తెలిపారు పార్టీ సభ్యులు ఎటువంటి ఆందోళనల్లో పాల్గొంటారని ఆయన మరో ప్రశ్నకు జవాబుగా తెలిపారు ఆలయ నిర్మాణం వి హెచ్ పి కార్యక్రమమని, బి జె పి ది కాదని ఆయన వ్యక్తం చేశారు

దేవాలయ నిర్మాణ కార్యక్రమాన్ని 'రాజకీయం చేయదల్చుకోలేదు కాబట్టే' దాన్ని బి జె పి ఆమోదించలేదని, 'అది రాజకీయాలకంటే ఉన్నతమైన విషయం' అని ఆయన అన్నారు

ఎటువంటి హింసాకాండ జరగకుండా ఈ విషయంలో ఆందోళన జరపాలా అని ప్రశ్నించగా అవి శాంతియుతంగా జరిగే విషయం ప్రభుత్వంపైన, ముస్లిమ్లపైన ఆధారపడివున్నదని శ్రీ మాథుర్ అన్నారు.

బి జె.పి. జాతీయ ఫ్రంట్‌ను మోసగించిందని ఉపప్రధాని శ్రీ దేవీలాల్ అన్నీ విషయాన్ని ప్రస్తావించగా అటువంటి వ్యాఖ్యలు ఇప్పుడు 'అలంకారప్రాయపు తిట్లు' అయిపోయాయని, "జాతీయ ఫ్రంట్‌ను మేము మోసపుచ్చలేదు అయితే శ్రీ దేవీలాల్ కుమారుని అకృత్యాలను మేము బలపర్చలేదు" అని శ్రీ మాథుర్ అన్నారు

జనతాదల్‌లో అంతర్గత తగాదాలు ప్రభుత్వ ఉనికిని దెబ్బతిస్తే ప్రధాని శ్రీ వి పి సింగ్‌ను బి జె పి బలపరుస్తుందా అని అడగ్గా అటువంటి సందర్భం వస్తుందని తాను అనుకోవడం లేదని, అటువంటిది జరిగితే జనతాదల్ వ్యవహారంలో బి జె పి తలదూర్చదని స్పష్టం చేశారు

పాక్, భారత్ విదేశాంగ కార్యదర్శుల సంభాషణల గూర్చి అడగ్గా తమ దేశంలో పాకిస్తాన్ తీవ్రవాదుల శిక్షణా శిబిరాలను ఎత్తివేస్తుందని, కాశ్మీర్, పంజాబ్‌లో తీవ్రవాదులను రెచ్చగొట్టడం, వారికి సహకరించడం చేయదనే హామీని భారత్ పుచ్చుకోవాలని శ్రీ మాథుర్ అన్నారు

జాతీయ ఫ్రంట్ ప్రభుత్వ నూతన పారిశ్రామిక విధానం గూర్చి మాట్లాడుతూ భారతీయ పరిశ్రమలలో ఉదారవాదాన్ని బి జె పి సమర్థిస్తుందని అన్నారు అయితే దేశంలో బహుళజాతి సంస్థలు 'పట్టపగ్గాలు లేకుండా, అదుపులేకుండా' చొచ్చుకుని రావాలని తాము కోరుకోవడం లేదని ఆయన అన్నారు

ఈనెల 20వ తేదీ నుండి ఇక్కడ జరిగే పార్టీ జాతీయ కార్యవర్గ మూడురోజుల సమావేశంలో దేశ రాజకీయ పరిస్థితి గురించి, చిలిపి రంగాల్లో తీసుకోవలసిన చర్యలు గురించి చర్చిస్తారని ఆయన తెలిపారు

బి జె పి జాతీయ నాయకులతోపాటు, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఈ సమావేశంలో పాల్గొంటారు

వెన్నెపూసలనలో పన్నెత్తగిన కాంగ్రెస్: అసమ్మతి వాస్తవం: వై.ఎస్.ధృవీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూలై 4 గత ఏడు మాసాలలోను రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇబ్బందులలో పడిందని పార్లమెంటు సభ్యుడు, పి సి సి మాజీ అధ్యక్షుడు డా. వై. ఎస్ రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు

బుధవారం ఇక్కడ ప్రెస్‌క్లబ్‌లో 'మీట్ ది ప్రెస్' గోష్ఠిలో ప్రసంగిస్తూ పార్టీ ఇబ్బందుల్లో పడిందన్న విషయాన్ని గ్రహించి పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధీ దృష్టికి తీసుకొనివెళ్లామని, నక్సలిజం, హింసాకాండ్యం పెరగడం, మండల వ్యవస్థ, గ్రామోద్యోగ వ్యవస్థ మున్నగు అంశాలు ప్రధానమైనవిగా ఉన్నాయని, వీటిని గూర్చి పార్టీ అధ్యక్షునితో చర్చించామని ఆయన చెప్పారు

రాష్ట్ర కాంగ్రెస్‌లో అసమ్మతిని గూర్చి సభ్యులు అడిగిన ప్రశ్నలకు, మా ఇంటి సంగతులు మరీ అంత వివరంగా చర్చించడం బాగుండదు అని ఆయన అన్నారు.

డా. చెన్నారెడ్డితో తనకు వ్యక్తిగత విభేదాలు లేవని అంటూ ఆయన వైద్యచికిత్సకు వేరే దేశంలో ఉన్నప్పుడు ఇక్కడ వారిని గురించి మాట్లాడటం బాగుండదని డా. రాజశేఖరరెడ్డి అన్నారు.

లక్షలమంది కార్యకర్తలు ఉంటే, పదుల సంఖ్యలో పదవులు వస్తాయని, అందువలన పదవుల సమస్య ప్రధానం కాదని ఆయన పేర్కొన్నారు.

వ్యక్తుల మేలుకంటే, ప్రజల మేలు ముఖ్యం అని ఆయన అన్నారు.

పార్టీలో అసమ్మతి పత్రికల సృష్టి మాత్రమేనా అన్న ప్రశ్నకు ఏదో కొంత లేకుండా పత్రికలు వ్రాయడం సాధ్యం కాదన్న ఆధునిక సమాధానమిచ్చారు.

ముఖ్యమంత్రి పదవికి శ్రీ శ్రీనివాసులురెడ్డి పోటీలో ఉన్నట్లు ప్రకటించారు, మీరూ ఉన్నారా? అన్న ప్రశ్నకు తాను ఏ పోటీలోను లేనని

ఆయన సమాధానమిచ్చారు.

పదవి ఇస్తే ఏంచేస్తారు అన్న దానికి అదికూడా ఆలోచించాల్సిందే అని ఆయన అన్నారు.

అసమ్మతి అల్పపీడనమో, ఇంకా పెద్దదో కాలమే నిర్ణయిస్తుందని ఆయన అన్నారు.

తనకు అనుచరవర్గం అంటూ లేదని, వున్నవారు సహచరులేనని ఆయన పేర్కొన్నారు.

తెలుగుదేశం వారి మాదిరిగా గాక, కాంగ్రెస్ పార్టీలో వారికి స్వేచ్ఛ, ముఖ్యంగా వాక్‌స్వాతంత్ర్యం అధికమని డా. రెడ్డి అన్నారు.

తాను ఏ అసమ్మతి ప్రతినిధివర్గంలోను లేనని ఆయన చెప్పారు ప్రజల్లో పార్టీని మరింత పటిష్టవంతంగా తీసుకొనివెళ్లేందుకు సర్వటనకు వస్తున్నానని, పార్టీవారికి లేఖలు వ్రాసి బయలుదేరానని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

పార్టీ పట్ల, రాజీవ్‌గాంధీ నాయకత్వం పట్ల తమకు సంపూర్ణ విశ్వాసం ఉన్నదని ఆయన అన్నప్పుడు చెన్నారెడ్డి పట్ల లేదా? అని ప్రశ్నించగా, డా. రెడ్డి నవ్వి ఊరుకొన్నారు. కొద్దిసేపటి తర్వాత చెన్నారెడ్డి వ్యక్తిగత అభిప్రాయ భేదాలు లేవని అన్నారు.

డా. చెన్నారెడ్డి తిరిగి వచ్చాక పరిస్థితులను చక్కదిద్దగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

నక్సలిజంపై బెడిసికొట్టిన రాష్ట్ర ప్రయోగం

నక్సలిజంపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయోగం బెడిసికొట్టిందని డా. రాజశేఖరరెడ్డి అన్నారు.

ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన ప్రధానంగా నక్సలిజం, పెద్దరిజంలపైనే ప్రసంగాన్ని కేంద్రీకృతం చేశారు.

నక్సలిజంను కఠినంగా అణచివేయాలని, ప్రభుత్వానికి ప్రజల రక్షణ ముఖ్యమని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని నక్సలైట్లు "వాళ్ళ దృష్టిలో" బాగా వినియోగించుకొన్నారని కార్యకర్తలను పెంచుకొనేందుకు, ఆయుధాలను సమీకరించుకొనేందుకు, కోట్లు విరాళాలు వసూలు చేసుకొనేందుకు వీలుపడిందని డా. రెడ్డి అన్నారు.

సమస్యలకు నక్సలిజం పరిష్కారం కాదని, ఒకవేళ పరిష్కరిస్తే నక్సలిజం జిందాబాద్ అని అనవచ్చునని ఆయన

(మిగతా 3వ పేజీలో)

అసమ్మతిపర్వమా! రామరామ!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 4 : పార్టీ నాయకత్వంపై ఎవ్వరికీ అసమ్మతి, వ్యతిరేకత లేదని తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ ఎన్.టి. రామారావు స్పష్టం చేశారు. బుధవారం జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ ఎన్.టి. రామారావు పైవిధంగా పేర్కొన్నారు. పార్టీలో అసమ్మతి, వ్యతిరేకత వుంటే తాను పార్టీ అధ్యక్షునిగా ఎన్నికై వుండేవాణ్ణి కాదని ఆయన అన్నారు.



పార్టీ నాయకత్వం పట్ల అసమ్మతి వ్యక్తమవుతోంది కదా అని ఒక విలేఖరి ప్రశ్నించగా "వారు మీ ముందు అసమ్మతిని తెలిపారు" అని శ్రీ రామారావు ఎదురు ప్రశ్నవేశారు. పత్రికల్లో వార్తలు వచ్చాయి కదా అని మరొక విలేఖరి అన్నప్పుడు తానేమీ వ్యాఖ్యానించదలచుకోలేదని ఆయన చెప్పారు. కొవ్వూరు ఎమ్మెల్యే శ్రీ పి.వి. కృష్ణలాలు వ్రాసిన లేఖ విషయమై అడిగినప్పుడు అది రాష్ట్ర అడ్‌హాక్ కమిటీ కార్యవర్గ పరిశీలనలో వుందని ఆయన తెలిపారు.

ఆ లేఖ మిమ్మల్ని ఉద్దేశించే వ్రాశారు కదా అని అడిగినప్పుడు "అయినా అది కమిటీ పరిశీలిస్తోంది. నిర్ణయం తీసుకుంటుంది. కనుక నేను వ్యాఖ్యానించను" అని ఆయన జవాబిచ్చారు.

ఇదిలా వుండగా తెలుగుయువత, తెలుగు విద్యార్థి అనుబంధ సంస్థలకు మినహా మిగతా అనుబంధ సంస్థలకు, పార్టీ జిల్లా సంస్థలకు అడ్‌హాక్ కమిటీలను శ్రీ రామారావు ప్రకటించారు. ఎంతో శ్రద్ధతో శ్రమకోర్చి అన్ని కోణాల్లో పరిశీలించి తాము ఈ అడ్‌హాక్ కమిటీలను ప్రకటించామని ఆయన తెలిపారు. జిల్లాల పరిధుల్లో శాసనసభ్యులుగా పోటీ చేసి గెల్చిన, ఓడిన అభ్యర్థులతోపాటు చురుకైన కార్యకర్తలను పిలిపించి, దాపరికం లేకుండా అభిప్రాయాలను తెలుసుకొని జిల్లాకు ప్రకటించటం జరిగిందని ఆయన తెలిపారు. తమ పార్టీకి కుల, మత, విచక్షణ లేకుండానే అన్ని వర్గాల వారికి ప్రాతినిధ్యం కల్పించామని శ్రీ రామారావు వివరించారు.

తమ పార్టీ అదర్శవంతమైన ప్రజాస్వామ్యాన్ని ప్రతిబింబిస్తుంది కనుకనే నెలా పదిహేను రోజులప్పుడు శాసించి

(మిగతా 8వ పేజీలో)

'దేశం' అవశేషాలు తుడిచిపెట్టాలి

విజయవాడ, జూలై 4 (నవవార్త): వంగవీటి రంగా హత్యకుకారణమైన తెలుగుదేశం పార్టీని పతనం చేయాలని యు.ఐ., రాధా రంగా మిత్రమండలి కార్యకర్తలు దీక్షబూని విజయం సాధించారని, అయితే దాంతో గర్వపడకుండా ఇంకా ఆ పార్టీ అవశేషాలను పూర్తిగా తొలగించాల్సిన అవశ్యకతవున్నదని, దానికి రాధా రంగాలిచ్చిన స్ఫూర్తితో కృషిచేయాలని ఉయ్యూరు శాసనసభ్యులు శ్రీ వంగవీటి చలపతిరావు ఉద్బోధించారు.

బుధవారం నాడు స్థానిక రైస్ మిల్లర్ల హాలులో జరిగిన రాధా రంగా మిత్రమండలి, యు. ఐ.ర రాష్ట్రస్థాయి సభలను శ్రీ చలపతిరావు ప్రారంభిస్తూ రాష్ట్రంలో బలమైన సంఘంగా అభివృద్ధిచేసి ఇక్కలాది యువతీ యువకులను సభ్యులుగా చేర్పించాలని ఉద్బోధించారు.

సభకు సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ కోఛా శంకర్‌శర్మ అధ్యక్షత వహించారు. యు. ఐ. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ శంతన్‌కుమార్, బి.సి. సంక్షేమ సంఘం నాయకులు శ్రీ దామోదర్ తదితరులు ప్రసంగించారు. రాధా రంగా మిత్రమండలి, యునైటెడ్ ఇండిపెండెంట్సు రెండు సంఘాలకు కలిపి ఒకే కార్యవర్గాన్ని సభలో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా శ్రీ వంగవీటి చలపతిరావు (ఎం.ఎల్.ఎ) అధ్యక్షులుగా శ్రీ వి. శంతన్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ రామినేని ఆదినారాయణలు ఎన్నికయ్యారు. జిల్లా వారీగా కన్వీనర్లను, అడహాక్ కమిటీలను తరువాత నియామకం జరుగుతుందని సభలో ప్రకటించారు.

సభలో శ్రీ శంతన్‌కుమార్‌కు ఒక యువకుడు తన చేతివేలును బ్లేడుతో కోసుకుని రక్తంతో నుదుట తిలకం దిద్దాడు. వివిధ ప్రదేశాలనుంచి వచ్చిన ప్రతినిధులు ప్రసంగించారు.

విద్యార్థులపై వివిధ సందర్భాల్లో అక్రమంగా బనాయించిన కేసులు ఎత్తివేయాలని, సిటీ బస్సుల్లో విద్యార్థులకు కన్సెషన్‌పాసు ఇవ్వాలని, కళాశాలల్లో డొనేషన్‌లు రద్దుచేయాలని తదితర 13 డిమాండ్లతో తీర్మానాలు సభ ఆమోదించింది.

'దేశం' కమిటీలు ఇవిగో!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 4 : తెలుగుయువత, తెలుగు విద్యార్థి అనుబంధ సంస్థలకు మినహా మిగిలిన అనుబంధ సంస్థలకు, పార్టీ జిల్లా శాఖలకు అడ్‌హాక్ కమిటీలను తెలుగుదేశం పార్టీ అధినేత

శ్రీ దగ్గుపాటి

శ్రీ ఎన్. టి. రామారావు నేడు ప్రకటించారు.

కమిటీల కమామిషు ఇదే

శ్రీ రామారావు ప్రకటించిన అడ్‌హాక్ కమిటీల జాబితా కొందరికి సంతృప్తి, కొందరికి అసంతృప్తి కల్గించింది. కన్వీనర్ల, సభ్యుల నియామకం పాత పోకడల్లోనే జరిగిందని పార్టీ కార్యాలయంలో కొందరు కార్యకర్తలు విలేఖరుల ముందు వాపోయారు.

ప్రకాశం జిల్లా కన్వీనరుగా పార్టీ అధినేత రెండవ అల్లుడు మాజీ మంత్రి శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఇదే విధంగా గుంటూరుజిల్లా కన్వీనర్‌గా శ్రీ కోడెల శివప్రసాద్, తూర్పు గోదావరి జిల్లా కన్వీనర్‌గా శ్రీ విక్కాల రామచంద్ర

కోడెల, దగ్గుబాటి నియామకంపై అసంతృప్తి

రావు, అనంతపురం జిల్లా కన్వీనర్‌గా శ్రీ జొన్నా సూర్యనారాయణ, రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా శ్రీ దేవేంద్రగౌడ్, ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్‌గా శ్రీ చేణు గోపాలాచారి, వరంగల్ జిల్లా కన్వీనర్‌గా శ్రీ కడియం శ్రీహరి, ఖమ్మంజిల్లా కన్వీనర్‌గా శ్రీ పి. కృష్ణప్రసాద్, కర్నూలు జిల్లా కన్వీనర్‌గా శ్రీ ఫరూక్‌ల నియామకం పట్ల వారు అసంతృప్తిని వ్యక్తం చేశారు. తెలుగు మహిళ కన్వీనరుగా శ్రీమతి ప్రతిభాభారతి నియామకంపట్ల ఒక వర్గం అసంతృప్తిని వ్యక్తం చేసింది.

శ్రీకాకుళంజిల్లా

శ్రీకాకుళంజిల్లా కన్వీనరుగా శ్రీ గుండా అప్పలసూర్యనారాయణను నియమించారు. ఆయన శ్రీకాకుళం నియోజకవర్గానికి చెందినవారు. జిల్లా కమిటీలలో సభ్యులుగా ఆయా నియోజకవర్గాలకు చెందిన వారిని నియమించారు.

వారు శ్రీయుతులు యం.వి. కృష్ణారావు (ఇచ్ఛాపురం), తమ్మినేని

శ్రీ రామచంద్రరాజు

సీతారామ్ (ఆముదాలవలస), కుంచాడ సత్యనారాయణ (పాలకొండ), నిమ్మ ప్రభాకరరావు (నరసన్నపేట), పి. బాలకృష్ణ (సోంపేట), టి. నాగేశ్వరరావు (పెక్కలి), బి. వాసుదేవనాయుడు (పుణుగూరు), ఎ. మోహనరావు (శ్రీకాకుళం - పట్టణం).

విజయనగరం

విజయనగరం జిల్లా కన్వీనర్‌గా శ్రీ ఎడ్ల రమణమూర్తి వుంటారు సభ్యులుగా శ్రీయుతులు కోళ్ల అప్పలనాయుడు (శాసనసభ్యుడు-ఉత్తరపల్లి), సంపంగి వెంకటచిన్న అప్పలనాయుడు (బొబ్బిలి), గద్దె రామలింగస్వామి (విజయనగరం), పై. ప్రదీప్‌దేవ్ (నాగూరు), పి. రాజన్న (ఉత్తరపల్లి), ఆర్. పి. బంజాదేవ్ (సాలూరు), పాల్నాంది సూర్యనారాయణ (సత్తివాడ), గద్దె బాబూరావు (పిపురుపల్లి-పట్టణం).

విశాఖజిల్లా

విశాఖజిల్లా కన్వీనర్‌గా పి. అప్పలనరసింహం (పెందుర్తి)ని నియమించారు. సభ్యులుగా శ్రీయుతులు బి. సత్యనారాయణమూర్తి (శాసనసభ్యుడు-పరవాడ), పప్పల చలపతిరావు (ఎం.ఎల్.ఎ.-యలమంచిలి), కాకర నూకరాజు (యం. ఎల్.ఎ.-పాయకరావుపేట), సిహెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం), యం. వి వి సత్యనారాయణ (వంతపల్లి), సెట్టి లక్ష్మణుడు (పాడేరు), చినబాబు పుష్పతరాజు యిమామహేశ్వరరావు (మూడుగుల), దాడి వీరభద్రరావు (యం.ఎల్

(మిగతా 8వ పేజీలో)

పార్టీలో గ్రూపులను అనుమతించం

జైపూర్, జూలై 4 కాంగ్రెస్ పార్టీలో మురా ధోరణిపై కఠినంగా వ్యవహరించగలమని పార్టీ అధ్యక్షులు శ్రీ రాజీవ్‌గాంధి హెచ్చరించారు

బుధవారంనాడు ఇక్కడ జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అధికార తాబేదార్లను పూర్తిగా తుడిచిపెడతామని, పార్టీ నిర్మాణ ఎన్నికలను త్వరలోనే నిర్వహిస్తామని చెప్పారు. పార్టీని పటిష్టపరిచేందుకు త్వరలో పార్టీనియమావళిని మార్చు చేస్తామని అన్నారు. పార్టీ వ్యతిరేకులను పార్టీలో స్థానం లేకుండా ఏరివేస్తామని చెప్పారు బోగస్ సభ్యత్వాన్ని నివారించేందుకు ఖచ్చితమైన రీతిలో సభ్యత్వాన్ని చేర్పించే ఉద్యమాన్ని చేపడతామన్నారు

ఎయిర్ బస్‌లకు తిరిగి రెక్కలు

న్యూఢిల్లీ, జూలై 4 : నిలిపివేసిన ఎయిర్‌బస్ ఎ-320 విమానాలన్నింటిని తిరిగి దశల వారిగా వినియోగంలో పెట్టాలని కేంద్ర మంత్రివర్గం గురువారంనాడు నిర్ణయించింది

బెంగుళూరు దుర్ఘటన అనంతరం ఫిబ్రవరి 19వ తేదీ నుంచి ఈ విమానాలను ఉపయోగించటం లేదు. కాగా ఈ విమానాల మంచి చెడులపై నివుణుల కమిటీ చేసిన సిఫార్సులన్నింటిని మంత్రివర్గం ఆమోదించింది. ఈనిర్ణయం ప్రకారమే ఎయిర్ బస్సులను తిరిగి ప్రవేశపెడతారు

మాజీ మంత్రి చౌదరి కన్నుమూత

అనంతపూర్, జూలై 4 మాజీ మంత్రి శ్రీ పి వి. చౌదరి తీవ్రమైన గుండెపోటుతో మరణించారు ఆయన వయస్సు 76 సంవత్సరాలు ఆయనకు భార్య, ఐదుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు వున్నారు రెండు సార్లు శాసనసభ్యునిగా,ఒకసారి శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యారు శ్రీ పి వి నరసింహారావు మంత్రివర్గంలోను, 1978లో ఏర్పడిన శ్రీ చెన్నారెడ్డి మంత్రివర్గంలోను మంత్రిగా వున్నారు మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డికి శ్రీ చౌదరి సన్నిహిత సహచరుడు

వారం-వర్జ్యం

గురువారం

శ్రీ ప్రమోదనామ సం. ఆషాఢమాస శు. త్రయోదశి: రా. 3-30, అమా: ప. 9-02, వర్జ్యం: ప. 3-16 మొదలు 5-03 వరకు

ఒక్కక్షణం

అస్సాంలో చమురుశుద్ధి కర్మాగారం

న్యూఢిల్లీ, జూలై 4: అస్సాంలో చమురు శుద్ధి కర్మాగారం యేర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి యిచ్చింది. మంగళవారం కలుసుకున్న ఐక్య గిరిజన జాతీయవాదుల విమోచనా సమాన్యా ప్రతినిధి వర్గానికి ప్రధాని శ్రీ వి.పి. సింగ్ ఈ సంగతి తెలిపారు.

బక్రీద్ వేడుకలు

బొంబాయి, జూలై 4 : బొంబాయి నగరంలో ముస్లిం సోదరులు నేడు సాంప్రదాయబద్ధంగా, అత్యుత్సాహంతోను బక్రీద్ పండుగను జరుపుకున్నారు. జోగేశ్వరం, కుర్లా, బాంద్రా, మహీమ్, మహమ్మదాలీ రోడ్ తదితర ప్రాంతాలలో గల మసీదులలో ముస్లింలు ప్రార్థనలు జరిపారు.

బక్రీదు పండుగ సందర్భంగా విజయవాడ కొత్త పేట ఈద్‌గా మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు.

విమర్శలు ఎదురైనా గోర్బా పదవి పదిలం

మాస్కో, జూలై 4 సోవియట్ కమ్యూనిస్టు పార్టీ మహాసభలో మిఖాయిల్ గోర్బచెవ్‌పై వివిధ కోణాల నుండి విమర్శల బాణాలు సంధించబడుతున్నప్పటికీ ఆయన పదవికి మాత్రం ఎటువంటి గండం లేదని భావిస్తున్నారు

"మేము ఓటు చేయవలసి వస్తే, గోర్బచెవ్‌కే ఓటు వేస్తాం. ఎందుకంటే అంతకుమించి మరో ప్రత్యామ్నాయం లేదు" అని విత్తలా కార్పెంకో అనే ప్రతినిధి చెప్పారు మితవాద వాదులుగా పరిగణించబడే సంప్రదాయ కమ్యూనిస్టులు, అతివాదుల ముద్ర పొందిన సంస్కరణ వాదులు కూడా గోర్బచెవ్ పైపుయే ఆకర్షితులవుతున్నారు వచ్చే వారంలో మహాసభ వాయిదా పడే ముందు నూతన ప్రధానకార్యదర్శిని ఎన్నికుంటారు పార్టీ చీలిపోకుండా ముక్కలైపోకుండ నివారించే శక్తి గోర్బచెవ్‌కు మాత్రమే ఉన్నదని ఇరువక్షాల వారు కూడా భావిస్తున్నారు

దేశాధినేతగాను, పార్టీ నేతగాను రోడు పదవులలో గోర్బచెవ్ కొనసాగటం మంచిదికాదని రెండు వారాల క్రితం మితవాద నాయకుడు పోలిట్ బ్యూరో సభ్యుడు మేగోర్‌లిగచెవ్ అన్నారు. అయితే మంగళవారంనాడు మహాసభలో ప్రసంగించిన లిగచెవ్ పాత డిమాండ్‌ను పునరుద్ఘాటించలేదు అలాగే గోర్బచెవ్ పై వ్యక్తిగత దాడి కూడా లేకుండా జాగ్రత్త పడి ప్రసంగించారు

లిగచెవ్ తర్వాత ప్రసంగిస్తూ సంస్కరణ వాదం పై తీవ్ర విమర్శలు చేసిన వ్లాడిమిర్ క్రివ్కోవ్ కూడా ప్రధాన కార్యదర్శి పదవికి గోర్బచెవ్‌నే బలపరుస్తానని చెప్పారు

ఆగ్నేయరైల్వే

టెండర్లు

వాల్తేరు డివిజనులోని మెయిన్‌లైనుపై యీ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు అనుభవం గల కంట్రాక్టర్ల నుండి వేర్వేరు సీల్డు టెండర్లు (Tender Notice No 2/90/MYD/WAT/ENGG) కోరబడుచున్నవి

వ. నెం	పని వివరము	టెండరుతోపాటు చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము	సుమారు పనివిలువ	టెండరు తెరచు తేది
		రు	రు	
1.	వాల్తేరు వద్ద ఎం పి ఎం కాలనీలో టైపు-I, II మరియు III క్వార్టర్లలో నీటిసరఫరా మెయింటెనెన్స్	7125	285000	19-7-90
2.	ఎం.ఎస్.ఐ/విశాఖపట్నం వద్ద 100 ఎఛ్.ఎం. వ్యాసం 50మీటర్లు లోతు గొట్టపు బావి నిర్మాణము	650	26000	19-7-90
3.	సి.పి.ఎం. ఎస్. కార్యాలయములో సైకిల్ షెడ్డు మరియు DLS-Watకు సైకిల్ మరియు స్కూటర్ షెడ్డు నిర్మాణము.	3150	126000	25-7-90
4.	సెంట్రల్ సిక్ లైనులో లైను నెం.2 (క్రేన్‌లైను)లో ఫిట్ మరియు DLS/Wat వద్ద లోకో బాక్సు రూములో ఫిట్ నిర్మాణము	1525	61000	25-7-90
5.	IOW/DLS-వాల్తేరుకు ప్రవారి గోడ మరియు స్టోర్సు నిర్మాణము.	1875	75000	31-7-90
6.	AEN-II/Wat వారి జూరిస్ డిక్షన్‌లో మినలేనియన్ పనులు.	3625	145000	31-7-90

గమనిక:

1. టెండర్లు తెరచు తేదిన సా. 15-00 గంటల వరకు స్వీకరించి, అదేరోజు సా. 15-30 గంటలకు హాజరైన టెండరర్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.
2. టెండరు ఫారములు (యితరులకు మార్చుకొనరాదు) పూర్తి వివరములను పెట్టు 1కి రు. 50/- (యాభయి రూపాయిలు మాత్రం) డివిజనల్ క్యాషియర్ అండ్ పే మాస్టర్, ఆగ్నేయ రైల్వే, వాల్తేరు వారికి గాని లేదా విశాఖపట్నం (రైల్వే స్టేషన్) మినహా వాల్తేరు డివిజనులోని ఏ స్టేషన్ మాస్టరుకైనా చెల్లించి (ఈ పైకం తిరిగి యివ్వబడదు) సదరు రశీదును దాఖలు చేసుకొని యీ దిగువ సంతకపుదారుని కార్యాలయము నుండి ఫారములు పొందవచ్చును.
3. టెండరు ఫారములు టెండరు తెరచు తేదీకి ముందు రోజు సా. 17-00 గంటల వరకు జారీచేయబడును.
4. టెండరు ఫారముల ఖరీదుకు మనిఆర్డర్లు అంగీకరించబడవు.

డివిజనల్ రైల్వేమేనేజరు,
(ఇంజనీరింగ్), వాల్తేరు.

Engg-187/dt. 27-6-90

ఆగ్నేయరైల్వే

టెండర్లు

వాల్తేరు డివిజనులోని కొత్తవలస-కిరండూల్ లైనుపై యీ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు అనుభవం గల కంట్రాక్టర్ల నుండి వేర్వేరు సీల్డు టెండర్లు (Tender Notice No.4/90/KK-II/WAT/Engg) కోరబడుచున్నవి.

క్ర నెం.	పని వివరము	టెండరుతోపాటు చెల్లించవలసిన ధరావత్తుసొమ్ము	సుమారు పనివిలువ
		రు	రు
1.	కి.కి. లైనుపై కి.మీ. 300-306 (T.P.Q-JDBమధ్య)ఆమోదించిన రకమునకు చెందిన 50ఎం.ఎం. సైజు గట్టి మన్నికైన రాతి కంకర 3000 ఘ.మీ. సరఫరా చేసి, లాట్ల రూపంలోడెలివరి యిచ్చుట మరియు వైదరు కంకరను ట్రాకు, పెన్సులోనికి వత్తుబాటు చేయుట.	10000	450000
2.	-డిటో- కి.కి. లైనుపై కి.మీ. 306 నుండి 312 వరకు (TPQ-JDB మధ్య) 3000 ఘ.మీ.	10000	450000
3.	-డిటో- కి.కి. లైనుపై కి.మీ. 317నుండి 322 వరకు (TPQ-BDXX-DMK మధ్య) 2500 ఘ.మీ.	9375	375000
4.	-డిటో- కి.కి. లైనుపై కి.మీ. 392 నుండి 403 వరకు (DPF-GIZ, GLZ-DWZ మధ్య) 5000 ఘ.మీ.	15000	750000
5.	-డిటో-కి.కి. లైనుపై కి.మీ. 414 నుండి 426 వరకు (KMLR-BHNS మధ్య) 5000 ఘ.మీ.	15000	750000
6.	-డిటో- కి.మీ. 426 నుండి 432 వరకు (BHNS-BCHL మధ్య)2500 ఘ.మీ.	9375	375000
7.	-డిటో- కి.మీ. 437 నుండి 445 వరకు (BCHL-KRDL మధ్య) 4000 ఘ. మీ.	12000	600000
8.	-డిటో- కి.కి. లైనుపై కి.మీ 253 నుండి 256 వరకు (CJS-KPRR మధ్య) 1500 ఘ.మీ.	5625	225000
9.	BCHL ఎంట్రీలైను (BCHL/O-BCHL/44) 1500 ఘ.మీ.	3750	150000
10.	కి.కి. లైనుపై దంటెవాడ డిపో వద్దకు ఆమోదించిన రకమునకు చెందిన 50 ఎం.ఎం. గేజి గట్టిమన్నికైన రాతికంకర 5000 ఘ.మీ. సరఫరాచేసి, లాట్ల రూపంలో డెలివరి యిచ్చుట మరియు వైదరు కంకరను వాగన్లలోనికి లోడ్ చేయుట.	14000	700000

టెండర్లు తేది 13-7-1990 సా. 15-00 గంటల వరకు స్వీకరించి, అదేరోజు సా 15-30 గంటలకు హాజరైన టెండరర్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

టెండరుతో పాటు సరఫరా చేయనున్న 50 ఎం.ఎం. సైజు సమూనా కంకరను మూడింటిలో సీలువేసి టెండరర్ల సంతకం, తేదీతో యివ్వవలెను ఇదికాకుండా సదరు రాతి కంకర బ్లాకులు 6"X6"12" సైజువి మూడింటిని కూడా టెండరుతో యివ్వవలెను సమూనాలను టెండరు తెరచే రోజున యివ్వవలసి వుంటుంది పోస్టులో టెండర్లు దాఖలు చేసుకొనేవారు సమూనాలను టెండరర్లు గాని, వారి ప్రతినిధులు గాని టెండర్లు తెరచు రోజుకు తీసుకొని రావలెను టెండరు పెట్టెను నిర్ణీత సమయమునకు తెరచిన తరువాత టెండర్లతో సమూనాలు జతపరచనప్పుడు సదరు టెండర్లు విప్పిచూడరు సమూనా కంకర జతపర్చిన టెంగరు కవర్లో మాత్రమే తెరచి, హాజరైన టెండరర్ల సమక్షంలో చదివెదరు

టెండరు ఫారములు (యితరులకు మార్చుకొనరాదు) వివరములను పెట్టు 1కి రు. 50 /- (యాభయి రూపాయలు మాత్రం)లు డివిజనల్ క్యాషియర్ అండ్ పే మాస్టరు, ఆగ్నేయ రైల్వే, వాల్తేరు వారికి గాని లేదా వాల్తేరు మినహా వాల్తేరు డివిజనులోని ఏ స్టేషన్ మాస్టరుకైనా చెల్లించి (ఈ పైకం తిరిగి యివ్వబడదు.) సదరు రశీదును దాఖలు చేసుకొని యీ దిగువ సంతకపుదారుని కార్యాలయము నుండి ఫారములు పొందవచ్చును

టెండరు ఫారములు టెండరు తెరచు తేదికి ముందు రోజు అనగా 12-7-1990 సా. 17-00 గంటల వరకు జారీ చేయబడును

డివిజనల్ రైల్వేమేనేజరు
(ఇంజనీరింగ్), వాల్తేరు

Engg-186/dt 27-6-90

స్వయంసంవృద్ధి పారిశ్రామికవిధానం

అహ్మద్‌నగర్, జూలై 4 స్వయం సంవృద్ధి ఆర్థిక విధానాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రొఫెసర్ మధు దండావతే బుధవారం ఇక్కడ అన్నారు

ఆడియో వీడియో కాసెట్ల ఉత్పత్తి కోసం రు 175 కోట్ల వ్యయంతో చేపట్టే పథకానికి శంఖుస్థాపన చేస్తూ శ్రీ దండావతే నూతన పారిశ్రామిక విధానంపై చెలరేగిన గందరగోళాన్ని తొలగించడానికి ప్రయత్నించారు

మాగ్నెటిక్ టేపుల రంగంలో నూటికి నూరు పాళ్లు ఎగుమతి కోసం ఉద్దేశించబడిన మొట్టమొదటి యూనిట్ ఇదే

విదేశీ మారక ద్రవ్య నిల్వలను అభివృద్ధి చేయడానికి, దాన్ని పెంచడానికి నూతన పారిశ్రామిక విధానంలో ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని శ్రీ దండావతే తెలిపారు

ఈ విధానం వల్ల బహుళ జాతీయ సంస్థలు మళ్లీ దేశంలో పెద్ద ఎత్తున వుంజుకుంటాయని కొందరికి అపోహ కలిగిందని ప్రొఫెసర్ దండావతే తెలిపారు విదేశీ పెట్టుబడులను 'పాజిటివ్ జాబితా'లో వున్న పరిశ్రమలకు, 'తీవ్రమైన సాంకేతిక లోపాలున్న' పరిశ్రమలకు మాత్రమే పరిమితం చేస్తామని ఆయన స్పష్టం చేశారు కుటీర, వ్యవసాయ ప్రాతిపదికగల, వినిమయదార్ల పరిశ్రమల్లో విదేశీ పెట్టుబడులను అనుమతించమని మంత్రి తెలిపారు

అభివృద్ధి చెందిన దేశాలు తమ నికర జాతీయ ఉత్పత్తి (జి.ఎన్ పి)లో కనీసం ఒక శాతాన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహాయంగా పంపించాలని బ్రాండ్ట్ కమిషన్ నివేదికను ప్రస్తావిస్తూ ఈ దేశాల నుండి అసలు కేవలం 0.3 శాతం సహాయం అందుతోందని, అందులో భారత్ వాటా అతి తక్కువని శ్రీ దండావతే అన్నారు తూర్పు యూరపు పరిణామాలవల్ల అది మరింత తగ్గవచ్చని ఆయన అన్నారు

"నేను ఈ ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేయడానికి అహ్మద్‌నగర్ వరకు రావడానికి కారణం ఇది, నూటికి నూరు శాతం ఎగుమతుల కోసం ఉద్దేశించబడిన యూనిట్ కావడం ఇది మనకు విలువైన మారకద్రవ్యాన్ని సమకూరుస్తుంది" అని ఆయన అన్నారు

తమ సరకులను ఎగుమతి చేసే పరిశ్రమలకు అవసరమయ్యే పారిశ్రామిక యంత్రాలపై కస్టమ్స్ డ్యూటీని తగ్గిస్తారని ఆయన తెలిపారు

హాంగ్‌కాంగ్ సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టాలనుకున్న ఈ ప్రాజెక్టు 2 వేల మీటర్ల ఆడియో టేపులు, 30 లక్షల విడియోకాసెట్లు, 200 లక్షల ఆడియో కాసెట్లు ఉత్పత్తి చేయగలిగే సామర్థ్యం కలిగివుంటుంది.

పంజాబ్‌లో 10మంది హతం

చండీఘర్, జూలై 4 సైనిక జవాన్, ఇద్దరు పెద్దరిస్టులతో సహా మొత్తం పది మంది గత 24 గంటల కాలంలో జరిగిన ఘటనలలో చనిపోయారు

కాగా పదిమంది పెద్దరిస్టులను భద్రతాదళాలు నిర్బంధంలోకి తీసుకున్నాయి

తరన్‌తరన్ పోలీసు జిల్లా పరిధిలోగల భురేష్కన్ గ్రామం వద్ద ఒక ఉగ్రవాదుల మురా పొంచిఉండి పట్టి నుండి ఖేమ్‌కరన్ వెళుతున్న రెండు సైనిక శకటాలపై దాడిచేసిన సంఘటనలో నలుగురు సైనిక సిబ్బంది గాయపడ్డారు వారిలో ఒకరు ఆసుపత్రిలో చేర్చిన అనంతరం మరణించాడు మరణించిన ఉద్యోగిని నాయక్ చెన్నన్‌సింగ్‌గా గుర్తించారు. ఆ సైనిక శకటాలు డోగ్రా సైనిక విభాగం 9వ బెటాలియన్‌కి చెందినవి

మజితా పోలీసు జిల్లా పరిధిలో గల కోట్‌హార్జేరామ్ గ్రామ సమీపాన ఉగ్రవాదుల్లో అంతఃకలహాలు చెలరేగటంతో ఇద్దరు ఉగ్రవాదులు మరణించారు చనిపోయిన ఉగ్రవాదులను కేవాల్‌సింగ్, గోపాల్‌సింగ్‌లుగా గుర్తించారు గ్రామ సర్పంచ్ సుఖదేవ్‌సింగ్‌ను కూడా ఉగ్రవాదులు కాల్చి చంపారు

విఖిక్రత గ్రామం సమీపాన ఉగ్రవాదులకు, పోలీసులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి.

ఏలూరు, జూలై 4 వంగవీటి మోహనరంగా జయంతి బుధవారం జరుగుచున్న సందర్భంగా ఇక్కడ తూర్పువీధి గంగానమ్మ గుడి సెంటర్‌లో మంగళవారం రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత జెండాలు, తోరణాలు కడుతూ ఉత్సవ ఏర్పాట్లు చేస్తున్న రాధా-రంగా మిత్రమండలి సభ్యులపై ప్రత్యర్థి మురా కత్తులు వగైరా మారణాయుధాలతో దాడిచేయటంతో ఒక వ్యక్తి అక్కడికక్కడ మృతి చెందగా మరొక వ్యక్తి గాయపడ్డారు మిగిలిన వారు పారిపోయి ప్రాణాలు దక్కించుకున్నారు

రాధా-రంగా మిత్రమండలి కార్యకర్త అయిన తోట రవి ఇంటికి ప్రత్యర్థి మురాకు చెందిన ముక్కా శ్రీను, మోటేపల్లి రమణ, చిరంజీవి, మరో 11 మంది పాతకక్షల కారణంగా మారణాయుధాలతో దాడికి వెళ్ళారు అయితే అతడు ఇంటిలో లేకపోవటంతో అతని కోసం గాలిస్తూ వారంతా గంగానమ్మగుడి సెంటరికు వచ్చి అక్కడ జండాలు కట్టిస్తున్న దారవు బోస్, గబ్బర్, రామారావు, తదితరులపై సోడాసీసాలు విసిరారు. దానితో వారంతా పారిపోగా ఇటీవల ఒక ప్రమాదంలో కాలు విరిగిన దారవు బోసు పారిపోలేక వారికి చిక్కటంతో ఆ మురా కత్తులతో 16 పోట్లు పొడిచి తల, చెయ్య నరికి వేయటంతో అతడు అక్కడికక్కడే మరణించాడు.

ఎప్పుడు జనంతో కిటకిటలాడే ఆ సెంటరు వర్షం పడటం, కరెంటుపోవటంతో నిర్మానుష్యంగా వుంది ప్రక్కనే తెరిచి వున్న టీకొట్టులోకి చొరబడి యజమాని బ్రహ్మంను గునవంతో పొడిచి చంపపోవటంతో అతని భార్య యేడుస్తూ కాళ్ళమీద పడటంతో అతనిని గాయపరచి

ఒక వ్యక్తి దుర్మరణం

పారిపోయారు

ప్రధాన నిందితుడైన ముక్కా శ్రీను సుమారు 4వేల క్రితం కత్తితో వీర విహారం చేసి 10మందిని పొడిచి పరారు కాగా పోలీసులు అరెస్టు చేసిన అనంతరం ఇటీవలే చెయిల్‌పై విడుదలైనాడు

శవ పరీక్ష అనంతరం బోసు శవాన్ని నేడు పురవీధులలో ఊరేగించి అంత్యక్రియలు జరిపారు. డి ఎస్.పి. శ్రీ గోపాలకృష్ణయ్య అధ్వర్యంలో ఏ.ఎ. శ్రీ వెంకటరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గతరాత్రి జరిగిన ఈ మారణకాండ గురించి చెప్పడానికి గంగానమ్మ గుడి సెంటర్‌లో జనం భయపడుతున్నారు. నేరస్థులను పట్టుకొని ప్రజలకు ధైర్యం కల్పించాలని పోలీసులను ప్రజలు కోరుతున్నారు



గురుద్వారాలలో రాజకీయాలకు చోటులేదు

న్యూఢిల్లీ, జూలై 4. గురుద్వారాలు ఏ రాజకీయ పార్టీకి కార్యాలయాలు కారాదని అకల్‌తఖ్త్ మాజీ అధ్యక్షుడు శ్రీ దర్శన్ సింగ్ రాగి మంగళవారం ఇక్కడ పేర్కొన్నారు

ఈ మేరకు శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ (ఎస్ జి.పి.సి) అధ్యక్షుడు శ్రీ గురుచరణ్ సింగ్ తోహరాకు

దర్శన్‌సింగ్ రాగి

ఆయన ఒక లేఖ వ్రాశారు ప్రార్థనా స్థలాలను రాజకీయ కార్యకలాపాలకు వేదికగా మారిస్తే అవి తమ పవిత్రతను కోల్పోతాయని శ్రీ రాగి ఆ లేఖలో వివరించారు

అకాలీ దళ్ వర్గాలు, అఖిల భారత సిక్కు విద్యార్థుల సమాఖ్య ప్రస్తుతం స్వర్ణ దేవాలయ ప్రాంగణంలోను, ఇతర చారిత్రాత్మకమైన గురుద్వారాలలోను తమ కార్యాలయాలను కల్గివున్న నేపథ్యంలో శ్రీ దర్శన్‌సింగ్ రాగి ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది.

గురుద్వారాలు మతాన్ని గురించి ప్రబోధించేందుకు మాత్రమే వున్నాయనీ, ఆ బోధనలు వినేందుకు రాజకీయ వేత్తలు రావచునని ఆయన అన్నారు. సిక్కు మతంలో రాజకీయాలకు, మతానికి మధ్య విడదీయరాని అవినాభావ సంబంధముందని శ్రీ రాగి అంటూ కొందరు రాజకీయవేత్తలు ఇటీవల మతాన్ని ఉపేక్షించడంపట్ల విచారం వ్యక్తం చేశారు

ఎస్ జి పి సి కి ఎన్నికలు జరపాలని అకాలీలు డిమాండ్ చేయటం సిక్కులను భ్రమపెట్టేందుకేనని శ్రీ రాగి అన్నారు

అవినీతి ఆరోపణలకు కన్నకిపాడు ఇ.ఓ.ఖండన

కంకిపాడు, జూలై 4 (నవవార్త). బినామీ పేర్లతో తానే స్వయంగా కంట్రాక్టులు చేస్తూ వేలాది రూపాయల పంచాయితీ సొమ్మును స్వాహా చేస్తున్నానని స్థానిక పంచాయితీ సభ్యుడు శ్రీ మారు వసంతరావు చేసిన ఆరోపణను పంచాయితీ కార్యనిర్వహణాధికారి శ్రీ గోపాలకృష్ణ ఖండించారు

తన బంధువులకు టెండర్లు ఇప్పించానని చేసిన ఆరోపణనుకూడా ఇ ఓ ఖండించారు తాను బినామీ పేర్లకు కంట్రాక్టులు ఇవ్వలేదని, ఎటువంటి అవినీతికి పాల్పడలేదని శ్రీ గోపాలకృష్ణ తెలియజేసారు

జంగారెడ్డిగూడెంకు చెందిన కుటుంబం తిరుమలలో దోపిడి

తిరుపతి, జూలై 4 జంగారెడ్డిగూడానికి చెందిన ఒక కుటుంబం రెండు రోజుల క్రితం ఇక్కడికి వచ్చి రెండు రూములు తీసుకుని దైవదర్శన తదితర యాత్రలు పూర్తిచేసుకొని రాత్రి తమ తమ గదులలో నిద్రిస్తూ ఉండగా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు గదిలో చొరబడి కొంత నగదు 30 కాసుల బంగారం దొంగలించుకుపోయారు

నిద్రలేచి తమ వస్తువులు పోవడం గమనించిన కుటుంబసభ్యులు తిరుమలలోని నేర విభాగం పోలీసులకు ఫిర్యాదుచేశారు

మూషికాల ఎత్తులకు మానవప్రయత్నాలు చిత్తు

న్యూయార్క్, జూలై 4 : నిత్యం బెడదగా తయారయిన ఎలుకకున్న ఘనమైన చరిత్ర ఎటువంటిది? సన్యాసిని కూడా సంసారిని చేసిన దాని పవర్‌కు సంబంధించిన కథ తెలిసిందే కదా పాలాలు ధాన్యపు కొట్టులు, ఇళ్లు ఒకటేమిటి మానవ ఆహారాన్ని కొల్లగొట్టడానికి వీలున్న స్థలాలన్నీ వాటి స్థావరాలే. అంతేకాక పుస్తకాలు, బట్టలు, చెక్కలు వంటి వస్తువులన్నీ వాటి చిలిపి చేష్టలకు ధారపోసి వాటి ఆగడాలను అడ్డుకుని సమూలంగా నాశనం చేయడానికి ఆధునిక మానవుడు పేస్తున్న ఎత్తులన్నింటిని విత్తుచేస్తున్న చిట్టెలుకల తెలివికి జోహార్లు చెప్పాల్సిందే. అందుకే కొంటె మూషికాల మీద ముచ్చటపడి పోయి, అవి మానవుడికి లొంగక పోవడానికి గల కారణాలను ఇద్దరు అమెరికన్ శాస్త్రవేత్తలు పరిశీలిస్తున్నారు

మానవుడికి ఎలుకలే గట్టి శత్రువులుగా పేర్కొనవచ్చని ప్రమాదాన్ని పసిగట్టి తప్పించుకోవడంలో అవి అతి చురుకుగా వ్యవహరిస్తాయని డాక్టర్ జేమ్స్ వైల్డ్, డాక్టర్ రికార్డో లోర్ అనే ఆ శాస్త్రవేత్తలు చెపుతున్నారు వాటి నిర్మూలనకు చేస్తున్న ప్రయత్నాలను తట్టుకుని నిలబడగల ప్రాణులని జేమ్స్ వైల్డ్ తెలిపారు దాదాపుగా ఎలాంటి వాతావరణంలో నయినా మూషికరాజులు నిక్షేపంగా బతకగలవని ఈ శాస్త్రవేత్తలు తెలిపారు తినే తిండి విషయంలో అవి చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తాయట చెడిపోయిన పదార్థాలను చస్తే ముట్టవట. విషంపెట్టిన పదార్థాలను కొద్దిగా రుచిచూసి కనిపెట్టేసి, మళ్లీ అంటుకోవని డాక్టర్ లోర్ తెలిపారు ఒక ఎలుక కనక విషాహారం వల్ల దెబ్బతింటే మిగతా ఎలుకలేవీ ఆ ఆహారాన్ని తినుకోవని అందుకే వాటిని నిర్మూలించలేక పోతున్నామని ఆయన చెప్పారు. అలాగే బోనులు పెట్టినా, ఒకసారి ఆ అనుభవాన్ని చూశాక, మళ్లీ అవి తెలివితక్కువగా బోన్లో పడవు ఇక పట్టణాలలో వున్న ఎలుకల దర్జా అంతాఇంతా కాదు అవి శుభ్రంగా మానవుల మంచి ఆహారాన్ని తిని బలిసి, ఆరోగ్యంగా వుంటున్నాయని, డాక్టర్ వైల్డ్ తెలిపారు. చలికాలంలో వాటి బరువు ఎక్కువవ్వడమే కాని తగ్గే ప్రసక్తి లేదు పార్క్‌లో వుండే ఎలుకలు పేనవిలో వచ్చిక, పురుగులను స్వాహా చేసి దేహాన్ని పెంచుకుంటున్నాయని చెప్పారు. వీటి సంతానోత్పత్తి సంగతి చెప్పనక్కర్లేదు ప్రతి 45 నుండి 50 రోజులకు ఆడ ఎలుక సగటున 10 పిల్ల మూషికాలను భూమ్మీదకు తెస్తోంది మనని ఇంత ఇబ్బంది పెడుతున్న ఎలుకల సగటు ఆయుర్దాయం మూడు నెలలేనని శాస్త్రవేత్తలు సెలవిస్తున్నారు 10 శాతం కన్నా తక్కువ ఎలుకలే మనలతికితే సంవత్సరం బతుకుతున్నాయి మానవప్రయత్నాలు, పిల్లి, కుక్క, వంటి శత్రువుల పేట తదితర కారణాల వల్ల వీటికి భూమ్మీద త్వరగానే నూకలు చెల్లుతున్నాయి అయితే ఏంలాభం అంతకుమించి ఎలుక సంతతి భూమ్మీద క్రమబద్ధంగా వర్ధిల్లుతోంది

ప్రత్యర్థి ఆటకట్టించడానికి ఎత్తులువేస్తున్న జాతీయ ఛాంపియన్ అనుపమ అభయంకర్ (ఎడమవైపు)

ఛాంపియన్‌షిప్ నిలుపుకున్న అనుపమ

విజయవాడ, జూలై 4 జాతీయ మహిళా ఛాంపియన్ షిప్ 'ఎ' పోటీలలో అనుపమ అభయంకర్ 10.5 పాయింట్లతో ఛాంపియన్‌షిప్‌ను నిలుపుకున్నారు

విజయవాడ ఇన్‌డోర్ స్టేడియంలో జరిగిన పోటీలు ఈ రోజుతో ముగిశాయి 10 5 పాయింట్లు సాధించిన భాగ్యశ్రీ ధిప్సిని కొత్త టైబ్రేకర్ పద్ధతి ప్రకారం రెండవస్థానం కేటాయించారు కాగా బిలాయ్ ఉక్కు కర్మాగారానికి చెందిన కిరణం అగర్వాల్ 10 పాయింట్లతో తృతీయ స్థానం సాధించారు అంతర్జాతీయ మాస్టర్ యన్. నరితా (తమిళనాడు) దురదృష్టవశాత్తు మృదాలినికుంటే చేతిలో ఓడిపోయారు నరిత 9.5 పాయింట్లతో నాలుగవ స్థానంలో వున్నారు.

ఈ పోటీలో పాల్గొన్న నహేలి ధర్ (8 5) అరెహినా కోస్వాల్ (8), బిందునరిత (7.5) పాయింట్లు సాధించారు యుగోస్లావియాలో నవంబర్‌లో జరిగే 29వ ఒలంపియాడ్‌లో అనుపమ, భాగ్యశ్రీ, కిరణ్, నరితలు భారతదేశం తరపున పాల్గొంటారు.

చంద్రగళంతో శ్రుతికలపను: దేవీ

బెంగుళూరు, జూలై 4 ప్రస్తుత ప్రభుత్వ కొత్త పారిశ్రామిక విధానంపై శ్రీ చంద్రశేఖర్ అభిప్రాయాలతో తాను ఏకీభవించనని ఉపప్రధాని శ్రీ దేవీలాల్ చెప్పారు

బుధవారం శ్రీ దేవీలాల్ ఇక్కడకు 25 కి మీ. దూరంలో వున్న హస్సర్ ఘట్టలో విలేఖరులతో మాట్లాడారు. రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా లేనందున ఈ విధానానికి తాను మద్దతు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. ప్రవాస భారతీయులను ఆకర్షించడానికి ఉద్దేశించినదే ఈ కొత్త విధానమన్నారు ప్రభుత్వం పెట్టిన షరతులకు అంగీకరించిన బహుళజాతి సంస్థలను మాత్రమే పరిశ్రమల స్థాపనకు అనుమతిస్తారని శ్రీ దేవీలాల్ తెలిపారు.

యంత్రాల ద్వారా వ్యవసాయం చేయడానికి ప్రోత్సహించాలని కేంద్రం తలపెట్టినట్లు ఉపప్రధాని చెప్పారు దీనికి గాను చిన్నట్రాక్టర్లు, మరణాగళును రైతులకు సంపీణీ చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. తొలి విడత 500 యంత్రాలను కొనుగోలు చేసి రైతులకు అందజేయాలనే ప్రతిపాదన వుందని ఆయన చెప్పారు. రైతులు వీటి వల్ల ఆసక్తి చూపితే వారికి సబ్సిడీ కూడా ఇవ్వాలను కుంటున్నట్లు ఉపప్రధాని చెప్పారు. ఈ యంత్రాలను తయారుచేసే వారితో, వీటి విషయమై మాట్లాడమని వ్యవసాయ మంత్రిత్వశాఖ ఉన్నతాధికారులను ఆదేశించామని తెలిపారు వీటిని స్వదేశంలో తయారు చేయడం తనకు ఆనందం కలిగించిందన్నారు ఇలాంటి యంత్రాలనే జపాన్ చైనా రైతులు ఉపయోగిస్తున్నారని ఆయన చెప్పారు వ్యవసాయ మంత్రిత్వశాఖలో హార్టికల్చర్‌కు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు శ్రీ దేవీలాల్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

ఆపోరధాన్యాల నిల్వకు కేంద్ర ప్రభుత్వం గిడ్డంగులను నిర్మిస్తోందని, అలాగే పండ్లు నిల్వ చేయడానికి కోల్డ్ స్టోరేజ్‌ల ఏర్పాటు చేయాలనే ఆలోచన వుందని శ్రీ దేవీలాల్ చెప్పారు

దేశవ్యాప్తంగా గిడ్డంగులను ప్రతి 15 కిలోమీటర్లకు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎగుమతికి ఉద్దేశించిన పువ్వులు పాడవ్వకుండా ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. కర్నాటక రాష్ట్ర ప్రత్తి రైతుల సమస్యలు తనకు తెలుసునని, వారి ఉత్పత్తులకు తగిన ధర లభించేటట్లు చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐ సి ఎ.ఆర్) కొత్త డైరెక్టర్ జనరల్ నియామకంలో రాజకీయాలేమీ లేవని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. కొత్త డైరెక్టర్ పేరు త్వరలో తెలుపుతామని, ఆ పదవి చేపట్టే వ్యక్తి ఆరోగ్యం సరిలేక చికిత్స పొందుతున్నందున నియామకం ఆలస్యమయిందని చెప్పారు.

అంతకుముందు శ్రీ దేవీలాల్ హస్సర్ ఘట్టలోని భారత తోటల పరిశోధనా సంస్థ అడ్మినిస్ట్రేటివ్ భవనానికి శంకుస్థాపన చేసారు. పుట్టగొడుగుల లేబొరేటరికి ప్రారంభోత్సవం చేశారు. అరటిసాగుపై బులెటిన్‌ను విడుదల చేశారు

ఏటా 52 టెలిఫోన్ కనెక్షన్లు

న్యూఢిల్లీ, జూలై 4 ఏటా 52 లక్షల టెలిఫోన్ కనెక్షన్లు ఇవ్వాలనే లక్ష్యాన్ని సాధించడానికి టెలికమ్ రంగంలో చీఫ్ జనరల్ మేనేజర్లకు విస్తృత ఆర్థిక అధికారాలు ఇవ్వాలని నిర్ణయించారు. నగటు వార్షిక పెరుగుదల రేటులో 15 శాతాన్ని 52 లక్షల టెలిఫోన్ కనెక్షన్ల కోసం వ్యయపర్చాలనేది ఎనిమిదవ ప్రణాళిక లక్ష్యం. ఇందుకు రు. 19,700 కోట్ల ఖర్చవుతుంది

టెలికమ్యూనికేషన్ల చీఫ్ జనరల్ మేనేజర్లు, ఆ విభాగంలోని వివిధ శాఖల అధిపతుల వార్షిక సమావేశంలో పై నిర్ణయం తీసుకున్నారు

దేశంలో టెలికమ్ సర్వీసులను అభివృద్ధి చేయడానికి, ఈనవాలును విజయవంతంగా ఎదుర్కొనడానికి త్వరితగతిన నిర్ణయాలు తీసుకునేందుకు చీఫ్ జనరల్ మేనేజర్లకు విస్తృత ఆర్థిక అధికారాలు ఇవ్వాలని సమావేశం భావించింది. ఈ సమావేశం మంగళవారం సాయంత్రం ముగిసింది.

టెలికమ్యూనికేషన్ల రంగంలో మార్పులు రావడంతో మానవ వనరుల అభివృద్ధికి మరింత ప్రాముఖ్యత ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని వక్తలు తెలిపారు ఉద్యోగులకు పునశ్చరణ తరగతులు నిర్వహించే 4,40,000 మంది ఉద్యోగులను ఈ శాఖలోనే సర్దుబాటు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని సమావేశంలో వక్తలు తెలిపారు

ప్రస్తుతం ప్రతి వెయ్యి టెలిఫోన్లకు టెలికమ్యూనికేషన్ సిబ్బందికి 96 ఫోన్లు కేటాయిస్తున్నారు. ఈ కేటాయింపులను క్రమేపీ తగ్గించి 1995 నాటికి 47కి తీసుకురావాలని, 2000నాటికి అది 25 ఫోన్లకు పడిపోవాలని సమావేశంలో నిర్ణయించారు.

ఇది విస్తృతస్థాయిలో టెలికమ్ నెట్‌వర్కు పెరుగుదల, కంప్యూటరైజ్డ్ ఎలక్ట్రానిక్ ఎక్స్‌చేంజీలు, కంప్యూటరైజ్డ్ కస్టమర్ల సర్వీసుల వాడకం ద్వారా సాధ్యమని వారు భావించారు

ఆర్థిక వనరుల్లో అత్యధిక భాగం ఈ శాఖ అంతర్జాతీయ సేవింగ్స్ నుండే రావాలని సమావేశం భావించింది. పెరుగుతున్న టెలికమ్ పరికరాల అవసరాలను తీర్చడానికి దేశీయ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచాల్సి వుంటుందని తెలిపారు.

దినఫలం

గురువారం 5-7-1990

గంటల పంచాంగం

శ్రీ ప్రమోదనామ సం ఆషాఢ మాసం, శు. త్రయోదశి గురువారం.

1990 సంవత్సరం జూలై 5, గురువారం గురు శు. త్రయోదశి రా 3-30, అమా సా. 9-02, వర్జ్యం ప 3-16 మొదలు 5-03 వరకు

1990 సంవత్సరం జూలై 6, శుక్రవారం శుక్ర: శు చతుర్దశి. తె. 5-22, జ్యేష్ఠ: ప 11-43, వర్జ్యం . రా. 8-30 మొదలు 10-15 వరకు

మేషం : విశిష్ట వస్తువులు సేకరించగలరు. దూరప్రాంతాలకు వెళ్లగలరు, ఆదాయమందు అభివృద్ధికరమైన మార్పు రానున్నది, కార్యసిద్ధి.

వృషభం : సజ్జన సాంగత్యం పంచిదారులకు మేలు చిలిపి కయ్యాలు రావచ్చు, జాగ్రత్త వహించండ

మార్కాపురంలో రూరల్ పోలీస్‌స్టేషన్

మార్కాపురం, జూలై 4 (నవ వార్త) : స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కనే రూరల్ పోలీస్ స్టేషన్‌ను మార్కాపురం డి. ఎస్. పి. శ్రీ కోటారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ మార్కాపురం మండలంలోని గ్రామాలన్నీ ఈ స్టేషన్ పరిధిలోకి వస్తాయని, అలాగే తాడివారిపల్లి ఎస్.ఐ. శ్రీ నరసింహారావు త్వరలో ఎదవీ బాధ్యతలు తీసుకొంటారని ఆయన తెలిపారు. ఈ సభలో సి. ఐ. శ్రీ పేరయ్య పాల్గొన్నారు.

ప.గో. జిల్లాలో షటిల్ బాడ్‌మింటన్ పోటీలు

ఏలూరు, జూలై 2 పశ్చిమ గోదావరి జిల్లా షటిల్ బాడ్‌మింటన్ ఛాంపియన్ షిప్ ఆటల పోటీలు జూలై 14వ తేది నుండి 18వ తేది వరకు నిర్వహిస్తున్నారు

ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తమ ఎంట్రీలను డాక్టర్ స్వరూప్, రామచంద్రరావుపేట, ఏలూరు, వారికి జూలై 12వ తేదీలోగా పంపాలని కోరుతున్నారు (వి)

లారీ ప్రమాదంలో 5గురికి గాయాలు

మార్కాపురం, జూలై 4 (నవ వార్త) : లారీడ్రైవర్ నిర్లక్ష్యంవల్ల జరిగిన లారీ ప్రమాదంలో 5 గురు గాయపడినట్లు దోర్నాల ఎస్ ఐ. శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు. పెద్దమంతల నుండి దోర్నాలకు అతివేగంగా వస్తున్న లారీ కొర్రపోలు వద్ద రోడ్డు ప్రక్కకు దూసుకు పోవటం వల్ల ఈ ప్రమాదం జరిగిందని ఆయన తెలిపారు.

గత 15రోజులుగా ఏలూరు పురపాలక సంఘంవారు కలుషితనీరు కుళాయిలద్వారా సరఫరా చేస్తున్నందుకు నిరసనగా పట్టణ వరద నివారక కమిటీ ఆధ్వర్యంలో వందలాది మంది మున్సిపల్ కార్యాలయాన్ని సోమవారంనాడు దిగ్బంధంచేసిన దృశ్యం.

పశుగ్రాసంకొరత కారణంగా పశువుల్ని అమ్ముకుంటున్న రైతులు

ఏలూరు, జూలై 4 తుపాన్ దెబ్బతిన్న పెదపాడు మండలంలో పశుగ్రాసం కొరత తీవ్రంగా వుండడంతో రైతులు ఆందోళన చెందుతూ, వేరే దారి లేక తమ పశువుల్ని అయినకాడికి ఎంతోకొంత ధరకు అమ్ముకుంటున్నారని పెదపాడు మండలాధ్యక్షులు శ్రీ మరడా రంగారావు ఆవేదనతో చెప్పారు

ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఇతర ప్రాంతాల నుండి పశుగ్రాసం వెంటనే తెప్పించాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు

జయపురం, పాతముప్పర్రు, వీరమ్మకుంట, వెంకటాపురం, గుడిపాడు, కాజీగూడెం, వడ్డిగూడెం, సత్యవోలు, కొణికి, కొత్తూరు, గ్రామాలకు చెందిన కొందరు రైతులు పశుగ్రాసం కొరతవల్ల ఇబ్బందుల్ని ఎదుర్కొంటూ, మరోవైపున పేరే దారిలేక తమ పశువుల్ని కసాయి వారికి కూడా అమ్ముకుంటున్నారని చెప్పారు

ఏటా కొన్ని వేల ఎకరాల భూమి, మురుగుకాల్వల ముంపుకు గురై, మొదటి పంట నష్టపోతున్నారని, ముఖ్యంగా కొల్లేరు వద్దన వున్న వేలాది ఎకరాల పైర్లు ముంపుకు గురౌతున్నాయని, అందువల్ల పచ్చిగడ్డి కూడా కుళ్ళిపోయి, పశువులు తినడానికి లేకుండా పోతున్నదన్నారు

పంటల భీమా పథకం మండలప్రాతిపదికగా అమలు చేస్తున్న కారణంగా రైతాంగం అర్థికంగా నష్టపోతున్నారని, గ్రామాల ప్రాతిపదికగా భీమా పథకం అమలు చేయాలని ఆయన కోరారు

పెదపాడు మండలంలో రైతులకు ఖరీఫ్ పంటకు విత్తనాలను 48 టన్నులు సబ్సిడీ పైనా, 70 టన్నులు ప్రభుత్వ నిర్ణయ ధరకు సరఫరా చేయడం జరుగుతుందని శ్రీ రంగారావు తెలిపారు.(వి)

సినిమావద్దన్నందుకు ఇల్లాలి ఆత్మహత్య

మార్కాపురం, జూలై 4 (నవ వార్త) స్థానిక రెండవ వార్డులో వుంటున్న శ్రీమతి ఆకుల రమాదేవి (18) తన భర్త సినిమాకు తీసుకుపెళ్లలేదన్న కోపంతో ఆత్మహత్య చేసుకొన్న ఉదంతం తెలిసింది

పోలీసుల కథనం ప్రకారం శ్రీమతి రమాదేవి తన భర్తను సినిమాకి తీసుకువెళ్లమని కోరగా, మర్నాడు వెళ్దామని ఆమెతో చెప్పడం జరిగింది అందుకు కోపించిన రమాదేవి తన శరీరంపై కిరసనాయిల్ పోసుకొని నిప్పు అంటించుకోవడంతో తీవ్రంగా గాయపడింది

ఈమెను చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించిన అనంతరం ఆమె మరణించినట్లు ఎస్ ఐ తెలిపారు తన మరణానికి ఎవరికీ సంబంధం లేదని ఆమె మరణ వాఙ్మూలం మేజిస్ట్రేట్‌కు ఇచ్చినట్లు ఆయన తెలిపారు పోలీసుకేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు

వన్నెతగ్గిన కాంగ్రెస్

(1వ పేజీ తరువాయి)

అన్నారు

రాష్ట్రంలో భూసంస్కరణలు సమర్థవంతంగా అమలు జరిగాయని, ఇంకా దొంగతనంగా అక్రమంగా అధిక భూములు కలిగినవారినుంచి వాటిని స్వాధీనం చేసుకొనడానికి కృషి జరుగుతున్నదని ఆయన చెప్పారు

చట్టానికి లోబడి భూములు కలిగి వున్నవారిని సైతం నక్సలైట్లు బెదిరించి వాటిని ఇతరులకు పంచేట్లు చేయడం తగదని, భూపరిమితి ఇంకా తగ్గాలి అనుకొంటే ప్రజల్లో ప్రచారం చేసి బ్యాలట్ ద్వారా ప్రజల అభీష్టాన్ని తెలుసుకొనవచ్చునని డా రెడ్డి అన్నారు

తాము చెప్పిందే న్యాయం అంటూ ప్రజా కోర్టులు నిర్వహించే నక్సలైట్ల వైఖరిని, విధానాన్ని నభ్యసమాజం గర్హించాలని ఆయన అన్నారు

పార్టీలు పనూలు చేసే విరాళాలతో నక్సలైట్ల విరాళాలను పోల్చరాదని, రాజకీయ పార్టీలు ఎ కె 47 రైఫిళ్ళతో బలవంతంగా పనూలు చేయడం లేదని ఆయన అన్నారు

నక్సలైట్లను గూర్చి ప్రజా ప్రతినిధులు కూడా గట్టిగా మాట్లాడే స్థితి లేదని, అసెంబ్లీలో మాట్లాడి బయటకు వస్తే రవీంద్రభారతి కూడా దాటక్షేమంగా వెళ్లే స్థితి లేదని, ఆ మధ్య తెలుగుదేశం శాసనసభ్యుడు ఒకరు వాపోయారని డా వై ఎస్ అన్నారు

శాంతిభద్రతలు ప్రధానమని, డా చెన్నారెడ్డి ఆరోగ్యంకంటే కూడా ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, పరిస్థితిని చూస్తూ ఊరుకొంటే శ్రీలంక ఎల్ టి టి ఇ వారి స్థితే ఇక్కడా వచ్చేస్తుందని డా రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు

నిరుద్యోగం పెనుభూతమై కూర్చున్నదని, ఎన్నో పనర్లు వుండీ కూడా ఈ సమస్యను పరిష్కరించలేకపోవడం తలపంపులు తెచ్చే విషయమని, అందువల్లనే నిరుద్యోగులు 'అన్న'లతో చేతులు కలుపుతున్నారని ఆయన అన్నారు

ప్రభుత్వం రాజకీయపరంగా,పాలనాపరంగా నక్సలిజం అడుపునకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా నక్సలైట్ కార్యకలాపాలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని మలుచుకొని, ప్రజలను కలుపుకొని పోవాలని డా రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రంలో పరిస్థితి మెరుగువుందా, అధ్వాన్నం అయిందా అన్నది తాను పేరే చెప్పనక్కరలేదని, అందరికీ తెలుసునని ఆయన అన్నారు

నక్సలైట్లు జరుపుతున్న హింసా కాండను ఎట్లా సమర్థించుకొంటారని ఆయన ప్రశ్నించారు

నక్సలైట్లు హింసను విడనాడితే ప్రభుత్వాలుకూడా అటువంటి చర్యలకు పాల్పడవలసిన పనిలేదని, నక్సలైట్లు ఆయుధాలు విసర్జించి, జనజీవన స్రవంతికి రావాలని ఆయన అన్నారు ప్రజలను రక్షించడం ప్రభుత్వం బాధ్యత అని, ఆ ప్రాథమిక బాధ్యత నిర్వహణలో ఎటువంటి రాజీ వుండరాదని డా వై ఎస్ స్పష్టం చేశారు

14లక్షల ఎరాల బంజరు భూములను ఈ రాష్ట్రంలో పేదలకు పంచారని అంటూ చట్టపరిధికి లోబడి సమస్యలు పరిష్కరించుకోనేందుకు ముందుకు రావచ్చునని ఆయన అన్నారు

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎం సుబ్బారావు అధ్యక్షత వహించారు

రెడ్‌లైట్ ఉచ్చు తప్పిన ఆంధ్రబాలిక

న్యూఢిల్లీ, జూలై 4 : ఇక్కడ రెడ్‌లైట్ ప్రాంతం నుంచి 16 ఏళ్ల ఆంధ్ర బాలికను, పోలీసులు రక్షించారు

నూరీ అనే బాలికను ఆమె వారి గింటి శ్రీ గంగ ఉర్ఫ్ రజియా ఇక్కడ ఏదో ఉద్యోగం చూపిస్తానని మిషతో తీసుకువచ్చి, వ్యభిచార వృత్తిలోకి దింపాలని ప్రయత్నించింది. నూరీని ఆశ్రయ ఒక కోరాకు తీసుకొని వచ్చి, రు 2 వేలకు అమ్మజూపింది అయితే, కోరా యజమాని ఆ విషయం పోలీస్‌వారికి తెలియపరచటంతో నూరి రక్షించబడింది

ఆషాఢ మాస సందర్భంగా
కంచి
మైసూర్‌క్రేప్ సాఫ్ట్‌సిల్క్‌ప్రింటెడ్ మరియు కళాక్షేత్ర చీరలపై.....
20% నుండి 50% వరకు
గోపు సుబ్బారావు సన్స్ వారి ప్రత్యేక పట్టుబూరేల విభాగము
సుధ సిల్క్స్
అసలైన తగ్గింపు!
మెయిన్ బజార్, విజయవాడ-1, Ph:72578

Grams "POLHOUSE" Phones. 237358, 237359

ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

(రాష్ట్రప్రభుత్వ యూజమాన్యసంస్థ)

డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసువారి కార్యాలయం ఆవరణలో, సైఫాబాద్, హైదరాబాద్-500004

టెండరు నోటీసు

నెం. 19/90-91, తేది 13-6-1990

ఈ క్రింది తెలిపిన పనులు చేయుటకై ఇటువంటి స్వభావంగల పనులు చేయుటకు అనుభవం కలిగియుండి ఈ క్రింది 8వకాలము నందు తెలిపిన పి.డబ్ల్యు.డి. రిజిస్టర్డు కాంట్రాక్టర్లు నుండియు పేరుగల సంస్థల నుండియు మరియు మేనేజింగ్ డైరెక్టర్, ఎ.పి. స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, సైఫాబాద్, హైదరాబాద్-500004 వారిచే అంగీకరించబడు కాంట్రాక్టర్లు నుండి సీలువేసిన టెండరు ఎ.పి. స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్-500004 వారిచే 11వ కాలంలో తెలిపిన తేదీనాడు మ. 2గం.ల వరకు వారి కార్యాలయమునందు అందుకొనబడి అదే రోజు మ 2 30 గంటలకు ఆ సమయంలో హాజరైన టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును

క్రమ సంఖ్య	పని పేరు	కాంట్రాక్టు స్వభావం	ధరావతు సొమ్ము: టెండరుపెట్టు సమయంలో 1 1/2%	ధరావతు సొమ్ము: అగ్రిమెంట్ సమయంలో 1%	టెండరు షెడ్యూలు ఖరీదు (తిరిగి యివ్వబడదు)	టెండరు షెడ్యూళ్ళకై దరఖాస్తులు అందుకొను ఆఖరు తేది	కావలసిన రిజిస్ట్రేషన్ తరగతి	టెండరు షెడ్యూలు జారీచేయు బడుతేది	కాల పరిమితి	టెండర్లు అందుకోబడు తేది
1	2	3	4	5	6	7	8	9	10	11
1	పశ్చిమగోదావరి జిల్లా ఏలూరువద్ద 40 పి సి క్వార్టర్లునిర్మాణం బ్యాచ్-I(3వపిలువు)	ఎల్ ఎన్. మరియు టర్న్‌కీ బేసిస్	రు 36000	రు 24000	రు 533	9-8-90	రెండవ తరగతి (కొత్తది) ఆపైన	22-8-90 నుండి 25-8-90 వరకు	12 నెలలు	31-8-90
2	గుంటూరు జిల్లా, తెనాలి వద్ద 32పి.సి క్వార్టర్లు నిర్మాణం బ్యాచ్-I(రెండవపిలువు)	-డిటో-	28800	19200	533	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-
3	నెల్లూరుజిల్లా, నెల్లూరువద్ద (పి పి జి) 24పి.సి క్వార్టర్ల నిర్మాణము బ్యాచ్-VI	-డిటో-	21600	14400	533	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-
4	నెల్లూరుజిల్లా, గూడూరు వద్ద 36 పి సి క్వార్టర్లు నిర్మాణము	-డిటో-	32400	21600	533	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-
5	ప్రకాశంజిల్లా, చీమకుర్తి వద్ద 1ఎస్ ఐ మరియు 12పిసి క్వార్టర్లు నిర్మాణము	-డిటో-	12000	8000	533	-డిటో-	3వ తరగతి	28-8-90 నుండి 30-8-90 వరకు	9 నెలలు	6-9-90
6	ప్రకాశంజిల్లా, శింగరాయకొండ వద్ద 1ఎస్ ఐ మరియు 12పి సి క్వార్టర్లు నిర్మాణము	-డిటో-	8400	5600	533	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-
7	ప్రకాశంజిల్లా, పొన్నలూరు వద్ద 1ఎస్ ఐ మరియు 12పి సి క్వార్టర్ల నిర్మాణము	-డిటో-	12000	8000	533	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో

టెండరు షెడ్యూళ్ళ జారీకి కంట్రాక్టర్ల అర్హతలు:

1 టెండరు నోటీసులో పేర్కొన్న ప్రతి పని యొక్క టెండరు విలువలో 50% విలువ గల భవన నిర్మాణ పనులను గడచిన ఐదు సంవత్సరాలలో ప్రభుత్వ/ ప్రభుత్వ సంస్థల తరపున సంతృప్తికరంగా పూర్తి చేసిన కంట్రాక్టర్ల/ పరములకు టెండరు షెడ్యూళ్లు జారీ చేయబడును

2 ఆసక్తిగల పరంయొక్క సామర్థ్యాన్ని ఈ క్రింది అంశాల ఆధారంగా పరిగణనకు తీసుకొనబడును (1) అనుభవము, నిర్వహణ సామర్థ్యము 2) తగిన సిబ్బంది, ఎక్విప్‌మెంట్, ప్లాంటుయొక్క స్థాయి, (3) ఆర్థిక స్థితిగతులు
కావున ఆసక్తిగల దరకాస్తుదారులు పై వివరాలను యిస్తూ, అందుకు ఆధారంగా సంబంధిత ఇన్‌ఛార్జి ఇంజనీర్‌చే అటెస్టు చేయబడిన సర్టిఫికెట్ కాపీలు దాఖలుపర్చవలెను వివరణలు అందజేయుటకు, చర్చలు, సమావేశాలలో పాల్గొనుటకు, స్థల సందర్శనలకు కంట్రాక్టర్లు హాజరయ్యేందుకు కార్పొరేషన్ ఎటువంటి ప్రయాణ ఖర్చులు చెల్లించదు

4 టెండరునుంచి విరమించదలచుకున్న కంట్రాక్టర్లు, తగిన సంజాయిషీ నోటీసుతో టెండరు డాక్యుమెంట్లు కార్పొరేషన్‌కు వాపసు యివ్వవలెను

5 టెండరు షెడ్యూళ్లకు సంబంధించి దరఖాస్తులలో యిచ్చే సమాచారం సంపూర్ణంగా వుంటూ, కంట్రాక్టర్లు అన్ని విధాలుగా, నిర్ణీత కాలంలోగా పూర్తి చేయుటకు తగిన సమర్థత కలిగి యుండవలెను పై పూర్తి సమాచారం యివ్వని దరఖాస్తులు నిరాకరించబడును

6 దరకాస్తులు దాఖలు చేయుటకు ముందు వారు వర్క్ సైటును సందర్శించవలెను

7 దరఖాస్తు చేయునపుడు, వారి పరమును గూర్చి ఎక్కువ సమాచారం యివ్వగల బ్రోచర్లు, సాంకేతిక సమాచారం, పరంలోని యితర సభ్యుల వివరాలు అందజేయాలి

8 ఈ పద్ధతిలో అర్హతగలిగిన కంట్రాక్టర్లు/పరములను మాత్రమే కాంట్రాక్టులో పాల్గొనుటకు అనుమతించెదరు ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనా సమాలేదా అన్ని టెండర్లను నిరాకరించే హక్కు మేనేజింగ్ డైరెక్టర్, ఎ.పి. స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్‌వారు రిజర్వు చేసుకొని ఉన్నారు ఈ విషయంలో ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు అనుమతించబడవు

సాధారణ నిబంధనలు:

1 టెండరు డాక్యుమెంట్లు నవ్వయి కొరకు దరఖాస్తు మానేజింగ్ డైరెక్టర్ ఎ.పి. స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, డి.జి.పి. ఆఫీస్ కాంపౌండ్, సైఫాబాద్, హైదరాబాద్-500004 చిరునామాకు పంపవలెను వాటితోపాటు టెండరు షెడ్యూళ్లు ఖరీదు క్రింద మేనేజింగ్ డైరెక్టర్ ఎ.పి. స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్‌వారిపేర్న ఏదేని షెడ్యూల్డు బ్యాంకు నుండి డిమాండ్ డ్రాఫ్టును పొంది జతపరిచి పంపవలెను నగదు అంగీకరించబడదు ఈ బిట్ టెండరు నోటీసు ప్రకటన జారీ అయిన తర్వాత డ్రా చేసిన డి.డి. మాత్రమే అంగీకరించబడును అంతకు ముందు తేదీగల డి.డి.లు చెల్లవు

2 టెండరు షెడ్యూళ్లకై పంపు దరఖాస్తులతోపాటు రిజిస్టరుకాంట్రాక్టర్‌గా, తెలుపు నిదర్శన పత్రము మరియు గత మూడేళ్ల కాలంలో ఈ తరహా పనులు నిర్వహణలో తమకుగల అనుభవమును తెలుపు నిదర్శన పత్రములు జతపర్చి పంపవలెను. లేనిచో దరఖాస్తులు తిరస్కరించబడును వీనిని గజిటెడ్ ఆఫీసర్‌చే అటెస్టు చేయించబడవలెను

3 ఏ కారణం చేతయినా గడువు తేదీ దాటిన పిదప చేరిన దరఖాస్తుల పరిశీలించబడవు

4 టెండరు షెడ్యూళ్లు పోస్టుద్వారా పంపబడవు టెండరు షెడ్యూళ్ళ ఖరీదు ఒకసారి చెల్లించిన సొమ్ము వానను చేయబడదు మరియు తదుపరి పిలుపులకు లేదా యితర ఖాతాలకు సర్దుబాటు చేయడంగాని జరుగదు

5 టెండర్లు అందుకొనుటకై నిర్ణయించిన గడువు తేదీ ఎదురుచూడని ఏదేని కారణంచేత సెలవు దినమయినచో టెండర్లు తదుపరి పనిదినమున నిర్ణయించిన వేళలో తీసుకొనబడును

6 టెండరు షెడ్యూళ్లలో తెలిపిన విధంగా నిర్ణీత రీతిలో ధరావత్తు సొమ్ము లేకుండా పంపబడిన టెండర్లు ఖచ్చితంగా తిరస్కరించబడును

7 టెండర్లు సీలువేసిన కవర్లలో వుంచి కవరు పైభాగమున టెండరు నోటీసు నెంబరు, పని పేరు, టెండరుదారుని పేరు తెలియబరుస్తూ మేనేజింగ్ డైరెక్టర్, ఎ.పి.ఎస్.సి.హౌస్ సి లిమిటెడ్, డి.జి.పి. ఆఫీస్ కాంపౌండ్, సైఫాబాద్, హైదరాబాద్-500004 చిరునామాకు పంపవలెను

8 టెండరు షెడ్యూళ్ళు జారీ చేసినప్పటికి పనిని నిర్వహించుటకై టెండరుదారునికిగల స్తోమత గురించి సంతృప్తి చెందని పక్షంలో టెండరుల పరిశీలన సమయంలో ఏదేని టెండరును లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారమును మేనేజింగ్ డైరెక్టర్, ఎ.పి. స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్‌వారికి గలదు

9 టెండరు షెడ్యూళ్ల జారీకై ప్రతి అయిటమునకు విడివిడిగా దరఖాస్తులు మరియు డి.డి.లు దాఖలు పర్చవల్సి ఉండును.

ప్రత్యేక నిబంధనలు:

1 సంఘాలకు చెందిన లేబర్ కంట్రాక్టు సహకార సంఘాలు మరియు వ్యక్తులు ఈ క్రింది డాక్యుమెంట్లను దాఖలు పర్చాలి
ఎ) కాంట్రాక్టు వ్యాపారంలో సదరు సంఘం కొనసాగుతున్నట్లు నిదర్శనంగా డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీల నుండి పొందిన ఒక సర్టిఫికేట్
బి) సొసైటీ యొక్క ఎద్దులు మార్చి 90 నాటి వరకు ఆడిట్ చేసినట్లు ఒక సర్టిఫికేట్ పై సర్టిఫికేట్లు లేకుండా అందుకొన్న దరఖాస్తులు అంగీకరించబడవు

తెలుగుసమాచారం 45/Advt-I/C2/90-/dt. 3 7.90

(సం) మేనేజింగ్ డైరెక్టర్

ఫుట్‌బాల్ ఫైనల్‌లో అర్జెంటీనా

నేపుల్స్, జూలై 4 : అర్జెంటీనా, ఇటలీ జట్ల మధ్య మంగళవారం రాత్రి ఇక్కడ జరిగిన ఫుట్‌బాల్ సెమీఫైనల్ పోటీల్లో అర్జెంటీనా 4-3 తేడాతో ఇటలీని ఓడించి ఫైనల్‌కు చేరుకుంది

ఆద్యంతం అతి ఉత్కంఠభరితంగా, పోటాపోటీగా సాగిన ఈ మ్యాచ్‌లో ఆట నిర్ణారిత సమయంలోనూ, అదనపు 30 నిమిషాల సమయంలోనూ, ఫలితం తేలకపోవడంతో విజేతను నిర్ణయించేందుకు పెనాల్టీ షాట్స్‌ను ఆశ్రయించడమే శరణ్యం అయింది తనకు లభించిన 4 పెనాల్టీ గోల్స్‌ను అర్జెంటీనా గోల్స్‌గా మార్చగలిగింది ఇక అర్జెంటీనా కొత్త హీరోగా భాసిల్లుతున్న గోల్‌కీపర్ పెర్జియో గోయ్‌కోచియో రెండు సార్లు అద్భుతంగా డైవ్‌చేసి గోల్‌కాకుండా అడ్డుకున్నాడు అర్జెంటీనా విజయానికి గోల్‌కీపర్ గోయ్‌కోచియోనే ప్రధాన కారకుడని చెప్పాలి

ఆట 17వ నిమిషంలో ఇటలీ గోల్ సాధించి 1-0 ఆధిక్యత సంపాదించింది సాల్వటోర్ షిలాసి ఈ గోల్ చేసాడు. 68వ నిమిషంలో అర్జెంటీనా జట్టులోని క్లాడియో కానిగియా గోల్ చేయడంతో స్కోరు 1-1కు సరిసమానమైంది. ఆట ప్రథమార్థంలో అటాక్స్ ఆడి విజయం సాధించిన ఇటలీ ద్వితీయార్థంలో డిఫెన్స్‌పై తన ఆటను కేంద్రీకరించి వ్యూహాత్మకంగా పోరాటం చేసింది ఈ పోరాటే ఇటలీ ఓటమికి కారణమైంది

గియుసెప్పీగియానిని అందించిన బంతిని గియానీలుకా లియాలి బలంగా

డిఫెన్స్‌వ్యూహంతో డీలాపడ్డ ఇటలీ

గోల్ వైపు కొట్టాడు అయితే దీనిని అర్జెంటీనా గోల్‌కీపర్ గోయ్‌కొచియో అద్భుతంగా అడ్డుకున్నాడు రీబాండ్‌లో షిలాసి ఎంతిని అద్భుతంగా గోల్‌లోకి దూసుకుపోయాలా కొట్టాడు ఈ పోటీలో షిలాసి చేసిన 5వ గోల్ ఇదిదినిలో ఫ్రెంచ్‌వేలియాకు చెందిన థామస్ స్కరేవీతో సరిసమానంగా గోల్స్ చేసిన టైంది ఆట నిర్ణీత సమయం ముగిసే సమయానికి ఇరుజట్లు 1-1 స్కోరుతో సరిసమానస్థాయిలో ఉన్నాయి దీనితో ఆటను మరో 30 నిమిషాల పేపు పొడిగించారు ఈ అదనపు సమయంలో ఇరుజట్లు డిఫెన్స్ ఆటపైనే దృష్టి కేంద్రీకరించడం ఆశ్చర్యకరం ఏవిధంగా ప్రతి జట్టును గోల్ చేయకుండా నిరోధించడమే రెండు జట్ల వ్యూహంగా కనిపించింది

అర్జెంటీనా స్ట్రైకర్ రాబర్ట్‌బాగియో దవడ విట్లడంతో అదనపు సమయం పదిని నిమిషాలలో డిఫెండరీ రికార్డ్‌గియుస్తే మైదానంలో ప్రవేశించాడు ఈ మ్యాచ్ ద్వితీయార్థంలో గోల్ చేసి తమ జట్టు నిర్ధారిత సమయంలో ఓడిపోకుండా చేసిన కానిగియాకు అంపైర్ యెల్లోకార్డ్ చూపారు ఈ టోర్నమెంట్‌లో యెల్లోకార్డ్ పొందడం కానిగియాను ఇది రెండవ పర్యాయం సిందనలు ప్రకారం దీనితో ఫైనల్‌లో ఆడే అవకాశం కానిగియాకు చేజారిపోయింది

ఈ టోర్నమెంట్స్‌లో ఇంతవరకూ అంతగా రాణించకుండా అందరి చేత చివాట్లు తింటున్న అర్జెంటీనా జట్టు రిజర్వ్ గోల్‌కీపర్ సెర్జియోగోయ్‌కోచియో పుణ్యమా అని ఎలాగోలా ఫైనల్‌లో ప్రవేశించగలిగింది. దీనితో గత సంవత్సరం సాధించిన ప్రపంచ కప్ టైటిల్‌ను అర్జెంటీనా నిలబెట్టుకునే అవకాశాలు మెరుగయ్యాయి ఫైనల్ ఆదివారం జరుగుతుంది

ఈ టోర్నమెంట్స్ తొలి పోటీలో విశ్వవిజేత అయిన అర్జెంటీనా జట్టు 1-0 తేడాతో కామరూన్ చేతిలో ఓడిపోయింది యుగోస్లావియాను అతికష్టం మీద 3-2 తేడాతో అర్జెంటీనా ఓడించగలిగింది ఈ విజయం కూడా అర్జెంటీనాకు పెనాల్టీకిక్స్ ద్వారానే లభించడం గమనార్హం

ఈసారి టైటిల్ గెలిచి వాలుగు సార్లు ప్రపంచ కప్ టైటిల్ సాధించి చరిత్ర సృష్టించాలని ఇటలీ కన్నకలలు ఈ మ్యాచ్ ఓటమితో భగ్నమయ్యాయి స్వయంకృతపరాధమే అని చెప్పాలి ఆట ద్వితీయార్థంలో డిఫెన్స్‌పై ఆధారపటమే ఇటలీ కొంపముంచింది మొదట 5 మ్యాచ్‌లలో ఇటలీ ప్రత్యర్థి జట్టును గోల్ చెయ్యనివ్వలేదు

ఈ టోర్నమెంట్స్ ఇటలీ గోల్‌కీపర్ వాల్టర్‌జెంగాకు మరచిపోలేని సువర్ణాక్షరాలతో లిఖించతగ్గవి అర్జెంటీనాను తొలి 25 నిమిషాలపాటు గోల్ చేయకుండా నిరోధించి జెంగా ప్రపంచ రికార్డు సృష్టించాడు.

చీరాల సహకార నూలుమిల్లులోని ఒక విభాగం

చీరాల నూలుమిల్లు నేడే ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూలై 4: చీరాల సహకార నూలుమిల్లు గురువారం ఉదయం పునః ప్రారంభింపబడుతోంది.

ఆర్థికమంత్రి శ్రీ కె. రోశయ్య, సహకార మంత్రి శ్రీ జె.సి. దివాకరరెడ్డి ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

13వేల కదుళ్లతో ప్రస్తుతం ప్రారంభం అవుతూండగా, మరో 12వేల కదుళ్లు నెలరోజుల తరువాత ఉత్పత్తిని ప్రారంభిస్తాయి.

రు. 35లక్షల పెట్టుబడితో 13వేల కదుళ్లతో చీరాల సహకార నూలుమిల్లు శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షతన 1963లో ప్రారంభింపబడింది. 544 సహకార సంఘాలు, 256 మంది వ్యక్తులు, ప్రభుత్వము ఇందులో సభ్యులుగా అప్పుడు ఉన్నారు.

రు. 227 లక్షలతో విస్తరణ కార్యక్రమం చేపట్టి 84 నాటికి మరో 12వేల కదుళ్లను చేర్చారు.

727 మంది సిబ్బంది పని చేస్తున్నారు. గత దశాబ్దంగా అనేక నష్టాలకు గురవుతూ, 81 మార్చి 31నాటికి రు. 582 లక్షల మేరకు నష్టాలు తేలాయి. ముడిపదార్థాలను కొనే స్థితి కూడా లేక యాజమాన్యం 87 డిసెంబర్ 10న ఒకసారి మూసివేసింది.

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో 88 జూన్ 20న పునః ప్రారంభింపబడినా, పెట్టుబడి నిధులు చాలక 88 డిసెంబర్ 30న మళ్లీ మూతబడింది.

727 మందికి పని లేకుండా పోయింది. సిబ్బంది, ఆ ప్రాంతపు ప్రజలు మిల్లును పునః ప్రారంభించాలని ఆందోళన చేస్తూ వచ్చారు.

చివరకు ఆ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్థికమంత్రి శ్రీ రోశయ్య చొరవ తీసుకొని సంబంధిత శాఖలు, ఉన్నతాధికారులతో చర్చలు జరుపుతూ దీనికి ఒకదారి కల్పించారు. కోయంబత్తూరు, దక్షిణ భారత జౌళి పరిశోధనా సంఘం, బెంగుళూరు శ్రీరామ్ కన్సర్టిస్సీ సంస్థల సిఫార్సులను తీసుకొని, ఒక పునరావాస పథకాన్ని రూపొందించారు. రు. 346 లక్షల పథకాన్ని రూపొందించి భారత పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థకు సమర్పించారు.

సిబ్బంది వేతన వివాదాన్ని కూడా ప్రభుత్వం చర్చల ద్వారా పరిష్కరించగలిగింది.

మొదటి విడత బకాయిల కోసం రు. 13లక్షలు మంజూరు చేసింది. ఆర్థిక సంస్థ సహాయం అందేలోపున మిల్లు పునః ప్రారంభానికి రాష్ట్ర ప్రభుత్వం రు. 30లక్షలు మంజూరు చేసింది. మేనెల తుపానుతో పునర్నిర్మాణ కార్యక్రమం కొంత జాప్యంతో ఇప్పుడు ఓ స్థితికి వచ్చింది.

ఈలోగా శ్రీలంక కాందిశీక కార్మికులు తమిళనాడుకు బదిలీ చేయాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు 197 మంది బదిలీకి ఉభయ ప్రభుత్వాలు అంగీకరించాయి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం రు. 42 లక్షలు భరించాల్సి వుంటుంది. ఈ వ్యవహారం జరారుకు జులై 6న కూనూరులో సమావేశం జరుగనున్నది.

మొత్తం మీద రాష్ట్ర ప్రభుత్వం ఈ మిల్లు పునః ప్రారంభానికి రు 158.24 లక్షలు మంజూరు చేసింది

పై.ఎం. హెచ్.ఎ. అభివృద్ధికి కృషి

ఏలూరు, జూలై 4 :హిందూ యువజన సంఘం ట్రస్టుబోర్డు సమావేశం అధ్యక్షులు శ్రీ లింగమల్లు శ్రీరామప్రసాద్ అధ్యక్షతన జరిగింది. పై ఎం. హెచ్. ఎ. పోలు ఆర్థిక అభివృద్ధికి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించటం వల్ల అధ్యక్షులవారి చర్యకు అందరు ఆమోదం తెల

విశ్వదర్శనం

1953లో లార్డ్ హంట్

ఎవరెస్ట్ తొలివిజేతల తీపి అనుభూతులు!

1953 మే నెలలో ప్రపంచ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన సంఘటన జరిగింది. అదే ఎవరెస్ట్ శిఖర విజయం! ఆ విజయానికి కారకులయిన సర్వతారోహక బృందం నాయకుడు లార్డ్ హంట్ తన 80వ జన్మదినోత్సవాన్ని యిటీవల లండన్‌లో లార్డ్స్ సభ ఆవరణలో సహచరులు, మిత్రులు, అభిమానుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. 1953 బృందంలోని ఆర్గురు సభ్యులు ఈ వేడుకలకు హాజరయి తమ అనుభవాలను, అనుభూతులను పర్యావలోకనం చేసుకున్నారు. 1953 మే 20వ తేదిన సర్ ఎడ్మండ్ హిల్లరీ, షెర్పా టెన్జింగ్‌లు శిఖరాన్ని అధిరోహించి, 'అడ్వాన్స్ బేస్' శిబిరానికి తిరిగివచ్చిన దృశ్యాన్ని తిరిగి పర్యించడానికి లార్డ్ హంట్‌కు మాటలు చాలలేదు. లార్డ్ హంట్ తన డైరీలో యిలా వ్రాసుకున్నారు "మాలో చాలామంది వారిని కలుసుకోడానికి ముందుకు వెళ్లాము. తాము శిఖరాన్ని చేరుకుని తిరిగి వస్తున్నామని సంకేతాల ద్వారా వారు మాకు దైనందిన తెలియజెప్పిన ప్పుడు, ఆనందంతో మాకు పిచ్చి ఎక్కినంత పనయింది" మానవుడుగా మొదటిసారిగా చంద్ర మండలం మీద అడుగుపెట్టినప్పుడు ప్రపంచంలో ఎంతటి సంచలనం కలిగించిందో, ఎవరెస్టు శిఖరం మీద మానవుడు తొలిసారిగా అడుగుపెట్టినప్పుడు అంతటి సంచలనం కలిగిందని అయితే ఇది ఆధ్యాత్మికమయిన స్పందన అని లార్డ్ హంట్ పేర్కొన్నారు.

లార్డ్ హంట్ 1966లో లార్డ్స్ సభలో ప్రవేశించారు. మొదట ఇండిపెండెంట్‌గా వున్న లార్డ్ హంట్ తరువాత లిబరల్ డెమొక్రాట్ పార్టీలో చేరారు.

1953 జట్టులోని ఫొటోగ్రాఫర్ ఆల్ట్ గ్రెగరీ (77 సం.లు), న్యూజిలాండ్ పౌరుడు జార్జి లోవే, పరిశోధకుడు డాక్టర్ గ్రిఫిత్ ప్యూగ్, చార్లెస్ వైలీ జార్జి బాండ్ మొన్నటి వేడుకకు హాజరయ్యారు.

ఎడ్మండ్ హిల్లరీ చికాగో నుంచి శుభాకాంక్షలు పంపారు. షెర్పా టెన్జింగ్ నార్కే 1986లో కాలధర్మం చెందారు.

పిరమిడ్లలో జీవశక్తి!

ఈజిప్షియన్ రాజుల సమాధులను "పిరమిడ్లు" అంటారు. ప్రపంచంలోని పలుదేశాల నుంచి అనుదినం ఎంతో మంది యాత్రికులు ఈజిప్ట్‌లోని ఈ పిరమిడ్లను దర్శించి, ఆ పిరమిడ్లకు సంబంధించిన కథను విని వెడుతూ వుంటారు. యింతవరకు సమాధులుగానే పరిగణించబడిన ఈ పిరమిడ్లు "జీవన ప్రదాతల"ని శాస్త్రవేత్తలు కనిపెట్టారు

ఈ విషయమై ఎన్నో సంవత్సరాలుగా శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతూ వస్తున్నారు

పిరమిడ్లలో 'శక్తి'ని కలిగించే సంపత్తి విస్తారంగా వుందట. దీని ద్వారా మానవుల వ్యాధులను నయం చేయవచ్చునట! అంగ లోపంతో పుట్టిన పిల్లలు పెరగడానికి కూడా ఈ శక్తి ఉపయోగపడుతుందట!

భారతీయ ఐ పి ఎస్ అధికారి శ్రీ చంద్రభాను సత్పథి పిరమిడ్ల గురించి పరిశోధనలు ప్రారంభించిన మొదటి వారిలో ఒకరు శ్రీ సత్పథి పరిశోధనలలో అద్భుతమయిన ఫలితాలు వెలువడినాయి

నిద్రలేమి, మానసికంగా కృంగిపోవడం, మూర్ఛ, క్షయవాతం మొదలయిన వాటితో బాధపడే వారిని రోజుకు 20 మంది 30 నిమిషాల సేపు ఒక వారం రోజులలో పిరమిడ్ల వుంచినప్పుడు, రోగులలో మంచి గుణం కన్పించినదని శ్రీ సత్పథి వెల్లడించారు

పౌర విమానయాన శాఖలో భద్రతా వ్యవహారాల కమిషనర్‌గా పని చేస్తున్న శ్రీ సత్పథి దక్షిణ ఢిల్లీలోని నేతాజీనగర్‌లో తన నివాసం ఆవరణలో ఒక పిరమిడ్‌ను నిర్మింపజేశారు ఆ పిరమిడ్ లోపల నెలకొన్న మొక్కలు పుష్టిగా పెరిగాయని పిరమిడ్ల లోపల చాలా రోజులు వుంచిన సీటిని ఎయిట మొక్కలకు పోసినప్పుడు కూడా మంచి ఫలితాలు కన్పించాయని ఆయన వెల్లడించారు

అమెరికా, బ్రిటన్, చెకోస్లొవాకియా తదితర దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు కూడా ఈ విషయంలో పరిశోధనలు జరిపి ఆశ్చర్యకరమయిన ఫలితాలను సాధించారు

హిందూతత్వ శాస్త్రంలోని యోగశాస్త్రానికి పిరమిడ్లకు అవినాభావసంబంధం వున్నదని శ్రీ సత్పథి పరిశోధనలలో తేలింది యోగులు తమ తపస్సు ద్వారా జనింపజేసే సూర్యశక్తి వంటిదే పిరమిడ్లలో కూడా ఉత్పన్నమవుతోందని శ్రీ సత్పథి పేర్కొన్నారు

బిరుదు వేలం !

మహాకవి షేక్స్పియర్ రచనలలో "స్ట్రాట్‌ఫర్డ్-అపాన్-అవాన్, లార్డ్ ఆఫ్ దిమానర్!" బిరుదు ప్రస్తావన తరుచుగా వస్తుంది. బ్రిటన్‌లో విడవ శతాబ్దంలో ఈ బిరుదు బాగా ప్రచారంలో ఉండేది

ఈ బిరుదును సొంతం చేసుకునే అవకాశం యిప్పుడు షేక్స్పియర్ అభిమానులకు లభిస్తోంది. జూలై 19వ తేదిన లండన్‌లోని సోత్‌బీ సంస్థవారు దీనిని వేలం వేయబోతున్నారు. అయితే బిరుదు ఖరీదు చాలా ఎక్కువ! రెండు సంవత్సరాల క్రితం దానిని 150,500 పౌనులకు విక్రయించారు.

- విఆర్.)

సోవియట్ విమాన వాహక నౌక ఒకటి మొదటిసారిగా పశ్చిమ జర్మనీలోని కాల్ నౌకా స్థావరంలో ఇటీవల లంగరు వేసింది ఇందులోని 150 మంది నావికులకు అక్కడ వున్న నాలుగు రోజులు పెద్ద పండుగే! ఒక యువ రష్యన్ నావికుడు ఒక నృత్య, పానశాలలో జర్మన్ యువతితో "ముచ్చట్లాడుతున్న" దృశ్యాన్ని ఈ ఫొటోలో చూడవచ్చు

ఛైర్‌పర్సన్‌పై విమర్శ తగదు

ఏలూరు, జూలై 4 పట్టణంలో పౌర సౌకర్యాల కల్పనలో విఫలమైనారని ఏలూరు మున్సిపల్ ఛైర్‌పర్సన్ శ్రీమతి మోతే త్రిపుర సుందరిపై మున్సిపల్ కౌన్సిలరు శ్రీమతి పిల్లా లత చేసిన ఆరోపణలు చాలా అభ్యంతరకరంగాను, ఆలోచనారహితంగాను వున్నవని తెలుగుదేశం పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి కెట్టి నాగరాజు, కోశాధికారి శ్రీమతి పద్మనాగమణి ఒక ప్రకటనలో అన్నారు

పట్టణంలో మంచినీటి సరఫరా, వీధిదీపాల పరిస్థితి శ్రీమతి త్రిపురసుందరి అధ్యక్షతన ఎంతో మెరుగు అయింది అందుకు శ్రీమతి లత వార్డే నిదర్శనం. ఆమె ఒకసారి తన వార్డు గురించి నాలుగు ఏళ్ళక్రితం పరిస్థితి ఏమిటో ఫ్లాష్ బ్యాక్‌కు వెళ్ళితే తెలుస్తుంది

పరిపాలనలో అవగాహనలేని లత ఇతరుల పాలనను గురించి నిందలు మోపడం అసమంజసం కౌన్సిలర్ల కుమ్ములాటలతో సతమతమౌతున్న కౌన్సిల్‌ను సమర్థవంతంగా నడుపుకొస్తున్న సాటి స్త్రీని కించపరచే ప్రకటనలు చేయడం మహిళా లోకానికే సిగ్గుచేటు, తీరని తలవంపు

ప్రస్తుత కౌన్సిల్‌లో కౌన్సిలరుగా కొనసాగడం శ్రీమతి పిల్లా లతకు సిగ్గుచేటుగాను, తలవంపులుగాను వుంటే, అసలే తన సభ్యత్వానికి రాజీనామా చేసి గౌరవం నిలుపుకుంటే బాగుంటుంది అంతేగాని ఇతరులను రాజీనామా చేయమని కోరే నైతిక హక్కు ఆవిడకు లేదని శ్రీమతి నాగరాజు, శ్రీమతి నాగమణి పేర్కొన్నారు (వి)

పెదవేగి నవోదయ పాఠశాలకు 15లక్షలు

ఏలూరు, జూలై 4 పెదవేగి ఆదర్శమండలంలో పెదవేగి విద్యా నాత్రయంవద్ద నెలకొల్పబడిన నవోదయ పాఠశాలకు కేంద్రప్రభుత్వం 15 లక్షల రూపాయలు విడుదల చేసిందని రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి చెల్లడించారు

ప్రస్తుతం శ్రీ రవీంద్రనాథ్‌చౌదరి తోటలో చేసిన షెడ్లలో నడుస్తున్న ఈ పాఠశాలకు ఎదురుగా వున్న 30 ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది అందులో 12 లక్షల రూపాయల వ్యయంతో భవన నిర్మాణం వెంటనే చేపడుతున్నట్లు శ్రీ చౌదరి తెలిపారు (వి)



గురువారం 5-7-90

ఉదయం:

7-00 ఉదయపు ప్రసారాలు
9-00 తెలిస్కూల్
1 00 మధ్యాహ్నకార్యక్రమం

సాయంత్రం:

5-30 ఎ వి ఎస్ కృష్ణారావు గాత్ర సంగీతం
6-00 యువజనుల కార్యక్రమం
6-30. నవజీవన రాగం నాటిక
6-45. వ్యవసాయదారుల కార్యక్రమం
7-00 స్పాన్సర్డ్ సీరియల్
7-30. వార్తలు
8-05 అంజుమన్
8-30 భావవల్లరి
8-40 సమాచార్
9-00 మర్చంట్ ఆఫ్ వెనీస్
9-30 ఆంగ్లంలో వార్తలు
9-50 ఖేల్ ఖిలారి
10-15 శాస్త్రీయ సంగీతం
10-30 ప్రసార సమాప్తి

సైన్స్-సైన్స్

కాస్మెటిక్ సర్జరీ ప్రాముఖ్యత

ప్లాస్టిక్ సర్జరీ అంటే చాలమందికి తెలుసు క్రీ. పూ. 600-1000 సంవత్సరాలకు చెందిన వాటిగా భావించబడుతున్న సుశ్రుతుడు మొదటిసారిగా ప్లాస్టిక్ సర్జరీ చేసాడని చెబుతారు.

సౌందర్యం పెంపొందించడం కోసం నిర్వహించబడే ప్లాస్టిక్ సర్జరీనే కాస్మెటిక్ సర్జరీ అని పిలుస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో దీనినే విస్టటిక్ సర్జరీ అనికూడా పిలుస్తున్నారు

అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కాస్మెటిక్ సర్జరీ కేంద్రాలు రమారమి 300 దాకా ఉన్నాయి. ఈ సర్జరీకి 3 వేల నుంచి 5 వేల వరకు ఖర్చుకావచ్చు. ఇంత కర్చు భరించడం ఎంత ధనవంతులకైనా కష్టంగానే ఉండవచ్చు. ప్రస్తుతం బొంబాయి, కలకత్తా, న్యూఢిల్లీ, మదరాసు, బెంగుళూరు వంటి నగరాలలో కాస్మెటిక్ సర్జరీ కేంద్రాలను నెలకొల్పుతున్నట్లు వార్తలు అందుతున్నాయి.

ముఖ సౌందర్యం

కాస్మెటిక్ సర్జరీవల్ల ముఖ సౌందర్యాన్ని ఊహించలేని విధంగా తీర్చిదిద్దవచ్చు. నొసటివద్ద ముడతలు పడుతూ ఉంటే వాటిని తొలగించవచ్చు. ఇందుకోసం "టిష్యూ ఫ్రోటో ఫిల్లర్స్"ను వాడుతారు వీటిలో చెప్పుకోదగ్గవి కూలెగన్, జైడెర్మ్, బొవైన్ ప్రొటీన్‌లు. కనుబొమలను, కనురెప్పలను ఈ సర్జరీ ద్వారా ఆకర్షణీయంగా తీర్చి దిద్దవచ్చు ముక్కు పొట్టిగా ఉన్నా మరీ పొడుగు ఉన్నా వంకరగా ఉన్నా నడ్డిగా ఉన్నా దాన్ని సరిచేయవచ్చు. "సంస్కృత నాసిక"లా అద్భుతంగా మార్చవచ్చు. గడ్డాన్ని కూడా కళాత్మకంగా తీర్చిదిద్ది బుగ్గల్ని నిండుగా ఎర్రగా నిగనిగలాడేలా చేయవచ్చు. పెదవుల్ని ముగ్ధమనోహరంగా రూపొందించవచ్చు.

వక్షోజ సౌందర్యం

వక్షోజాలు నిండుగా, స్త్రీత్వాన్ని స్పష్టంగా వెల్లడి చేసేలా ఉండాలంటే కాస్మెటిక్ సర్జరీ ఎంతగానో ఉపయోగపడుతుంది. కొందరు మహిళలలో పాలిండ్లు మరీ దిగజారిపోయి ఉంటాయి. మరి కొందరిలో అవి సరిగా ఎదిగి ఉండవు. చాల అరుదుగా కొందరిలో ఇవి మరీ పెద్దవిగా ఉండి ఎంతో ఇబ్బందికరంగా ఉంటాయి. కాస్మెటిక్ సర్జరీద్వారా ఈ లోపాలను అన్నింటిని సరిహరించవచ్చు.

చర్మ సౌందర్యం

ఈ సర్జరీ ద్వారా చర్మ సౌందర్యాన్ని కూడా పెంపొందించుకోవచ్చు. చర్మం మనుపుగా మెత్తగా నవనవలాడుతూ ఉండాలని అందరీ కోరుకుంటారు. కాని అందరికీ అలా ఉండదు కొందరికి బిరుసుగా ఉండి పగులుతూ ఉంటుంది. మరి కొందరిలో మరీ పెలుసుగా ఉంటుంది. ఇంకా కొందరికైతే పట్టుకుంటే బంకలాగా ఉంటుంది ఇలాంటి లోపాలన్నింటిని తొలగించడానికి ఒకే ఒక మార్గం ఈ కాస్మెటిక్ సర్జరీ.

నఖశిఖపర్యంతరం కాస్మెటిక్ సర్జరీ:

మనిషి శరీరంలో ఏ భాగంలో లోపమున్నా ఈ సర్జరీద్వారా తొలగించవచ్చు. అగ్ని ప్రమాదాలవల్ల, జబ్బులవల్ల ఏర్పడ్డ మచ్చలను పరిహరించవచ్చు. ముదిమితో వచ్చిన శారీరక ముడతలను దూరం చేయవచ్చు. చేతులను కాళ్లను కంటికి ఇంపుగా తీర్చిదిద్దవచ్చు గూనిని నయం చేసుకోవచ్చుకూడా. ఈ సర్జరీకి కర్చు ఎక్కువే కాని ఏమాత్రం కష్టంలేనిది. మత్తుమందు సాధారణంగా ఈ ఆపరేషన్ అప్పుడు ఉపయోగించరు ఒక వేళ ఉపయోగించవలసివచ్చినా చాల తక్కువ మోతాదులో వాడుతారు.

ఈ విధంగా కాస్మెటిక్ సర్జరీవల్ల మనిషికి ఎన్నోవిధాలుగా ప్రయోజనాలు కలుగుతున్నాయి.

- డాక్టర్ బాబు

అయ్యంకి వారసుడు వెలగా

ఏలూరు, జూలై 4 · నిశ్శబ్దంగా దావరిజిల్లా గ్రంథాలయసంస్థ కార్యదర్శిగా పనిచేసి రిటైరు అయిన శ్రీ వెలగా వెంకటప్పయ్య, గ్రంథాలయ పితామహ అయ్యంకి వెంకట రమణయ్యకు వారసుడని, పలువురు కొనియాడారు

శ్రీ వెంకటప్పయ్య పదవీ విరమణ సభ సోమవారం సాయంత్రం జిల్లా గ్రంథాలయ ఆవరణలో చైర్మన్ శ్రీ పాలి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది శ్రీ పేగుంట కనకరామబ్రహ్మం సభను ప్రారంభిస్తూ, గ్రంథాలయాల స్థాపనకు ఆనాడు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య కృషిచేయగా ఈనాడు వాటి నిర్వహణకు శ్రీ వెంకటప్పయ్య తీవ్ర కృషి చేసారని అన్నారు

శ్రీయుతులు పేగుంట దశరథ రామయ్య, పిన్నమనేని బ్రహ్మానందం, శ్రీమతి రామసీత, శ్రీ వెలగా సేవలను ప్రశంసించారు. (వి)

ప.గో.జిల్లాలోమూడు విద్యుత్ సబ్ స్టేషన్లు

ఏలూరు, జూలై 4 పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు డివిజన్‌లో మూడు విద్యుత్ సబ్ స్టేషన్లు ఈ ఏడాది నిర్మిస్తున్నట్లు ఏలూరు విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీరు శ్రీ మల్లికార్జునరావు వెల్లడించారు

ఈ సబ్ స్టేషన్లను చింతలపూడి సమీపంలోని అల్లివల్లి, సీతానగరం, ఏలూరు సమీపంలోని జానంపేట, తాడేపల్లిగూడెం సమీపంలోని పెదతాడేపల్లి గ్రామాలలో నిర్మిస్తారు.

అల్లివల్లి, జానంపేటల వద్ద 33/11 కె వి ఎ సబ్ స్టేషన్లు నిర్మిస్తారు పెదతాడేపల్లి, ఏలూరు సమీపంలోని వంగాయగూడెం వద్ద 133 కె. వి. సబ్ స్టేషన్లు ఈ ఏడాది నిర్మిస్తారని ఆయన తెలిపారు

గాడావాక నుండి బొమ్మూరు, కామవరపుకోట మీదుగా కొండపల్లి, విజయవాడ థర్మల్ స్టేషన్‌కు 400 కె వి నాలుగు స్థంభాల టవర్ లైన్ నిర్మాణం వేగంగా జరుగుతోందని ఆయన తెలిపారు ఈ లైన్‌ద్వారా విజయాడ నుండి విశాఖ నగరానికి విద్యుత్‌ను సరఫరా చేస్తారు కామవరపుకోట నుండి అశ్వారావుపేటకు మరో టవర్ లైన్ నిర్మాణంలో ఉందని, ఈ లైన్‌ల వల్ల విద్యుత్ సరఫరా మరింత మెరుగవుతుందని ఆయన తెలిపారు. (వి)

రోజ్‌గార్ కమిటీ

ఏలూరు, జూలై 4 ఏలూరు మున్సిపల్ ఛైర్‌పర్సన్ శ్రీమతి మోతే త్రిపురసుందరి అధ్యక్షులుగా 34 మంది కౌన్సిలర్లు సభ్యులుగా నెహ్రూ రోజ్‌గార్ యోజన పథకం అమలుకు ఓ కమిటీ ఏర్పాటైంది.

కమీషనర్ శ్రీ మాణిక్‌సింగ్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు (వి)

ఆకాశవాణి

గురువారం 5-7-90

ఉదయం:

6-10 భక్తిరంజని
7-00. సూక్తిసుధ
7-15 తెనాలి రామలింగం కథలు
8-30· వి ఎస్ అక్కుణరావు వయోలిన్
11-40· ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం

మధ్యాహ్నం:

12-05. జి. వి సుబ్బారావు క్లారినెట్
12-40. కార్మికుల కార్యక్రమం
1-30· గ్రామలక్ష్మి

సాయంత్రం:

6-25: పల్లెసీమలు
7-15: పంటసీమలు
8-00: వి శ్యామల లలిత సంగీతం
8-15 సంస్కృత పరిచయం
9-15 కథక చక్రవర్తులు

విశాల భారతం

ఢిల్లీ దగ్గరే న్యాయ మేదూరం

భోపాల్ విషవాయువు బాధితులు తిరిగి వార్తలలోకి వస్తున్నారు ఇప్పటికీ జరగని న్యాయం కొరకు వారు నేరుగా దేశ రాజధాని ఢిల్లీకి చేరుకుంటున్నారు గత నాలుగైదు సంవత్సరాలుగా ఒకరి దగ్గరకు వెళితే మరొకరి దగ్గరకు వెళ్ళమని చెప్పటంతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి కాళ్ళు అరిగిపోయాయి అందుకే ఏకంగా ఢిల్లీకి వచ్చేసామని వృద్ధురాలు పాపీజబేగం అన్నారు "కొత్త ప్రభుత్వం ఏమైనా సహాయం చేస్తుందనే ఆశలున్నాయి సహాయం చేస్తామని వారు కూడా చెబుతున్నారు వి పి సింగ్ నుండి వాగ్దానం అమలు చేయించుకునేందుకు ఎదురుచూస్తున్నాం" అని సన్నగా, బలహీనంగా అరచేత ప్రాణాలు పెట్టుకొని వచ్చిన పాపీజ బేగం చెప్పారు పాపీజ మాదిరిగానే వందలాది మంది బాధితులు ఆశతో రాజధానికి వచ్చారు "భోపాల్ పీడిత మహిళా ఉద్యోగ్" సంతాకంతో వారు ప్రధాని ఇంటిముందు ఇటీవలనే ధర్నా కూడా చేశారు

"బాధితులను గుర్తించేందుకు కేంద్రాలను చాలాదూర ప్రాంతాలలో ఏర్పాటు చేశారు ఒక్కసారి 40 కిలోమీటర్ల దూరం వెళ్లవలసి వస్తున్నది మా ఆరోగ్యం అంతంత మాత్రంగా వున్నది మరి అంత దూరం వెళ్లాలంటే ఎలా?" రీటా అనే యువతి ప్రశ్నించింది "అధికారుల చేతులు తడిపేందుకు మా దగ్గర డబ్బులేదు చేతులు తడపకపోతే మాకు రావలసిన 200 రూపాయల సహాయం అందటంలేదు ఈ పరిస్థితులలో ఏమి చేయాలో పాలుబోవటం లేదు" అని మరో బాధితురాలు అన్నారు

ఈ అవినీతిని నిరోధించేందుకు మహిళ సంఘటన నూతనంగా ప్రత్యామ్నాయ పద్ధతిని అధికారులు తిరస్కరించారు ద్రవ్య సహాయం కేవలం ఒక అంశం మాత్రమే వైద్య సహాయం గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసలు పట్టించుకోవటం లేదు బాధితులకు ఎటువంటి చికిత్సనివ్వాలనే అంశాన్ని ఇంకా రూపొందించలేదు విషవాయువుకు బాగా గురైన ప్రాంతాలలోని 70-80 శాతం ప్రజలు, ఒక మాదిరి ప్రభావానికి గురైన ప్రాంతాలలోని 40-50 శాతం ప్రజలు దుర్ఘటన జరిగిన ఐదు సంవత్సరాల తర్వాత కూడా సరైన చికిత్సా విధానం లేక అల్లాడుతున్నట్లు ఒక అధ్యయనంలో తేలింది. గట్టిగా అడిగితే మందులను మార్కెట్‌లో కొనుక్కోమని లేకపోతే మరో డాక్టర్ వద్దకు వెళ్ళి చూపించుకోమని అధికారులు సలహాలిస్తున్నారని బాధితులు చెబుతున్నారు ఇకపోతే బాధితులకు ఉపాధి కల్పన విషయాన్ని అసలు దృష్టిలోనే అధికారులు తీసుకోవటం లేదు ఇకపోతే పరిహారం చెల్లింపు, నేరానికి పాల్పడిన యూనియన్ కార్బైడ్ సంస్థపై క్రిమినల్ చర్యలు తీసుకోవటంవంటి అంశాలుఅలోచించటానికే వీలులేకుండా వున్నాయి

పక్షులు, జంతువులను వదలని రాజకీయ పార్టీలు

పక్షులు, జంతువులు ఎన్నికల చిహ్నాలుగా వున్న గుర్తింపుపొందిన రాజకీయ పార్టీలు ఆ గుర్తులను ఇచ్ఛికంగా వదులుకోవాలని ఎన్నికల సంఘం విజ్ఞప్తి చేసినప్పటికీ ఇంతవరకు ఫలితం కనిపించలేదు ఈ విషయంలో తామూ బలవంతం చేయలేమని ఎన్నికల సంఘం తెలిపింది

ఎన్నికల చిహ్నాల నుండి పక్షులు, జంతువులను మినహాయించాలనే ఎన్నికల సంఘం నిర్ణయం వెనుక పెద్ద కథే వున్నది ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎన్నికల చిహ్నాలుగా వున్న జంతువులు, పక్షుల విషయంలో అమితోత్సాహంతో అభ్యర్థులు అత్యంత క్రూరంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదులు వచ్చాయి. పావురాలు, కోడిపుంజులను చిహ్నాలుగా పొందిన అభ్యర్థులు నిజమైన వాటికే రంగులు పులిమి ప్రదర్శిస్తున్నారు కొందరయితే జెండా కర్రలకే వాటిని కట్టి ఎగురవేస్తున్నారు. మరి కొందరయితే ఎన్నికల ప్రచారానికి ఉపయోగించే వాహనాలకే ఏకంగా కట్టేసి నడుపుతున్నారు పులులు, సింహాలు, గుర్రాలు చిహ్నాలుగా వున్నవారయితే వాటిని కొరడాలతో కొట్టి చిత్రవిచిత్ర విన్యాసాలకు ఉపయోగిస్తున్నారు ఇదంతా రాజ్యాంగ సూత్రాలకే విరుద్ధమని పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి మేనకాగాంధి ఎన్నికల సంఘానికి కొంతకాలం క్రితం ఫిర్యాదు చేసింది

ఈ అభిప్రాయంతో ఏకీభవించిన ఎన్నికల సంఘం ముందుగా ఇండిపెండెంట్ అభ్యర్థులకు కేటాయించే చిహ్నాల జాబితా నుండి ఈ జంతువులు, పక్షులను తొలగించింది ఈ చిహ్నాలలో పావురం, జింక, నెమలి, డేగ, పులి, సింహం, మేక, పాలేలు మొదలైన 16 గుర్తులున్నాయి అయితే గుర్తింపు పొందిన పార్టీలు ఉపయోగిస్తున్న చిహ్నాలను తొలగించవలసి వచ్చేసరికి ఇదో పెద్ద సమస్యగా తయారయింది గుర్తింపు పొందిన పార్టీలు చాలా సంవత్సరాలుగా వీటిని ఉపయోగిస్తున్నాయి ఒక రకమైన మానసిక బంధం కూడా ఈ గుర్తుల పట్ల ఆయా రాజకీయా పార్టీలకు ఏర్పడింది. పోతే ఈ గుర్తులనేవి ఆయా పార్టీల ఆస్తిగా పరిగణించవలసి వుంటుంది అందువల్ల ఏకపక్షంగా ఎన్నికల సంఘం ఈ గుర్తులను తొలగించలేదు ఈ విచిత్రమైన పరిస్థితులలో చిక్కుకొని ఏమి చెయ్యాలో తోచక ఇచ్ఛికంగా ఈ గుర్తులు వదులుకోవాలని ఎన్నికల సంఘం విజ్ఞప్తి చేసింది ఈ విధమైన గుర్తులు ఉపయోగిస్తున్న 14 రాజకీయ పార్టీలలో నాలుగు మాత్రమే ఎన్నికల సంఘం సూచనకు సమాదానాన్ని పంపించాయి అవి కూడా తమ చిహ్నాలను వదులుకునేది లేదని స్పష్టం చేశాయి అఖిల భారత ఫార్వర్డ్‌బ్లాక్, మేఘాలయ హిల్ స్టేట్ పీపుల్స్ కాన్ఫరెన్స్, జమ్ము-కాశ్మీర్ పీపుల్సు కాన్ఫరెన్స్, మహారాష్ట్ర వాదిగోమంతక్ పార్టీ, శిరోమణి అకాలీదళ్ (మాన్) గ్రూపులు సింహాన్ని ఎన్నికల చిహ్నంగా ఉపయోగిస్తున్నాయి. అస్సాం గణపరిషత్, బహుజన్ సమాజ్ పార్టీ, నాగాలాండ్ పీపుల్స్ పార్టీ, పట్టాల మక్కల్ కచ్చి, సిక్కిం సంగ్రామ పరిషత్‌లు ఏనుగును వరించాయి. అలాగే కేరళ కాంగ్రెస్ గుర్రాన్ని, మిజో నేషనల్ ఫ్రంట్ పులిని, నాగాలాండ్ పీపుల్సు కౌన్సిల్ కోడి పుంజును వరించుకున్నాయి. దీన్నికల సంఘం ప్రతిపాదన వల్ల అసంతృప్తితో వున్న రాజకీయ పార్టీలలో ఒకటైన అకాలీదళ్ (మాన్) అయితే ఈ ప్రయత్నం వెనుక రాజకీయ కుట్ర వున్నదని ఆరోపించే వరకు వెళ్ళింది

సినిమా సినిమా సినిమా

సింగీతం దర్శకత్వంలో బాలకృష్ణద్విపాత్రాభినయంతో

శ్రీదేవిమూవీస్ సినిమాస్కోప్ చిత్రం

'చిన్నోడు పెద్దోడు' వంటి సరదా చిత్రాన్ని అందించిన శ్రీదేవి మూవీస్ తాజాగా బాలకృష్ణతో మరో సరదా చిత్రాన్ని అందిస్తున్నారు బాలకృష్ణ సోషల్ హీరోగా, శ్రీకృష్ణదేవరాయలుగా ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రం జూలై 2న హైదరాబాద్‌లో ప్రారంభమైంది బాలకృష్ణ, అక్కిరాజు సుందరరామకృష్ణలమీద తీసిన ముహూర్తపు షాట్‌కు మురళీమోహన్ క్లాప్‌కొట్టగా, భారత్ ఆర్ట్స్ అధినేత ఎన్ గోపాలరెడ్డి కెమెరాస్విచాన్ చేశారు

దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు పాత్రికేయులతో మాట్లాడుతూ - "ఒక సెంటిస్టు రూపొందించిన లత్యాదునికమైన ఒక యంత్రవరికరంవల్ల కథానాయకుడు భూత భవిష్యత్తు వర్తమాన కాలాల్లోకి వెడతాడు ప్రేక్షకులకు వినోదం కల్గించే వినూత్నమైన సైన్స్ ఫిక్షన్ కథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం బాలకృష్ణ కృష్ణదేవరాయలు గాకూడా కనిపిస్తాడు ఈ చిత్రానికి స్పెషల్ ఎఫెక్ట్స్‌కోసం లండన్ వెళ్తాం" అన్నారు

"లారీడ్రైవర్"

యువరత్న బాలకృష్ణ "లారీ డ్రైవర్"గా 'టైటిల్ రోల్' దరిస్తున్న భారీ చిత్రం షూటింగ్ వైజాగ్‌లో 20 రోజుల పాటు జరిపిన అనంతరం తాడ్మురిలోఅలపాటు తిరువతి పరిసరాల్లో జరిగింది ఈ షెడ్యూలులో బాలకృష్ణ, శారద, అంధోని, శ్రావణ్ కుమార్, చేరి లను పాల్గొన్నారు

బాలకృష్ణ, విజయశాంతి, శారద, రావుగోపాలరావు, విజయ్‌కుమార్, బ్రహ్మానందం, రాధాకృష్ణమూర్తి, బాబూమోహన్, రాళ్లపల్లి, మోహన్‌రాజ్, చేరి అంధోని, వినోద్, జయప్రకాష్, గంగ, శ్రీరాజ్, చిడతల అప్పారావు, శ్రావణ్‌కుమార్, చీమారి, చేరి అను ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి కథ అంజనేయ పుష్పానంద్, మాటలు పరుచూరి బ్రదర్స్, సంగీతం. చక్రవర్తి, కెమెరా పి ఎస్ ఆర్ స్వామి,

సమర్పణ. నటవిరాట్ రావుగోపాలరావు, నిర్మాత ఎస్ జయరామారావు, దర్శకత్వం. బి గోపాల్

-బి.బి.రాజు

బాలకృష్ణ మాట్లాడుతూ తన కిదొక పెరయిటీ చిత్రమవుతుందని చెప్పారు

ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో సినిమా స్కోప్‌లో నిర్మాణమవుతున్న ఈ చిత్రంలో బాలకృష్ణ జంటగా మోహిని అనే నూతన నాయిక పరిచయమవుతుండగా ఇతరపాత్రల్లో రూపిణి, గొల్లపూడి, కరణ్ కుమార్, చేలు, అన్నపూర్ణ, శ్రీలక్ష్మి, టిమాలానంద్, లశోక్‌కుమార్, విలన్‌పాత్రలో చొంబాయినటుడు నటిస్తున్నారు

జంధ్యాల, చేలూరి, చెన్నిలకంటి, ఇళయరాజా, కవికిషన్ సాంకేతికవర్గం

నిర్మాత శ్రీమతి ఎస్ అనితా కృష్ణ, కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం సింగీతం శ్రీనివాసరావు

శ్రీ లక్ష్మీప్రసన్న పిక్చర్స్ బేనరుపై స్టార్ డైరెక్టర్ కె రాఘవేంద్రరావు దర్శకత్వంలో తను నిర్మాత, కథానాయకుడుగా మోహన్‌బాబు తలపెట్టిన 'అల్లుడుగారు' చిత్రం జూలై 2వ హైదరాబాద్‌లోని దక్కన్ కాంటినెంటల్ హోటల్‌లో ప్రారంభమైంది.

దాసరి, అక్కినేని, చిరంజీవి, శ్రీదేవి చేతులమీదుగా పూజ, కెమెరాస్విచాన్, చిత్రీకరణ, క్లాప్ కార్యక్రమాలు జరుపుకోగా తొలిషాట్‌ను మోహన్‌బాబు, రమ్యకృష్ణ మరికొంత నర్తకీమణులపై షూట్ చేశారు

"మళయాళంలో సంవత్సరకాలం ప్రదర్శించబడి సంచలనం కలిగించిన ఒక చిత్రం ఆదారంగా 'అల్లుడుగారు' నిర్మిస్తున్నాం. వాస్తవానికి ఈ కథను తెలుగు నటివిరాట్ రావుగోపాలరావు, నిర్మాత ఎస్ జయరామారావు

ఒరులేయవి యొనరించిన నరవర మప్రియము తన మనంబున కను దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మవధములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు 1938-1972

పొదుపు చర్యలు

దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్ది, దానికి స్వస్థత చేకూర్చడానికి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నది. మంత్రులు, సీనియర్ అధికారుల విదేశీ పర్యటనపై ఖర్చును ఇరవైశాతం తగ్గిస్తూ, విదేశాలలోని మన రాయబార కార్యాలయాలు తదితర ఆఫీసుల కింద పెట్టే ఖర్చును పరిమితం చేస్తూ తీసుకున్న చర్య ఆర్థిక క్రమశిక్షణ కోసం, పొదుపు కోసం ఫ్రంట్ ప్రభుత్వం పడుతున్న ఆరాటాన్ని రుజువు చేస్తున్నది.

ఆర్థికమంత్రి శ్రీ మధుదండావతే జనాకర్షకమైన విధానాలవైపుగాక క్రమశిక్షణాయుతమైన ఆర్థిక పంథావైపు మొగ్గి ఉన్నారనే నంగతి రూఢి అవుతున్నది. కొన్ని వర్గాలకు బాధ కలిగించడం ద్వారానైనా దేశ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకోవాలనే ఆరాటం ఆయన తీసుకుంటున్న నిర్ణయాలలో ప్రస్ఫుటమౌతున్నది.

లోటును 13,790 కోట్ల రూపాయల నుంచి 7206 కోట్ల రూపాయలకు తగ్గించడానికి గత బడ్జెట్‌లో శ్రీ దండావతే పెట్రోల్, డీజెల్ ధరల అసాధారణ పెంపువంటి అప్రియ నిర్ణయాలను వెక్కించివి తీసుకున్నారు. పెట్రోల్ దిగుమతుల అవసరాన్ని తగ్గించడం ద్వారా, విదేశీ మారకద్రవ్య నిల్వలను కాపాడడానికి పెట్రోల్ సరఫరాపై ఆంక్షలు విధించారు. ఇప్పుడు విదేశీయాత్రలపై వేటు వేయడం, విదేశాలలో మన ఖర్చును తగ్గించే నిర్ణయాలు తీసుకోవడం కూడా విదేశీమారక ద్రవ్యాన్ని పొదుపు చేసే యత్నమే.

ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ఖజానా ఖాళీ అయిపోయిందని ప్రకటించింది. అది గత ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే వినాదమనే విమర్శ కూడా వినవచ్చింది గత అనేక సంవత్సరాలుగా క్రమశిక్షణాయుతమైన, కట్టుదిట్టమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకొనక పోవటం వల్ల, అప్రధానమైన రంగాలలో అతిగా ఖర్చు పెట్టడం వల్ల, చేయి చాచడానికి వెనుకాడక పోవడం వల్ల విదేశీ రుణ భారం పెరిగిపోయి, దేశంలో ద్రవ్యోల్బణ ధోరణులు పరాకాష్ఠకు చేరుకొన్నాయన్న వాస్తవాన్ని ఫ్రంట్ ప్రభుత్వం గమనించింది. దేశ ఆర్థిక స్థితి జాతి అవసరాలను తట్టుకునేటంత బలంగా లేదని గ్రహించింది. ఇకనుండి అయినా మన ఆర్థిక నావకు సరైన చుక్కానిని అమర్చాలనే ప్రయత్నం ఆరంభించింది. అది పరంపరగా తీసుకుంటున్న చర్యలు ఇందులో భాగమేనని అర్థం చేసుకోవలసి ఉంది

ప్రధాన భారతీయుల డిపాజిట్లతో కలుపుకొని మొత్తం మన విదేశీ రుణభారం గత ఏడాది మార్చినాటికే 83 వేల కోట్లు రూపాయలు. ఇది ఈ ఆర్థిక సంవత్సరం అంతానికి లక్ష కోట్ల రూపాయలు దాటుతుంది. దీనిపై ఏటా దాదాపు 30శాతం వడ్డీ చెల్లిస్తున్నాము దీనికి తోడు మన విదేశీ మారక ద్రవ్య నిల్వలు కనీస స్థాయికంటె ఘోరంగా తగ్గిపోయి అధోగతికి చేరుకున్నాయి. మామూలుగా దేశావసరాలకు మూడు మాసాల పాటు సరిపడే స్థాయిలో విదేశీమారక నిల్వలు ఉండాలి. మన వద్ద ప్రస్తుతమున్న నిల్వలు ఒకటిన్నర మాసాలకు మాత్రమే సరిపోతాయి ఈ పరిస్థితులలో విదేశీమారక ద్రవ్యాన్ని పొదుపు చేసే ఆలోచన ఎంతైనా నమర్థించదగినది.

విదేశీ యాత్రలను తగ్గించడం, విదేశాలలోని మన కార్యాలయాల కింద వ్యయాన్ని పరిమితం చేయటం ద్వారా ఏటా 4000 నుంచి 5000 కోట్ల రూపాయల మారక ద్రవ్యాన్ని పొదుపు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రభుత్వం ఇంటా బయట ఖర్చు తగ్గించుకోవటం ద్వారా లోటును భర్తీ చేసుకుంటానని చెప్పడమూ అందుకు కొన్ని నిర్ణయాలను ప్రకటించడమూ కొత్త కాదు ఆ నిర్ణయాలు గట్టిగా అమలు అయి డబ్బు పొదుపు కావడమే జరగడం లేదు. ఫ్రంట్ ప్రభుత్వమైనా ఈ లక్ష్య సాధనలో కృతకృత్యురాలు కాగలదని ఆశిద్దాము. విదేశాలలోని ఖర్చుతోబాటు దేశవాళీ ఖర్చునుకూడా ప్రభుత్వం తగ్గించుకోవలసి ఉంది. ఏది అవసరమో, ఏది కావాలో ఎక్కడ పెట్టవచ్చో, ఎక్కడ పెట్టకూడదో సరిగ్గా నిర్ణయించుకొని దుబారా వ్యయాన్ని తగ్గించుకోవలసి ఉన్నది. దేశంలో కూడా మంత్రులు జరిపే పర్యటనలలో ఆర్భాటాన్ని తగ్గించవలసి ఉంది.

విదేశీ మారక ద్రవ్య నిల్వలు చిక్కిపోవటంతోబాటు ద్రవ్యోల్బణం సమస్య కూడా వికృత రూపం ధరించి ధరలను నివారితంగా పెంచి ప్రజల నవనాడులను తోడి వేస్తున్నది. నానాటికీ ప్రబలమౌతున్న సమాంతర ఆర్థిక వ్యవస్థ, ఖాతాలకు, పన్నులకు అందని నల్లధనం మహమ్మారి బతుకును దుర్భరం చేస్తున్నది. దేశంలో ఏటా 40వేల కోట్ల రూపాయల నల్లధనం కూడుతున్నదని, స్మగ్లింగ్ ద్వారా మరి 40వేల కోట్ల నల్లధనం చేరుతున్నదని ఆర్థికమంత్రి దండావతే స్వయంగా వెల్లడించారు. ఐరావతంలాంటి ఈ నల్లధనం ప్రభావం మార్కెట్ మీద, ధరలమీద విపరీతంగా పడుతున్నది.

నల్లధనాన్ని వెలికి తియడానికి గత ప్రభుత్వాలు అనేక చిట్కాలు ప్రయోగించాయి. గుప్త ధనం స్వచ్ఛంద వెల్లడికి రాయితీలను, ప్రోత్సాహకాలను ప్రకటించాయి కాని వాస్తవంలో వెలికి వచ్చిన నల్లధనం బహుస్వల్పం.

పన్నుపేటుకు దొరకకుండా అపారమైన ధనరాసులను, ఆస్తులను, సంపదను కుప్ప వేసుకొని కుళకడం మన కుబేరులకు మానసికానందం. దాన్ని కలిగించే అంశం. ఎంతటి ఆకర్షణీయమైన పథకమూ వారిని ఆకట్టుకోలేకపోవటానికి ప్రధాన కారణం ఇదే అయి ఉండాలి ఫ్రంట్ ప్రభుత్వం కూడా ఈ వర్గాలను బుజ్జగించి, బ్రతిమలాడి వారి నల్లడేబులను 'కొల్లగొట్టా'లనే ఆలోచన చేస్తున్నట్లు కార్థికమంత్రి అభిప్రాయాలను బట్టి వెల్లడి అవుతున్నది. వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలకు పెట్టుబడిగా పెట్టించడం ద్వారాను, గృహనిర్మాణ పథకాలకు ఖర్చు పెట్టించడం ద్వారాను గుప్త ధనం గుట్టలను జాతీయ అర్థికాభివృద్ధి కోసం వినియోగింపజేయాలని ఆర్థికమంత్రి యోచిస్తున్నారు ఇలా బయటపడే నల్లధనంపై పన్ను రాయితీని ప్రకటించదలిచినట్లు కూడా ఆయన వెల్లడి చేశారు. ఏటా పోగు అవుతున్న ఎనభై వేల కోట్ల రూపాయల నల్లధనంలో నగ మొత్తాన్నైనా ఈ మార్గంలో వెలికి రప్పించగలిగితే ఫ్రంట్ ప్రభుత్వం అపూర్వ విజయాన్ని సాధించినట్టే అవుతుంది. మంత్రాలకు చింతకాయాలు రాలితే మంచిదే! అది అంత తేలికైన విషయం కాదు. అయితే ఆర్థిక క్రమశిక్షణను ఇతోధికమైన పొదుపును సాధించడం కోసం ఫ్రంట్ పాలకులు చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాన్ని మెచ్చుకోవలసి ఉంది.

బెంగాళాకోసు రాజకీయవ్యవస్థ

మారిన పరిస్థితులకు తగ్గ రిజర్వేషన్లు

మన రాజ్యాంగ రచయితలు సామ్యత్వం సిద్ధించిన తరువాత దేశంలో చిరకాలంగా అణచివేతకు గురైన వర్గాల ప్రజలకు న్యాయంచేకూర్చి అట్టివారిని ప్రగతి పథంలో పయనించేలా చేయాలనే నదుద్దేశ్యంతో అన్నిరంగాలలోను రిజర్వేషన్లను ప్రవేశపెట్టే నిబంధనను రాజ్యాంగంలో పొందుపరిచారు ఈ నిబంధన కాలపరిమితి దాటిన తరువాతకూడా ఏ పార్టీ అధికారులోకి వచ్చినా దానిని పొడిగించుకుంటూనే పోతున్నారు అంతేకాకుండా రిజర్వేషన్లకు అర్హమైన కులాల జాబితాను కూడా సమయానుకూలంగా విస్తరించుకుంటూ పోవడం జరుగుతోంది. ఈ రిజర్వేషన్ల ఆయుధం ప్రత్యేకంగా రాజకీయ పార్టీలకు ఓట్లు సంపాదించిపెట్టే తురుపుముక్కగా తయారు అయిందనడంలో సందేహంలేదు

ఒక ప్రక్క కుల, మత రహిత సమాజస్థాపనకు కృషి చేస్తున్నామని అన్ని పార్టీలూ ప్రగల్భిస్తున్నప్పటి వారే కుల మత వ్యవస్థకు పరోక్షంగా ఎరువు నువేసి పెంచి పోషిస్తూ మనుగడ జరుపుకుంటున్నారన్నది సత్యదూరంకాదు.

అనలు ఈ రిజర్వేషన్ల వలన కలిగే ప్రయోజనం ఎవరు పొందుతున్నారు? ఎంతవరకు ఇది సమసమాజ స్థాపనకు దోహదం చేస్తోంది? ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతికితే వచ్చే జవాబు ఆశ్చర్యకరంగా ఉంటుంది మన రాజ్యాంగ రచయితలు ఆశించిన అసలు ప్రయోజనాలను సాధించకపోగా, దీనివలన ప్రజలదృష్టి మళ్ళి, అనేక వర్గాలుగా చీలిపోయి, వైషమ్యాలు పెంచుకొనుటకు బాగా దోహదం చేయడమేకాక, రాజకీయలబ్ధి మాత్రం వివిధ రాజకీయ పార్టీలు అమితంగా పొందుతూ జయప్రదంగా జనవంచన చేయగల్గుతున్నాయి. కాగా దీనివలన దేశయువత ఎంత నిర్వీర్యం అగుచున్నదో, ఎంత సంకుచిత దృష్టికి 'బలి' అవుతున్నదో ఎవరూ పట్టించుకోడంలేదు

విపరీతమయిన ఈ బుజ్జగింపు ధోరణి ఎంతవరకూ పోయిందంటే ఉద్యోగాలలో రిజర్వేషన్లు చేయబడిన పోస్టులకు తగిన అభ్యర్థులు అట్టి అర్హతగల కులములలో లభించకపోయినట్లైతే ఆ పోస్టులను ఖాళీగానే ఉంచే పద్ధతి అమలులోకి వచ్చింది! ఇందుకు చక్కని ఉదాహరణ గత లోక్‌సభ ఎన్నికలముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని శాఖలలోను ఈ విధంగా ఖాళీగా పడిఉన్న ఉద్యోగాలకు ప్రత్యేక ప్రకటనల ద్వారా దరఖాస్తులు కోరడమే, అయినా కూడా వారు ప్రకటించిన ఖాళీలకు కనీసం ఇరవైఅయిదు శాతం అభ్యర్థులు కూడా లభించలేదనేది తెలియవచ్చింది

అసలు మన రాజ్యాంగ నిర్మాతలు ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించమన్నారా? ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్లు కల్పించమన్నారా? ఏమిటి దీని కథాకమామిషు ఇదిహూడా ఆలోచించదగ్గదే

కొన్ని వర్గాల ప్రజ దశాబ్దాలుగా అణచివేతకుగురై దుర్భర దారిద్ర్యాన్ని, నిరక్షరాస్యతను, అవమానాలను అనుభవిస్తూ వచ్చేరనేది కాదనలేము వారికి కావలసినదేమిటి, అట్టి వర్గాల ప్రజలు తగిన విద్యపొంది జీవితంలో పురోభివృద్ధి సాధించుటకు అవకాశం కల్పించడమనేదే ఈ రిజర్వేషన్ల ముఖ్య ఆశయం కాని నేడు జరుగుతున్నదేమిటి అట్టి వర్గాల వారికి చదువు సంధ్యల కొరకు ధన, వస్తురూపేణా సహాయం చేయడమేకాక, వారికి ఉద్యోగాలలో తక్కువ మెరిట్‌తో అవకాశం కల్పించడం, అట్టి వ్యక్తులు పై మెట్టు ఎక్కేవరకూ అడుగడుగునా రిజర్వేషను మెట్లువేసి పైకి నెట్టుకుంటూ పోవడం దీనితోనే నిజానికి వారిని, మిగిలిన వర్గాలనూ నిర్వీర్యులుగా చేస్తున్నారు సమాన విద్యార్హతలు కలిగి రెండు వేర్వేరు వర్గాల యువతలో మోతాదును మించిన ఈ విచక్షణ చూపడం వలన పరస్పర ద్వేషాగ్ని రగులుటయేకాక యువతలోని ప్రతిభాపాటవాలను నీరుగార్చి, ముందు ముందు అసమర్థతయే రాజ్యమేలగల పరిస్థితికి దారి తీస్తోంది.

మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ 42 సంవత్సరాల కాలంలో జరిగినదేమిటి? లోగడ కొన్ని దశాబ్దాలు కొన్ని వర్గాలు అణచివేతకు గురయ్యాయి కనుక, ఇప్పుడు మిగిలిన వర్గాలను అణచివేసి వారి ప్రతిభకు సమాధికట్టి, ప్రతిభా పాటవాలకు మంగళహారతి ఇచ్చి, నిర్వీర్య సమాజాన్ని తయారు చేయడమే ఇప్పుడు కొన్ని రిజర్వేషన్లకు అనర్హమైన వర్గాలవారు దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తూ ఉద్యోగాలు దొరకని పరిస్థితిలో బ్రతుకుభారాన్ని లాగుతున్నారనే సత్యాన్ని ఇప్పటికైనా మన ప్రభుత్వాలు అవగాహన చేసుకొని ఈ రిజర్వేషన్ల పద్ధతిని తగుమోతాదులో మాత్రమే అమలు జరిపితే అది శ్రేయోదాయకం

తగు విద్యార్హతల కొరకు కొన్ని వర్గాలకు అవకాశం కల్పించి, ధనం, సాదన సంపత్తి సహాయం చేయడంలో తప్పులేదు. కాని ఆ తరువాత కూడా మిగతా వారిని అణగద్రొక్కి ఇంకొకరిని పైకి త్రోయడం అర్థంలేనిపని గతంలో అణగద్రొక్క బడినవారికి సహాయం చేస్తూ ప్రస్తుత కాలమాన పరిస్థితులను అవలోకించి ఏ వర్గానికి చెందిన వారైనా విద్యాభ్యాసానికి తగుస్తోమతలేని వారికి చేయూత ఇచ్చినచో ప్రయోజనకర మవుతుంది

దీనివలన కుల, మత ద్వేషాగ్ని తప్పక రూపుమాసి అన్ని వర్గాల ప్రజలు సహజీవనం సాగించగల వాతావరణం ఏర్పడుతుంది

రిజర్వేషన్ల విధానాన్ని ఇప్పటివలెనే కొనసాగిస్తూ పోయినట్లయిన ఈ శతాబ్ది చివరకు మనకు మిగిలేది పరస్పర విద్వేషాలు, నిరాశా నిస్పృహలకు లోనయిన యువత, అసమర్థ అవకాశవాద సమాజమేనన్నది మరువరాదు ఈ విషయమై ప్రభుత్వం శ్రద్ధవేసి ఒక విస్తృత ప్రాతిపదికగల నిపుణుల సంఘాన్ని నియమించి, ఇంతవరకు అమలుచేసిన రిజర్వేషన్ల పద్ధతి ఎంతవరకూ అసలు అర్హతగల వారికి లభించింది, ఎంత దుర్వినియోగం జరిగింది, దొడ్డిదారిన ఎంత మంది స్వార్థపరులు లబ్ధి పొందారు అనే విశ్లేషణ జరిపించాలి, అంతేకాక రిజర్వేషన్లకు అనర్హమైన వారెంతశాతం దుర్భర జీవితాన్ని అనభవిస్తున్నారో కూడా సర్వే చేయించి, ఈ నివేదికపై ఆధారపడి రిజర్వేషన్ల విధానాన్ని తగు విధంగా మార్పు చేయాలి ప్రస్తుత రిజర్వేషన్ల కాలపరిమితి ముగిసిన తరువాత, కుల మతాల ప్రాతిపదికకు స్వస్తిచెప్పి, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా అన్ని వర్గాలకు చేయూతనిచ్చే నూతన విధానాన్ని అమలుచేస్తే హర్షణీయంగా ఉంటుంది ఇట్టి నూతన విధాన రూపకల్పనవల్ల రాజకీయ లబ్ధికి లోటుండదు అట్టి లబ్ధియొక్క పరిధి పెరుగుతుందే కాని తరుగదు

—యడవిల్లి సూర్యప్రకాశరావు

వినితీరవలసిన వివాహ విశేషం

పెళ్ళిళ్లు స్వర్గంలో జరుగుతాయని అంటుంటారు ఆ విషయం ఎలా వున్నా, మొహమ్మద్‌కు, సల్మాకు జరిగిన వివాహం మాత్రం ఒక విధంగా స్వర్గంలోనే జరిగినట్టు చెప్పవచ్చు. పదువు చూస్తే ఒక రాజాగారి కూతురు. వరుడు అల్ మక్తూం షేక్ రషీద్ బిన్ సయీద్ కొడుకు ఇక రంగు, రంగుల వైభోగాలకు, విలాసాలకు, అట్టహాసాలకు లోటు ఏముంటుంది చెప్పండి 1981లో దుబాయ్‌లో జరిగిన ఈ వివాహానికి దాదాపు అరవై ఆరుకోట్ల రూపాయలు ఖర్చు అయ్యింది విందులు, వినోదాలతో కనులవిందుగా ఈ వివాహం ఏడు రోజులపాటు జరిగింది. ఈ పెళ్లి కోసం ఏకంగా ఒక స్టేడియంనే నిర్మించేశారు ప్రపంచంలో జరిగిన అత్యంత ఖరీదైన వివాహ మహోత్సవం ఇదేనట.

అర్ధరాత్రి బ్యాంకు

మధ్యాహ్నం ఆదరాబాదరా రెండు మెతుకులు నోట్లో వేసుకువెళ్ళగానే బ్యాంకు కెళ్ళేసారని ఇప్పుడు న్యూఢిల్లీ వాసులెవరూ విందులు తొక్కడంలేదు ఎందుకంటే, మరి అక్కడ "నైట్ షిఫ్టులో ఉన్న 'హాంకాంగ్ బ్యాంకు విధి విధానం లేకుండా 24 గంటలూ ఏకబిగిన పనిచేస్తూనే వుంటుందిక మీద అక్కడ కాతా తెరచి బాంకాధారులు అర్ధరాత్రి, అపరాహ్ణవేళ అవ్లేకండా ఎప్పుడేనా దర్జాగా వెళ్ళి చెక్కు కాష్ చేసుకోవచ్చు. అందుకోసం ఆ బ్యాంకు కస్టమర్లందరికీ ఎలెక్ట్రానిక్ టెల్లర్‌కార్డు లిచ్చారు వీటిపై కోడ్ నంబరు వుంది మోసానికి 'చోప్'లేదు!

ఖరీదైన పాముపిషం

పాము విషాన్ని మందుల తయారీ తదితర వాటిలో వాడతారన్న సంగతి తెలిసిందే. పాము విషాలన్నిటిలోనూ నాగుపాము విషం ఖరీదైనది దీని గ్రాము విషం ఖరీదు రెండు వేల రూపాయలు. విషమే చేదు అనుకొంటే వెల మరింత చేదుగా వుంది.

శ్రీలంక తమిళ సమస్య

పరిష్కారానికి తెలిసిన దృక్పథాలు

శ్రీలంక అధ్యక్షుడు శ్రీ ప్రేమదాస లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్ టి టి ఇ)కి మధ్య ఏర్పడిన రాజకీయ మైత్రి శ్రీలంక నుండి భారత శాంతి పరిరక్షణ దళం ఉపసంహరణకు దారి తీసింది. ఈ మైత్రి, గత దశాబ్దంగా రావణ కాష్ఠంలా మండుతున్న తమిళ సమస్య పరిష్కారానికి దోహదం చేయగలదని కూడా ఆశ గొల్పింది అయితే ఇప్పుడు జరుగుతున్న సంఘటనలు ఆ ఆశను అడియాస చేస్తున్నాయి

1987 జూలై మాసంలో భారత్-శ్రీలంక ఒప్పందం ప్రకారం తమిళ తీవ్రవాదులను నిరాయుధులను చేయడానికై భారత శాంతి పరిరక్షణ దళం శ్రీలంకలో ప్రవేశించింది తమిళ తీవ్రవాద వర్గాలలో బలమైన లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం ఆయుధాలు అప్పగించడానికి నిరాకరించటంతో భారత తమళాలు ఆ వర్గంపై సైనిక చర్యకు ఉపక్రమించాయి మొదట కొంత ప్రతిఘటన ఎదురయినప్పటికీ భారతదళాల ధాటికి తట్టుకోలేక శ్రీలంకలోని ఉత్తర, తూర్పు రాష్ట్రాలలోని పట్టణ ప్రాంతాలను ఖాళీ చేసి వారు సమీప అరణ్యాలకు పారిపోయారు అక్కడి నుండే భారత దళాలపై గెరిల్లా యుద్ధం ప్రారంభించారు భారతదళాలు శ్రీలంకలో ఉన్న తరుణంలోనే "ఈశాన్య రాష్ట్ర మండలికి" జరిగిన ఎన్నికలను లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం బహిష్కరించగా, ఈలం పీపుల్స్ రివల్యూషనరీ లిబరేషన్ ఫ్రంట్ (ఇ పి ఆర్ ఎల్ ఎఫ్) ఆ ఎన్నికలలో పాల్గొని విజయం సాధించి శ్రీ వరదరాజ పెరుమాళ్ ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీనితో లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం తీవ్రవాదులు ఈలం పీపుల్స్ రివల్యూషనరీ లిబరేషన్ ఫ్రంట్‌పై మరింత పగబట్టారు

ఈలోపు శ్రీలంక పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలో మొదటి నుండి భారత-శ్రీలంక ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్న శ్రీ ప్రేమదాస విజయం సాధించి అధ్యక్షుడయ్యారు అలా అధికారంలోకి వచ్చిన శ్రీ ప్రేమదాస లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం నాయకుడు శ్రీ ప్రభాకరన్‌తో సఖ్యత కుదుర్చుకుని "శాంతి సేన" ఉపసంహరణ కోసం భారత్ మీద తీవ్రని ఒత్తిడి తెచ్చారు ఇదే సమయంలో శ్రీలంక దళాలు దక్షిణ ప్రాంతంలో సింహళ జాత్యహంకార ఉద్యమాన్ని, జనతావిముక్తి పెరుమునలను తుడిచి పెట్టడంలో విజయం సాధించాయి

ఇంచుమించు ఈ సమయంలోనే భారతదేశంలో జరిగిన ఎన్నికలలో నేషనల్ ఫ్రంట్ అధికారంలోకి వచ్చింది పొరుగు దేశాలతో సంబంధాలను మెరుగుపర్చుకునే విధానంలో భాగంగా శ్రీలంక నుండి భారత్ దళాలను గత మార్చిలో ఉపసంహరించింది. ఇందుకు పాకిస్తాన్ సరిహద్దులలో ఏర్పడిన ఉద్రిక్తత కూడా దోహదం చేసింది భారత దళాల ఉపసంహరణ అనంతరం శ్రీలంకలో తమిళ ప్రాంతాలైన ఉత్తర, తూర్పు ప్రాంతాలను లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం మరొక పునరాక్రమించింది లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం నుండి ప్రాణాలు రక్షించుకొనుటకు ఇతర తమిళ పోరాట వర్గాలు నిరాయుధులుగా భారత్‌కు శరణార్థులై తరలివచ్చారు ఈశాన్య రాష్ట్రమండలి ముఖ్యమంత్రి శ్రీ వరదరాజపెరుమాళ్ సైతం ఎల్.టి.టి.ఇ నుండి ప్రాణరక్షణ కోసం గుర్తు తెలియని దేశానికి పలాయనం చిత్తగించక తప్పలేదు

భారతదళాల ఉపసంహరణ కోసం ప్రేమదాస ప్రభుత్వానికి, తమిళ పులులకు (ఎల్ టి టి ఇ) మధ్య ఏర్పడిన రాజకీయ మైత్రి మూణ్ణాళ్ల ముచ్చటే అయింది తమిళ పులులతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రేమదాస ప్రభుత్వం వరదరాజ పెరుమాళ్ నాయకత్వంలోని ఈశాన్య రాష్ట్రమండలి ప్రభుత్వాన్ని రద్దు చేయకపోవడం, ఈశాన్య రాష్ట్రమండలికి అధికారం బదిలీకి సంబంధించిన రాజ్యాంగ సవరణను జాప్యం చేయడం, తమిళ ప్రాంతాలైన ఉత్తర, తూర్పు ప్రాంతాలలో శ్రీలంక సైన్యాలను ప్రవేశపెట్టడం తమిళ పులులకు (ఎల్ టి టి ఇ) ఆగ్రహం కలిగించింది ఫలితంగా ఇరువర్గాల మధ్య జూన్ 10వ తేదీ నుండి తిరిగి పోరాటం ప్రారంభమైంది ఫలితంగా రెండు లక్షల మంది తమిళ ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వివిధ శరణార్థి శిబిరాలలో తలదాచుకుంటున్నారు. కొంతమంది తమిళనాడుకు శరణార్థులుగా బయలుదేరినట్లు వార్తలు వస్తున్నాయి ప్రస్తుతం తమిళ పులులకూ, శ్రీలంక సైన్యాలకి మధ్య జరుగుతున్న పోరాటంలో 1000 మందికి పైగా తమిళ పులులు (ఎల్ టి టి ఇ) మరణించినట్లు తెలుస్తోంది తమిళ పులుల ఆధీనంలోని ప్రాంతాలను విముక్తి చేయుటకు శ్రీలంక సైన్యాలు వియత్నాం యుద్ధంలో అమెరికా ఉపయోగించిన అతి దారుణమైన నాపాం రసాయన బాంబులను సైతం ప్రయోగిస్తున్నట్లు తెలుస్తోంది

మద్రాసులో ఇటీవల నాటకీయంగా జరిగిన మారణకాండలో ఈలం పీపుల్స్ రివల్యూషనరీ లిబరేషన్ ఫ్రంట్ (ఇ.పి ఆర్ ఎల్.ఎఫ్) కి చెందిన పద్నాలుగు మంది దారుణంగా వధించబడ్డారు వీరిలో ఆ ఫ్రంట్ సెక్రటరీ జనరల్ కె పద్మనాభ, ఈశాన్య రాష్ట్రమండలి ఆర్థిక మంత్రి కూడా ఉన్నారు ఈ హత్యాకాండతో శ్రీలంక తమిళ వర్గాల పోరాటం మరోసారి భారత భూభాగంపైకి విస్తరించినట్లయింది ఈ హత్యాకాండకు ఒడిగట్టింది తమిళ పులులే (ఎల్ టి టి.ఇ.) అనడంలో సందేహం లేదు. మొదటి నుండి డి.ఎం కె. నేత, తమిళనాడు ముఖ్యమంత్రి అయిన కరుణానిధి తమిళ పులుల (ఎల్.టి.టి.ఇ.) పట్ల అవలంబించిన పక్షపాత వైఖరే మద్రాసులో జరిగిన హత్యాకాండకు కారణం గత రెండు నెలలుగా తమిళనాడులో తమిళ పులుల శిక్షణా కేంద్రాలపై వస్తున్న వార్తలను ముఖ్యమంత్రి, పోలీస్ డైరెక్టర్ జనరల్ ఖండిస్తున్నప్పటికీ, వారి ఖండనలు నిజం కావని మద్రాసు హత్యాకాండ రుజువు చేసింది గత లోక్‌సభ ఎన్నికలలో ఎ.ఐ.ఎ.డి.ఎం కె. -కాంగ్రెస్ కూటమి చేతిలో ఖంగుతిన్న ముఖ్యమంత్రి కరుణానిధి, తమిళ పులుల సహాయంతో స్వతంత్ర ద్రవిడస్తాన్ ఉద్యమాన్ని పునః ప్రారంభించి తమిళనాడులో అడుగంటుతున్న తన ప్రతిష్ఠను పెంపొందించుకోవాలని చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే తమిళ పులుల వద్ద రెండు వందల మంది ద్రవిడ కజగం కార్యకర్తలు శిక్షణ పొందినట్లు తెలుస్తోంది ఇదే సంస్థ తమిళనాడులో వివిధ ద్రావిడ రాజకీయ పార్టీలకు చక్కాని వంటిది. మొదటి నుండి శ్రీలంక తమిళ తీవ్రవాదులు తమిళనాడులో స్థావరాలు ఏర్పరచుకున్నారు

వీరికి అవసరమైన సైనిక శిక్షణను, ఆయుధాలను భారత గూఢచారి సంస్థలు అందించాయి అప్పటిలో కేంద్రంలోని అధికార పార్టీ తమిళనాడులో తన రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఆ విధంగా వ్యవహరించింది

ప్రస్తుతం శ్రీలంక భద్రతా దళాలకు-తమిళ పులులకు మధ్య జరుగుతున్న పోరాటంలో తమిళులు మత ప్రాతిపదికపై రెండు వర్గాలుగా చీలారు. శ్రీలంక పాకిస్తాన్‌వే సైనిక సహాయం అర్థించినట్లు వార్తలు వస్తున్నాయి. ఇదే నిజమయితే అది భారత భద్రతా వ్యవస్థపై అతి తీవ్రమైన ప్రభావం చూపడం తథ్యం ఈ విషయాలన్నిటిని దృష్టిలో ఉంచుకునే శ్రీలంకలో తమిళ సమస్య పరిష్కారానికి భారత ప్రభుత్వం కృషి చేయాలి. ఇప్పటికే "ఓలో" నాయకుడు శబరత్నం, "తుల్ఫ్" నాయకుడు అమృతలింగం ఇ పి ఆర్ ఎల్ ఎఫ్. నాయకుడు శ్రీ పద్మనాభ తదితరులను హత్య చేయడం ద్వారా ప్రజాస్వామ్యంలో తమకెంత నమ్మకముందో తమిళ పులులు వెల్లడించారు 1987లో భారత-శ్రీలంక ఒప్పందానికి కట్టుబడి ఉండగలమని ప్రకటించి ఏ విధంగా వ్యవహరించిందీ కూడా మనకు తెలుసు కరుణానిధి, తమిళ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వ్యవహరించడం అవసరం అందులో కరుణానిధి విఫలమైతే రాష్ట్ర వ్యవహారంలో కేంద్రం జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలి. శ్రీలంక ప్రతిపాదించిన మైత్రి-సహకార ఒప్పందంపై వెంటనే చర్చలు ప్రారంభించదలి అప్పుడే ఇరుదేశాల మధ్య చారిత్రకంగాను, సాంస్కృతికంగాను ఉన్న మైత్రి సుస్థిరమౌతుంది

-ఎస్. శ్రీనివాసరావు

మంచిమాట

భూతముల ఉదయ క్షయములను గుర్తెరిగిన మనుజు నివి
సంతోష సౌఖ్యములు. వానికవియే అమృతము.

- ధమ్మపదము

హృద్రోగ చికిత్సలో 'గ్రయిండర్'

రోగాలతో చనిపోతున్న వారి సంఖ్యలో దాదాపు సగభాగం వరకు గుండెజబ్బుల వల్ల మరణిస్తున్నారని వైద్యశాస్త్ర వేత్తలు వెల్లడిస్తున్నారు. ముఖ్యంగా ఈ రోగ నివారణకోసం వినియోగించే చికిత్సగా 'ఓపెన్ హార్ట్ సర్జరీ'నే ఎక్కువగా వినిపిస్తుంది. కానీ ప్రస్తుతం దానితో అవసరం లేకుండా అమెరికా వైద్యులు కొత్త ప్రక్రియను కనుగొన్నారు. అమెరికాలోని మరణాలకు ప్రధాన కారణంగా ఉన్న గుండెజబ్బుల (కరోనరీ హార్ట్ డిసీజ్) పై పోరాటంలో వారు అత్యాధునిక అయుధాలతో రెండురకాల ప్రక్రియలను కనుగొన్నారు

మనిషి దేహంలోని సూక్ష్మమైన రక్తనాళంలో అవరోధం ఏర్పడినప్పుడు 'గ్రయిండర్' అనే పరికరాన్ని ఉపయోగించి రోగాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనగలుగు తున్నారు. అవరోధం ఏర్పడిన రక్తనాళంలోకి 'గ్రయిండర్' అనే సూక్ష్మాతి సూక్ష్మమైన ఈ డ్రిల్లింగ్ పరికరాన్ని ప్రవేశపెడతారు. ఇది నిమిషానికి లక్ష 20 వేల సార్లు తన చుట్టూ తాను తిరుగుతూ ఆ రక్తనాళంలో ముందుకు దూసుకు వెళ్ళి దానిలో ఏర్పడిన అవరోధాన్ని తొలిగించి వేస్తుంది. అలాగే రక్తనాళం లోపల దాని గోడలమీద ఏర్పడిన క్రొవ్వుపొరలను ఒక బ్లేడ్ కాంతి పుంజం కరిగించివేసి రక్తనాళంలోపల పూడుకుపోయిన ప్రవాహ మార్గాన్ని తిరిగి వినాలం చేస్తుంది.

హృద్రోగ చికిత్సలో 'ఓపెన్ హార్ట్ సర్జరీ'తో పనిలేకుండా అమెరికాలో ఉపయోగిస్తున్న 'బెలూన్ ఏంజియోప్లాస్టీ' ప్రక్రియకన్

గాయని నిర్మల ప్రతిభ

గుంటూరు, జులై 4 (నవవార్త) గుంటూరుకు చెందిన ప్రముఖ గాయని శ్రీమతి కొల్లూరు నిర్మల రేపటి 1న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో హరికృష్ణ కల్చరల్ అసోసియేషన్ నిర్వహించిన పాటల పోటీల్లో ప్రథమ బహుమతి సంపాదించింది.

చిలకలూరిపేట కళానిలయం ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి పాటల పోటీలలో ప్రథమ బహుమతితో పాటు గానకోకిల అవార్డు సంపాదించింది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, అటవీశాఖ

మండల అటవీశాఖాధికారివారి కార్యాలయము,
లాగింగు మండలము, కొయ్యలగూడెం
లేఖ సంఖ్య 429/90/ఇ3, తేది. 19-6-90

వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది కలప మరియు వెదురు కొనుగోలుదారులందరికి తెలియచేయునది ఏమనగా లాగింగు డివిజను, కొయ్యలగూడెం వారి ఆధీనములో ఉన్న ప్రభుత్వ కలప మరియు వెదురు అడితి, కొయ్యలగూడెంనందు ఈ దిగువ చూపిన తేదీలలో ఉదయము 10-00 గంటలకు లాగింగు డివిజను, కొయ్యలగూడెం శ్రీ మండల అటవీశాఖాధికారి వారిచేగాని వారి అనుమతి పొందిన మరి ఏ అధికారిచేగాని వెదురు మరియు కలప బహిరంగముగా వేలము చేయబడునని తెలియచేయడమైనది వేలము తాలూకు వివరములు తెలుసుకోగోరువారు శ్రీ మండలఅటవీశాఖాధికారి, లాగింగు డివిజను, కొయ్యలగూడెంవారి కార్యాలయము మండిగాని, అటవీ క్షేత్రాధికారి, ప్రభుత్వ కలప మరియు వెదురు అడితి, కొయ్యలగూడెంవారి నుండి కాని కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును

వేలమునకు పెట్టబడు సుమారు వెదురు మరియు కలప

వేలం తేది	సమయం	వేలమునకు పెట్టబడు సుమారు పరిమాణం వెదురు	కలప	వేలము స్థలము
26.7.90	ఉదయం	25,000నం	100ఘ.మీ	ప్రభుత్వకలప
26 8.90	10-00	10,000నం	50ఘ మీ	మరియు
26.9.90	గంటలకు	5,000నం	50ఘ.మీ	వెదురు అడితి,
26.10 90		5,000నం	50ఘ.మీ	కొయ్యలగూడెం

వేలమునకు పెట్టబడు సరియగు పరిమాణము వేలమునకు ముందుగా తెలియచేయబడును. కలప అమ్మకమునకు ఏదైన ఉన్ని ఎడల అది కూడా వేలమునకు పెట్టబడును.

(సం.) x x x x x x x x x x x
మండల అటవీశాఖాధికారి,
లాగింగు మండలము, కొయ్యలగూడెం

Telugu Samacharam R O No 219/Advt-I/C2/90, dt 2-7-90

దక్షిణమధ్యరైల్వే

డివిజనల్ ఆఫీసు, కమర్షియల్ బ్రాంచి
విజయవాడ
No.B/C/592/AP/7/90, dt 30-6-1990

డెలివరి తీసుకొనని క్లెయిమ్ చేయబడని, ఎవరికి సంబంధము లేకుండా విజయవాడ స్టేషన్ (తారాపేట) లాస్ట్ ప్రాపర్టి ఆఫీసు వద్ద నిల్వయున్న ఈ దిగువ కన్‌సైన్‌మెంట్లను భారత రాష్ట్రపతి తరపున బహిరంగ వేలంలో 27-7-90 ఉ. 10-00 గంటలకు వేలం వేయబడును

వేలమునకు వుంచిన వస్తువుల జాబితా నోటీసు బోర్డులో ప్రదర్శింపబడినవి

వేలమునకు గల షరతులలో ఆసక్తికరమైనవి కొన్ని.

1. యంత్రముల విడిభాగములు, జనరల్ గూడ్స్ మరియు డెలివరి తీసుకొనని వాగన్ లోడ్ కన్‌సైన్‌మెంట్సు } లాస్ట్ ప్రాపర్టి ఆఫీసు విజయవాడ 27-7-90
2. 508బస్తాలు పాడయిన సుపలఎరువులు గుంటూరు 28-7-90
2. వివరములను స్టేషన్ సూపరింటెండెంట్ మరియు గూడ్స్ సూపర్‌వైజర్ నుండి పొందవచ్చును
3. ఆక్షన్ బిడ్స్‌తోపాటు డివిజనల్ క్యాషియర్ (పే) దమ రైల్వే, విజయవాడ వారి పేర్న క్రాసు చేసిన డ్రాఫ్టు జతపర్చిన సీల్డు కవర్లలో కూడా (పరోక్షంగా) అందుకొనబడును ఆక్షన్ బిడ్స్‌గల కవర్లను సీనియర్ డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ-520 001 వారికి పై స్టేషన్‌లో వేలం జరుగుతేదికి రెండు రోజులు ముందుగా మధ్యాహ్నం 2 గంటలలోగా అందునట్లు పంపవలెను కవరుపై "ఆక్షన్ బిడ్స్" అనిస్పష్టమరియు లాటు నెంబరును వ్రాయవలెను.

ఐటం నెం 2కు సంబంధించి యీ దిగువ తెలిపిన పార్టీలు వేలము పాటలో పాల్గొనవచ్చును.

ఫెర్టిలైజర్లు మిక్చరు లేదా ఫెర్టిలైజర్ల స్పెషల్ మిక్చరు తయారిదారులు లేదా రీవర్కి సంస్థలు, ప్రభుత్వ యూనివర్సిటీలు లేదా యిలువంటి బాడీలు

4. లాటు వారి వద్దతిప్పి "యథాతథ" స్థితిలో వేలము నిర్వహించబడును కాలపరిమితి, నాణ్యత, బరువు, వివరము మరియు వరుసల గూర్చి ఎలువంటి హామీ ఇవ్వబడదు.
5. పాటదారులు 21 సం వయస్సు పైబడి ఉండాలి వారు రు 1000లు డిపాజిట్టు చెల్లించవలెను పాట సొమ్మును ఉ 9-00 గం నుండి ఉ 10-00 గంటల వరకు మాత్రమే అంగీకరించబడును పాటదారులు పాటలో పాల్గొనుటకు ముందుగా ధరావత్తు సొమ్ము క్రింద 1000లు (వెయ్యి రూపాయలు మాత్రం) చెల్లించవలెను విజయం లభించిన పాటదారులకు ఈ సొమ్ము వేలము పూర్తయిన పిదప తిరిగి ఇవ్వబడును విజయము లభించిన పాటదారుడు చెల్లించిన సొమ్మును వేలం పూర్తయిన వెంటనే చెల్లించాలి లేని ఎడల పాటదారుడు చెల్లించిన సొమ్ము రైల్వే భుక్తపరుచుకొని తిరిగి వేలం నిర్వహించబడుతుంది
6. అమ్మకము వివరములలో పొందుపరచిన ఐటములు బరువు, కొలతలు, సంఖ్య మొదలైనవి దామాషాగా ఇవ్వబడినవి ప్రతియొక్క లాటు మొత్తము పరిమాణమును పాట మొత్తమును పూర్తిగా చెల్లించి డెలివరి తీసుకొనవలెను
7. వేలమునకు చూపబడిన వస్తువుల సరి లయిన వివరణలు లేదా పరిమాణము వాటి నాణ్యత విషయంలో అడ్మినిస్ట్రేషన్‌కు ఎలువంటి బాధ్యతలేదు మరియు ఏ కారణము చూపకుండా వేలము నుండి ఏ వస్తువునైననూ మినహాయించుటకు లేదా వేలం వేసిన ఐటమును వేలం చేయకుండా ఆపుచేయుటకు గల హక్కులు రైల్వే అడ్మినిస్ట్రేషన్‌కు ఉంటుంది అమ్మకము నుండి ఒకటిగాని లేక అన్నింటిని మినహాయించుటకు లేదా వేలము రద్దు చేయుటకు ఏ కారణము చూపనవసరం లేకుండా అడ్మినిస్ట్రేషన్ హక్కును రిజర్వు చేసుకొనియున్నది
8. వేలం నిర్వహించు ఇన్‌ఛార్జి అధికారికే పాట అంగీకరించు అధికారం ఉంటుంది వారి నిర్ణయమే తుది నిర్ణయం మరియు పాటదారులు అట్టి నిర్ణయమునకు చట్టరీత్యా బద్ధులై వుండవలెను
9. విజయము లభించిన పాటదారుడు పాట మొత్తంను వెనువెంటనే చెల్లించి సామాగ్రిని వెంటనే తీసుకొని వెళ్ళవలెను లేని యెడల లట్టి కన్‌సైన్‌మెంట్లపై ఆయా స్టేషన్‌లకు అన్వయించు వార్వేజి ఛార్జీలు విధించి వసూలు చేయబడును
10. ఆఫరును అంగీకరించిన దరిమిలా ఉంచబడిన సామాగ్రికి అన్ని విధములుగా కొనుగోలుదారునిదే బాధ్యత అయి ఉంటుంది వాటిని తొలగించే వరకు వాటి భద్రత విషయంలోగాని, రక్షణ కల్పించే విషయంలోగాని రైల్వేకు ఎంతమాత్రం బాధ్యత ఉండదు
11. సామగ్రిని పై స్టేషన్ల వద్ద వేలం తేదికి 5 రోజులు ముందుగా ఉ 9-00 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు, మ. 2-00 గంటల నుండి సా. 5-00 గంటలవరకు తనిఖీ చేసుకొనుటకు లభించును

డివిజనల్ రైల్వే మేనేజర్
(కమర్షియల్) విజయవాడ.

ప్రభుత్వ చర్యలకు బలౌతున్న విద్యార్థులు

ఒంగోలు, జూలై 4 (నవవార్త) రాష్ట్ర ప్రభుత్వ చర్యవల్ల ప్రకాశంజిల్లాలోని విద్యార్థులు పలురకాల ఇబ్బందులకు గురౌతున్నారని ప్రకాశంజిల్లా ప్రజాపరిషత్ వైస్‌చైర్మన్ శ్రీ గుత్తా వెంకటసుబ్బయ్య తెలిపారు

ప్రకాశంజిల్లాలో ఖాళీగావున్న 250 మంది టీచర్లు, 35మంది బి.ఇ.డి టీచర్లు, 34మంది అటెండర్లు, 12మంది వాచ్‌మెన్‌లు, 10మంది పి.ఇ.టి, హిందీ, డ్రాయింగ్, డ్రాఫ్ట్, ఉర్దూ పోస్టులను భర్తీ చేయటానికి తగిన ఏర్పాట్లు చేశాయన్నారు కాని, 10రోజుల క్రితం వున్న ఉద్యోగాలు భర్తీ చేయరాదని రాష్ట్ర ప్రభుత్వం ఆజ్ఞ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని శ్రీ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఇది అప్రజాస్వామ్య చర్య అని, కక్షసాధింపుగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు బోధనా సిబ్బంది లేని కారణంగా విద్యా ప్రమాణాలు సన్నగిల్లే ప్రమాదం వుందని ఆయన అన్నారు.

తుఫానువల్ల పంచాయితీరాజ్ శాఖకు రు 5కోట్లు నష్టం సంభవించితే కంటితుడుపు చర్యగా 15లక్షలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయటం శోచనీయమని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రు 90కోట్లు నిధులు ఏమి చేసినట్లు అని ఆయన ప్రశ్నించారు

పేదలకు పట్టాలుఇవ్వాలి

నెల్లూరు, జూలై 4 (నవవార్త) . నెల్లూరు జిల్లాలోని ఎ ఎస్ పేట మండల పరిధిలో గల గుంపర్లపాడు గ్రామంలో పేద ప్రజలు కనీస సౌకర్యాలకు కూడా నోచుకోక ఎన్నో ఇక్కట్లకు గురిఅవుతున్నారని రాష్ట్ర రైతు కూలీ పేదల సంఘం సహాయ కార్యదర్శి శ్రీ జె. కిషోర్‌బాబు తెలిపారు గ్రామ ప్రజల పరిస్థితి అధికారుల దృష్టికి తీసుకొనిపోవాలన్న ఉద్దేశంతో ఎ ఎస్ పేట మండల కేంద్రంలో ఒక ప్రదర్శన నిర్వహించి, గ్రామంలో ఉన్న పలు సమస్యల్ని మండల రెవెన్యూ అధికారికి వివరించటం జరిగిందన్నారు అయితే పరిస్థితి ఇంతవరకూ లేదని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఆ గ్రామంలో నివేశస్థలాలు అక్రమించుకొన్న హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులకు చెందిన వారికి వెంటనే ప్రభుత్వం ఇళ్ల పట్టాల్ని మంజూరు చేయాలని కోరారు. ఆ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి, నీటి సౌకర్యం కల్పించాలని అధికారుల్ని కోరారు

14 మందికి పి.హెచ్.డిలు

తిరుపతి,జూలై 4 (నవవార్త) శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని జువాలజీ విభాగంలో డి వి ఎల్ ఎన్ ప్రసాద్, రాజేంద్ర ప్రసాద్‌లకు, కెమిస్ట్రీలో వి శివమూర్తికి, తెలుగులో డి మునిరత్నం నాయుడుకి, ఫిలాసఫీలో పి అదినారాయణకి, బాటనీలో జె విజయలక్ష్మికి, ఎకనామిక్స్‌లో బి గోపాలరెడ్డికి, ఉర్దూలో ఎన్ జె బుస్నీసాబేగంకి, ఫిజిక్సులో బి సుబ్బారావుకి, సోషల్ స్టడీస్‌లో సుమతి ఎస్ రావుకి, హిస్టరీలో జి సి శేఖర్‌రెడ్డికి, తమిళంలో ఎస్ రమణికి, కామర్సులో వి వి రమణారెడ్డికి, అడల్టుల ఎడ్యుకేషన్‌లో ఎం వెంకటలక్ష్మిరెడ్డికి, వివిధ అంశాలపై పరిశోధనలు జరిపి థ్యాసిలు సమర్పించిన 14మందికి పి హెచ్ డి డిగ్రీలని అందజేశామని వీసీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ శ్రీ దయానంద గుప్తా తెలిపారు

తాత్కాలికఉద్యోగుల్ని పర్మినెంట్ చేయాలి

తిరుమల, జూలై 4 (నవవార్త) తిరుమల తిరుపతి దేవస్థానం వాటర్, ఎలక్ట్రికల్ స్టాఫ్ అండ్ వర్కర్ల సంఘం తొలి సమావేశం జరిగింది సమావేశంకు శ్రీ వి వి రామచంద్ర అధ్యక్షత వహించారు తాత్కాలిక ప్రాతిపదికపై వాలాకాలం నుంచి పనిచేస్తున్నవారిని పర్మినెంట్ చేయకపోవటం గురించి సమావేశం దేవస్థానం పాలక వర్గానికి నిరసన తెలిపింది వాటర్ అండ్ ఎలక్ట్రికల్ శాఖల్లోనే కాకుండా ఈ విధంగా అన్నింటిలోను ఉందని, ఈ విధానానికి పాలకులు చరమగీతం పాడాలని సమావేశం డిమాండ్ చేసింది. ఉద్యోగులంతా సమైక్యంగా ఉంటే ఈ సమస్యలను సులభంగా ఎదుర్కొనగలమని నాయకులు పేర్కొన్నారు శ్రీ కె వి రమణ, శ్రీ వంగరాజు, శ్రీ ఎం రాధాకృష్ణ, శ్రీ ఎ వెంకటరమణ మొదలైనవారు మాట్లాడారు

తుపానుబాధితులకుసాయం

తిరుమలలోని న్యూ సెంట్రల్ క్యాంటీన్ అధినేత తుపానుబాధితుల సహాయార్థం రు. 5 వేలు విరాళంగా ఇచ్చారు రు 5 వేల చెక్కును జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.

నవవార్త ప్రైవేట్ లిమిటెడ్

స్ట్రింగర్లు కావలెను

నెల్లూరు జిల్లాలోని ఈ దిగువ మండల కేంద్రాల్లో "నవవార్త" సంస్థలో స్ట్రింగర్లుగా వార్తలు సేకరించి పంపడానికి ఆసక్తిగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరుతున్నాము. కనీస అర్హతగా ఇంటర్ మీడియట్ చదివి వుండవలెను. పూర్వ అనుభవం వున్న వారికి ప్రాధాన్యత కల్పించబడును. తగిన పారితోషికం ఇవ్వబడును.

1. కావలి 5. నాయుడుపేట 9. ఆత్మకూరు
2. అల్లూరు 6. సూళ్ళూరుపేట 10. సంగం
3. బోగోలు 7. వింజమూరు 11. బుచ్చిరెడ్డిపాళెం
4. కోవూరు 8. ఉదయగిరి 12. ఇందుకూరుపేట

మీ పూర్తి వివరాలు తెలియజేస్తూ వారం రోజుల్లో దరఖాస్తులు పంపండి.

అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్)
ఆంధ్రపత్రిక,
గాంధీనగరం, విజయవాడ.

గ్రామపంచాయితీకార్యాలయం, జంపని

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం. 133/90, తేది 30-6-90

గుంటూరు జిల్లా, పేమూరు మండలం, జంపని గ్రామ పంచాయితీ కార్యాలయమునకు 1990 - 91 సంవత్సరమునకు ఈ దిగువ నుదహరించిన వివరముల దాఖాలా సామానులు మరియు రోడ్ల పనులు నిర్వహించుటకు ది 13-7-1990 మధ్యాహ్నం 2-00 గంటల వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద కార్యనిర్వహణాధికారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3-00 గంటలకు పాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ఇతర వివరములు పంచాయితీ కార్యాలయం పనివేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును

వ నెం	వివరము	చెల్లించవలసిన డిపాజిట్	టెండరు షెడ్యూలు ఖరీదు
1	1990-91 సంవత్సరమునకు స్టేషనరీ సామానులు సప్లయిచేయుట	200/-	5/-
2	1990-91 సంవత్సరమునకు సబ్లిక్ హెల్త్ సామానులు సప్లయిచేయుట	200/-	5/-
3	1990-91 సంవత్సరమునకు 4నెం మరియు 6నెం పంపుల విడిభాగములు సప్లయిచేయుట	200/-	5/-
4	1990-91 సంవత్సరమునకు ఈ పంచాయితీ రబ్బిష్ కార్టు లాగుటకు (డైవర్‌తో సహా) సప్లయి చేయుట	200/-	5/-
5	ఈ పంచాయితీ ఏరియాలోని 4 మెటల్ రోడ్లు మరియు 2 గ్రావెల్ రోడ్లు వెరసి 6 రోడ్లు (రు 79,000) అంచనాల విలువగలవి నిర్వహించుట	1975/-	5/-

మాచిక .- 1) అయిటం నెం 1 నుండి 3 వరకు సప్లయిచేయుటకు సేల్సుటాక్స్ చెల్లించు ఫరములవారు మాత్రమే పాల్గొనవలయును

2) అయిటం నెం 5 లోని రోడ్ల పనులు చేయుటకు పంచాయితీ రిజిస్టర్డ్ కంట్రాక్టర్లు మాత్రమే అర్హులు

(సం.) యం. భాస్కరరావు,
కార్యనిర్వహణాధికారి

తిరుమలలో బ్రహ్మోత్సవాలకు భారీ ఏర్పాట్లు

తిరుమల, జూలై 4 (నవవార్త) : శ్రీ వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలను వచ్చే సెప్టెంబరు 22 నుండి 30 వరకు భారీయెత్తున నిర్వహించాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి తెలిపారు

2 వేలమంది పూజలు చేయడానికి వీలుగా స్థానిక పాత బస్టాండ్ వద్ద పెద్ద షెడ్లు నిర్మిస్తామని తెలిపారు

తిరుమలలో మాంసం కాల్చివేత

తిరుమల,జూలై 4 (నవవార్త) స్థానిక జి ఎన్ సి గేటువద్ద సెక్యూరిటీ వాళ్ళు ఒక ప్రయాణీకుని సంచిని తనిఖీ చేయగా అందులో 30కే జి ల మాంసం వున్నట్లు కనుగొన్నారు ఈ మాంసాన్ని వైద్యాధికారి కాల్చివేశారు టూ టౌన్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు

సహకారసంఘాధ్యక్షుల పదవుల రద్దు

ఒంగోలు, జూలై 4 [నవవార్త] రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్డినెన్స్ కారణంగా సహకార సంఘాల అధ్యక్ష పదవులు రద్దు అయ్యాయి వారి స్థానాలలో ప్రభుత్వాధికారులు నియమింపబడ్డారు. ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ దామెంచెర్ల ఆంజనేయులు బాధ్యతలను జిల్లా కలెక్టర్ శ్రీ అబ్బన్న చేపట్టారు అదే విధంగా పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బెజవాడ శరబయ్య బాధ్యతలను రెవిన్యూ అధికారి చేపట్టారు

అంతరించుతున్నజంతువులు

ఉదయగిరి, జూలై 4 [నవవార్త] ఉదయగిరి ఫారెస్టు రేంజి పరిధిలో గల అడవులలో నివశించే జంతువులు మాంసం, చర్మం కోసం వేటాడి చంపడం వల్ల వాటి ఉనికికే ప్రమాదం వాటిల్లుతోంది. రోజు రోజుకు అంతరిస్తున్న అడవుల వల్ల వాటి నివాసానికి ప్రమాదకరం కావడంతో ఇతర ప్రాంతాలకితరలిపోతున్నాయి ఈ విధమైన పరిస్థితి ఇలాగే కొనసాగితే వన్య ప్రాణుల ఆచూకీ కూడా లభ్యం కాని పరిస్థితి ఏర్పడుతుంది

నెల్లూరు, కడప సరిహద్దు అడవులలో జింకలు, దుప్పులు, అడవికోళ్ళు, కుందేళ్లు, నెమళ్ళు ఎక్కువగా నివసిస్తున్నాయి వీటితోపాటు అడవి పందులు, చిరుతపులులు, ఎలుగబంట్లు వంటి క్రూర మృగాలు కూడా నివశిస్తున్నాయి అయితే వీటి రక్షణ కోసం అధికారులు ఎలాంటి చర్యలు గైకొనకపోవడంతో ఇవి అంతరించుకుపోయే ప్రమాదం ఏర్పడుతోంది. ఈ ప్రాంతంలోని వేటగాళ్ళు జంతువులను వేటాడి వాటిని చంపి సొమ్ము చేసుకుంటున్నారు ఈ విషయంలో సంబంధిత అధికారులు చర్యలు చేపట్టకపోతే వున్న రెండు మూడు జంతువులు కూడా వుండకపోవచ్చునని ప్రజలు భావిస్తున్నారు

'ఎర'కు చిరుతల బలి

ఇటీవల కాలంలో అనేక చిరుతపులులు మరణించినట్లు తెలుస్తోంది. వీటి మరణానికి పశువులు కాసుకొనే వారు కారణమని తెలుస్తోంది మేకలను, గొర్రెలను, ఆవులను చిరుతల బారి నుండి రక్షించుకొనేందుకు వారు 'ఎర'ను ఉపయోగిస్తున్నారు తుపాకితో వేటాడడం ప్రమాదకరమైన పద్ధతి కనుక, చనిపోయిన జంతు కళేబరాన్ని 'ఎర'గా ఎన్నుకొని వాటికి విషం పెట్టి ప్రాణాలు తీస్తున్నారు. చనిపోయిన జంతువుల చర్మాన్ని అధికధరకు అమ్ముకుంటున్నారు. ఇటీవల ఒక చిరుత విషపూరితమైన ఆవు కళేబరాన్ని తినడం వల్ల మరణించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఆవును చంపిన పులి మృత కళేబరాన్ని భక్షించేందుకు తప్పక వస్తుందని వసిగట్టి, ఎవరో ముందుగా ఆవు కళేబరంలో పిరంజి ద్వారా విషం ఎక్కించి వుండవచ్చునని పలువురు భావిస్తున్నారు ఇలా చనిపోయిన చిరుతల గోళ్ళను, దంతాలను కోసుకుపోతున్నారు అత్యంత విలువైన చర్మాన్ని తీసుకుపోవలసి వుండగా, గతంలో జరిగిన సంఘటన వల్ల ఈ సాహసానికి ఒడిగట్టలేకపోతున్నారని రేంజి ఆఫీసరు ఆర్ సత్యనారాయణ అన్నారు

ఇప్పటికైనా వన్యమృగాల రక్షణకు సంబంధిత అధికారులు చర్యలు గైకొని వేటాడే వారిని శిక్షించాలని, అలాగే అడవుల విస్తరణకు దోహదపడి ప్రకృతిని పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు సంబంధిత అధికారులు వీటి గురించి పట్టించుకోకపోతే అడవులలో ఒక ప్రాణి కూడా మిగలదని ప్రజలు అంటున్నారు

8న పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షలు

నెల్లూరు, జూలై 4 (నవవార్త) . పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ పరీక్షలు ఈనెల 8వ తేది ఉదయం 10-30 గంటలనుండి మధ్యాహ్నం 12-30 గంటలలోపు నెల్లూరులో నిర్వహిస్తున్నట్లు రీజినల్ కో-ఆర్డినేటివ్ మరియు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు ప్రవేశపరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు హాల్ టిక్కెట్లు పంపడం జరిగిందని ఇందులో 2 వేల 500 మంది విద్యార్థులు కాగా, 450 మంది విద్యార్థినులు అని ఆయన తెలిపారు విద్యార్థినులకు ఈ ప్రవేశపరీక్షలు స్థానిక దొడ్ల కౌసల్యాదేవి ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటుచేసినట్లు ఆయన వెల్లడించారు.

ప్రగతి పథంలో సెట్విన్ సంస్థ

తిరుపతి, జూలై 4 (నవవార్త): అలిపిరి రోడ్డు సమీపంలో వున్న సెట్విన్ సంస్థ 1984లో స్థాపించబడిందని అనేక మంది పేదల జీవన భృతికి భారీఎత్తున, ఆర్థిక సహాయము కార్యక్రమాల క్రింద 1990-91 బడ్జెట్ మార్జిన్ మనీ క్రింద 50 లక్షలు, ట్రెయినింగ్ ప్రోగ్రాం క్రింద రు 11 లక్షలు కేటాయించడం జరిగిందని, చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ టి ఎన్ కుమారస్వామి తెలిపారు

హరిజనులకు బార్‌బర్స్ ట్రెనింగ్ ఇస్తున్నామని, శ్రీకాళహస్తి కలంకారి, మాధవమాలలోని అనేక దైవస్వరూపాలను కొయ్యతో చేయుచున్న కళాకారులను ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు స్వయం ఉపాధి పరిశ్రమలను స్థాపించే వారికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ మన రాష్ట్రంలో వున్న పారశాలలు ప్రశాంతి వాతావరణంలో తోటల్లో నెలకొల్పబడం జరిగింది

పట్టణ ప్రాంతాలపట్ల మక్కువ చూపే అధ్యాపకుల కన్నా అంకితభావం కలిగిన యువకులను అధ్యాపకులుగా నియమించాలని నవోదయ పారశాలల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుచున్నారు (వి)

విగ్రహాల చోరీ

ఒంగోలు,జూలై 4 (నవవార్త) ప్రకాశం జిల్లా కరవది గ్రామంలోని శివాలయంలోని పరమశివుని విగ్రహం, గంగాదేవి విగ్రహాన్ని దుండగులు అపహరించుకుపోయినట్లు 14వ శతాబ్దానికి చెందిన ఈ విగ్రహాలు పంచలోహ విగ్రహాలని ఇవి సుమారు 3లక్షల విలువచేస్తాయని గ్రామస్తులు తెలిపారు ఒంగోలు తాలూకా పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు

గీతకార్మికుల ప్రదర్శన జయప్రదం చేయండి

వైరా, జూలై 4 (నవవార్త) శిస్తులు, పన్నులు మాఫీకై ఈనెల 5వ తేదీన జరిగే గీత కార్మికుల ప్రదర్శన జయప్రదం చేయండని మధిర డివిజన్ గీత కార్మికసంఘం అధ్యక్షుడు శ్రీ చేబ్రోలు కృష్ణమూర్తి కోరారు.

రుణాల మాఫీపై హర్షం

అద్దంకి, జూలై 4 (నవవార్త) : చేనేత కార్మికులకు కూడా రు 10వేలలోపు రుణాలు రద్దుచేస్తున్నట్లు కేంద్ర మంత్రి శ్రీ శరద్‌యాదవ్ ప్రకటించటం పట్ల మార్టూరు దేశం శాసనసభ్యుడు శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకొన్న సంఘటన, ఎన్నో వున్నాయని, అలాంటి వారికి ఈ రుణాల రద్దు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు

అగ్నిప్రమాదంలో 15 లక్షల నష్టం

వెంకటగిరి, జూలై 4 (నవవార్త) అన్న సముద్రం పేట మండలంలోని పందిపేట గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో 46 గృహాలు దగ్ధమయ్యాయి 50 పుల్ల పరి, ఎనిమిది క్వింటాళ్ల మిరపకాయలు బూడిదైపోయాయి మొత్తం రు 15 లక్షల నష్టం కలిగింది అగ్నిమాపక దళం రావడం ఆలస్యం కావడంతో మంటలను ఆర్పలేకపోయారు

ఐ.టి.డి.ఎలో అవినీతి

మణుగూరు, జూలై 4 (నవవార్త) ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడిన గిరిజన జీవన పరిస్థితిని మెరుగుపరిచేందుకు గిరిజన ప్రాంతాలలో ప్రత్యేక విభాగంగా పనిచేస్తున్న సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో అవినీతి పేరుకుపోయి, అధికారులు, కాంట్రాక్టర్లు లక్షలకు లక్షలు దోచుకు తింటున్నారని బూర్గంపహాడ్ మాజీ శాసన సభ్యులు శ్రీ చందా లింగయ్య ఆరోపించారు

ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికోసం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థను నెలకొల్పి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయగా, ఆ సంస్థకు చెందిన కొందరు అధికారులు ప్రభుత్వ లక్ష్యాన్ని తమ స్వార్థానికి వినియోగించుకొన్నారని ఆయన అన్నారు

86-88 సంవత్సరంలో ఐ టి డి. ఎ చేపట్టిన చిన్నకుంటలు, చెక్ డామ్‌లు, బోర్‌వెల్స్ వంటి పనులు పూర్తికాకుండానే అందుకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు జరిగాయని ఆయన తెలిపారు

ఈ అక్రమ చెల్లింపులు సుమారు రు 20 లక్షలు వరకు వుంటుందని ఈ అవినీతి కుంభకోణంలో పాల్గంచ గిరిజనాభివృద్ధి సంస్థకు చెందిన అసిస్టెంటు ఇంజనీరు శ్రీ ఎ కనకాంబరరావుకు పాత్ర వుందని శ్రీ చందా లింగయ్య ఆరోపించారు

ఈ విషయంపై ఉన్నతస్థాయి అధికారులతో విచారణ జరిపించి దోషులను శిక్షించాలని శ్రీ చందా లింగయ్య విజ్ఞప్తిచేశారు

సంక్షోభం నుండి బయట పడని ప్రకాశంజిల్లా 'దేశం'

ఒంగోలు, జూలై 4 (నవవార్త) రాష్ట్రంలో గత 7 సంవత్సరాలుగా అధికార పార్టీగా వుండి, పాలన సాగించిన తెలుగుదేశం పార్టీ పరిస్థితి, రాష్ట్ర స్థాయిలో ఎలావున్నా- ప్రకాశం జిల్లాలో మాత్రం నేటికీ ఒక కొలిక్కి రాలేదనే అభిప్రాయం తెలుగుదేశం పార్టీ అభిమానుల్లో అధికంగా వుంది

గత శాసనసభ ఎన్నికల వరకు తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లాలో రెండు ప్రధాన అంతర్గత వర్గాలు ఉండేవి వారికి సారధ్యం వహించిన ముఖ్య నాయకులైన ఇరువురు శాసన సభ్యుల మధ్య అభిప్రాయ భేదాలు తొలగిపోయాయన్న వాస్తవం పత్రికా ప్రకటనలకే పరిమితమైంది తెలుగుదేశం పార్టీలోని రెండు పెద్ద గ్రూపులకు నాయకత్వం వహించిన వర్యూరు శాసనసభ్యుడు, మాజీ ముఖ్యమంత్రి పెద్దల్లుడు డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేకతను నిలుపుకొని ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచి సౌమ్యుడేగా పేరుపొందారు డాక్టర్ దగ్గుబాటికి, ప్రధాన ప్రత్యర్థిగా పరోక్షంగా పలువురి మద్దతు పొందిన మార్టూరు శాసనసభ్యుడు శ్రీ కరణం బలరామకృష్ణమూర్తికి, మధ్య తల ఎత్తిన అభిప్రాయ భేదాలు నాయకత్వ నడవడికలు ఏ మేరకు ప్రస్తుతం వున్నవనేది, జిల్లాలోని దేశంపార్టీ వర్గాలలో, అనుక్షణం తలెత్తుతున్న చర్చనీయాంశం

ఇక జిల్లాలో పార్టీ నాయకత్వ బాధ్యతల స్వీకరణకు సంబంధించి, నిన్న, మొన్నటివరకు వెలువడిన అభిప్రాయాలను, వాస్తవస్థితి గతులను పొంతన లేదన్న విమర్శలూ లేకపోలేదు దేశం జిల్లా బాధ్యతను స్వీకరించే అవకాశం తనకు లేదని, ఈ పదవికి శ్రీ బలరాం సరియగు వ్యక్తి అని డాక్టర్ దగ్గుబాటి అభిప్రాయపడటం, అందుకు శ్రీ బలరాం మిన్నకుండటం తన అర్హాంశికారాన్

బి.జె.పి. తప్పుకున్నా ఫ్రంటు ప్రభుత్వంలో చేరేదిలేదు

భరత్‌పూర్, జులై 4: నేషనల్ ఫ్రంటు ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ తన మద్దతును ఉపసంహరించుకున్నప్పటికీ కేంద్రంలో ఫ్రంటు ప్రభుత్వంలో కాంగ్రెస్ (ఐ) చేరబోదని ఆ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకుడు అయిన శ్రీ రాజీవ్‌గాంధీ చెప్పారు.

మథుర-భరత్ పూర్ స్టేషన్ల మధ్య బొంబాయి వెళ్లే మెయిల్ రెండవ వరగతి బోగీలో మంగళవారంనాడు శ్రీ రాజీవ్‌గాంధీ విలేఖరులతో మాట్లాడుతూ ఏమయినప్పటికీ తమ పార్టీ నేషనల్ ఫ్రంటు ప్రభుత్వానికి సమన్వయ ప్రాతిపదికగా తోడ్పాటు కొనసాగినుందని ఆయన అన్నారు. వి.పి. -సింగ్ ప్రతిపాదించిన జాతీయ ప్రభుత్వ భావన గురించి మాట్లాడుతూ అన్ని రంగాలలో తన వైఫల్యాలను ఒప్పుకోవడమే అది అని, ఎన్నికయిన ఒక ప్రధాన మంత్రి ఆ విధంగా ఒప్పుకొనడం ఇదే ప్రథమమని ఆయన అన్నారు. ప్రభుత్వం నామినేట్‌చేసిన జమ్ము-కాశ్మీర్, పంజాబ్ గవర్నర్లను వెనక్కి పిలిపించిన ఇటీవల పరిణామాల బట్టి ఈ సంగతి రుజువయ్యిందని ఆయన అన్నారు

శ్రీలంకలో పరిణామాల వల్ల ఇక్కడ ప్రభావం దృష్ట్యా, అస్సాం పరిస్థితికి జాతీయ ప్రభుత్వ అంశాన్ని ప్రతిపాదించడం తప్ప ప్రధాని శ్రీ వి.పి. సింగ్‌కు వేరే ప్రత్యామ్నాయం లేదని ఆ పరిస్థితులు చేతులు దాటి పోయాయని శ్రీ రాజీవ్‌గాంధీ అన్నారు. 1984లో తాను ప్రధానమంత్రి పదవి చేపట్టినప్పుడు ఢిల్లీ, పంజాబ్, అస్సాం, డార్జిలింగ్, త్రిపుర, మిజోరంలు ప్రజ్వరిల్లుతున్నాయని, తను పదవి చేపట్టిన ఆరు నెలలలోనే ఈ ప్రాంతాల్లో సాధారణ పరిస్థితి తీసుకురావటం జరిగిందని ఆయన చెప్పారు.

1989 డిసెంబరులో శ్రీ వి.పి. సింగ్ ప్రధానమంత్రి పదవి చేపట్టినప్పుడు పంజాబ్ మినహా దేశమంతా మామూలు పరిస్థితిలో ఉన్నదన్నారు అన్ని రంగాలలో శ్రీ సింగ్ సమస్యలు సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు.

ప్రజాతాంత్రిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణ హెగ్డే రాజీనామాను ఆమోదించకూడదన్న ప్రభుత్వ నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ తీవ్రమైన ఆరోపణలున్న వ్యక్తిని అధికారంలో ఉంచటం శ్రీ వి.పి. సింగ్ విలువల ప్రాతిపదిక రాజకీయాలలో ఒక భాగమేమో అని శ్రీ రాజీవ్ వ్యంగ్యంగా అన్నారు

యు.పి. ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్ యాదవ్ ఇంగ్లీషు పై నిషేధం గురించి ప్రస్తావిస్తూ, యు.పి. యువకులు దానివల్ల స్వల్పకాలిక ప్రయోజనాలు పొందవచ్చు కానీ, దీర్ఘకాలంలో అటువంటి ప్రతిపాదన వ్యతిరేక ప్రభావాన్ని కలుగచేస్తుందన్నారు



హనుమాన్‌జంక్షన్‌లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు జరిపిన కేంద్ర మాజీమంత్రి, కిసాన్ నాయకులు శ్రీ రాజేష్ పైలెట్, ఎందరు యం.పి. శ్రీ కావూరి సాంబశివరావు, మాజీమంత్రి యం.ఎల్.ఏ. శ్రీ పాలడుగు వెంకట్రావు, బాపులపాడు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ అవిరినేని లక్ష్మీనారాయణరావు (చాటు), జంక్షన్ మండల కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.వి.కే. సుబ్బారావు (గిరి), జంక్షన్ సర్పంచి శ్రీ దుట్టా రామచంద్రరావు, కో-ఆపరేటివ్ అధ్యక్షులు శ్రీ చింతా శేషగిరిరావులను ఈ చిత్రంలో చూడవచ్చు

బీడికార్మికులసంక్షేమానికి శ్రద్ధవహించాలి:పాశ్వాన్

న్యూఢిల్లీ, జులై 4: : బీడీ కార్మికుల సంక్షేమ నిధి చట్టం అమలు విషయంపై అధికమైన శ్రద్ధను చూపించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర కార్మిక, సంక్షేమ శాఖల మంత్రి శ్రీరాం విలాస్‌పాశ్వాన్ మంగళవారం కోరారు

బీడీ కార్మికుల సంక్షేమము, సంరక్షణకు సంబంధించిన ప్రస్తుతం ఉన్న చట్టాల ప్రభావాన్ని గురించి సమీక్షించడానికి ఏర్పాటయిన సమావేశంలో ఆయన ప్రసంగించారు ఈ సమావేశంలో కార్మిక శాఖ కార్యదర్శులు, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల ప్రయోజనాలను పరిరక్షించడానికి వారి సంక్షేమాన్ని ప్రథమంగా దృష్టిలో ఉంచుకోవాలని ఆయన అన్నారు.

ఈ సంక్షేమా నిధి విద్యా, గృహ సౌకర్యం, కుటుంబ సంక్షేమం మొదలయినటువంటి విషయాలలో బీడీ కార్మికులకు, వారి కుటుంబాలకు ఉపయోగపడాలని ఆయన చెప్పారు ఇప్పటికే బీడీ, సిగరెట్ కార్మికుల ఉద్యోగ నిబంధనల సవరణ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు

ఈ బిల్లువల్ల గోడౌన్, వేర్ హౌస్‌లలో పనిచేసే కార్మికులకు కూడా ప్రయోజనం కలుగుతుందని శ్రీ పాశ్వాన్ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్రలుమాత్రమే బీడీ కార్మికులకు గృహ నిర్మాణ పథకాలకు అవసరమైన శ్రద్ధ చూపించాయని, తక్కిన రాష్ట్రాలు అంత శ్రద్ధ తీసుకోవడం లేదన్న విషయాన్ని శ్రీ పాశ్వాన్ తిరస్కరించారు

ఈ విషయంలో రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కార్మిక శాఖ కార్యదర్శి ఉత్తరాలు వ్రాశారని అయితే ఈ విషయంపై ఎటువంటి ప్రోత్సాహజనకమైన వర్తమానమూ అందలేదని శ్రీ పాశ్వాన్ తెలిపారు

కోలాశంకర్ హత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 4

నల్గొండ జిల్లా పైలా వానుదేవరావు వర్గానికి చెందిన నాయకుడు కోలా శంకర్‌ను పీపుల్స్‌వార్ గ్రూప్‌కు చెందిన తీవ్రవాదులు సోమవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఆలేరు పట్టణంలో హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.

మనూరు ఎనిమిది మంది తీవ్రవాదులు గొడ్డళ్లతో శంకర్‌పైదాడి చేసి అతిదారుణంగా హత్య చేశారని పోలీసులు తెలిపారు.

తీవ్రంగా గాయాలు తగలడంతో శంకర్ అక్కడికక్కడే మరణించాడని పోలీసులు తెలిపారు ఇదిలా వుండగా ఆలేరు ప్రాంతంలో గత రెండు నంవత్సరాలుగా పీపుల్స్‌వార్, పైలా వర్గాల మధ్య జరుగుతున్న ఘర్షణల్లో మరణించిన వారిలో హతుడు శంకర్ అయిదవ వాడుగా ఇంతకు ముందు 1988 అక్టోబరు 2న, పి. అంజయ్య (రాడికల్) 1989 జనవరి 5న కట్టా నరసింహారెడ్డి (పైలా)ల హత్యలు జరిగాయి. దూదల వెంకయ్య హత్య తర్వాత మళ్లీ పైలా వర్గానికి చెందిన శంకర్ హత్య కావడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో వనే భయంతో ప్రజలు వున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

హెగ్డే వ్యాఖ్యలపై బీరేంద్ర నిరసన

న్యూఢిల్లీ, జులై 4. కులదీప్‌సింగ్ కమిషన్‌పై ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ శ్రీ రామకృష్ణ హెగ్డే చేసిన వ్యాఖ్యాం పట్ల జనతాదళ్ పార్లమెంటు సభ్యుడు శ్రీ రావు బీరేంద్ర సింగ్ తన తీవ్ర నిరసనను తెలియజేశారు

అంతేకాకుండా ఉన్నతస్థాయి న్యాయ వ్యవస్థ గౌరవాన్ని కాపాడడానికి, ఉన్నత పదవులలో ఉన్న అధికారుల గౌరవాన్ని పెంపొందించడానికి ఒక ప్రవర్తనా నియమావళిని కూడా రూపొందించాలని ఆయన ప్రధాన శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్‌ని కోరారు

అయితే కర్నాటకలోని భూకుంభకోణాలకు సంబంధించిన ఆరోపణలపై విచారించబడిన కులదీప్‌సింగ్ కమిషన్ నిజాయితీ, నిష్పక్షపాత రాహిత్యంపై అనుమానాలు ఉన్నప్పుడు శ్రీ హెగ్డే ఎందుకని ఈ కమిషన్‌ని బహిష్కరించలేదని ఆయన ఆశ్చర్యపోయారు

చీలికదిశగా రష్యా కమ్యూనిస్టుపార్టీ

మాస్కో, జులై 4 . సోవియట్ అధ్యక్షుడు శ్రీ మైఖేల్ గోర్బచేవ్ ప్రవేశపెట్టిన సంస్కరణలపై ఇక్కడ జరుగుతున్న ప్రధానమైన సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 28వ కాంగ్రెస్‌లో పిడివాదులు, అభ్యుదయవాదులు ఘర్షణకు దిగడంతో మంగళవారంనాడు సోవియట్ కమ్యూనిస్టు పార్టీలో చీలిక అనివార్యంగా కనిపిస్తున్నది

సంస్కరణలపై పిడివాదులతో రాజీపడటాన్ని సోమవారంనాడు శ్రీ గోర్బచేవ్ తిరస్కరించిన తరువాత మితవాదులలో ఉగ్రనేలాట పైకి ఆ మహాసభలో కానవచ్చింది. శ్రీ యగోర్ లిగాచేవ్ నాయకత్వంలోని పిడివాదులు శ్రీ గోర్బచేవ్ సంస్కరణలమీద ప్రత్యేకించి ఫ్యాక్టరీలు, భూమి పై పేటు సరంచేసే చర్య పట్ల తీవ్రమైన విమర్శలు గుప్పించారు. తనను మితవాదిగా పేర్కొనడాన్ని శ్రీ లిగచేవ్ తిరస్కరించారు సంస్కరణలు నిరంతరం, క్రమంగా అమలు జరపడానికి తాను అనుకూలమని ఆయన అన్నారు.

సోవియట్ మాతన విదేశాంగ విధాన విమర్శకులను విదేశాంగ మంత్రి శ్రీ ఎడ్వర్డ్ షెవర్డ్‌నాడ్జె త్రోసివుచ్చుతూ ఆమ్నెస్టీలో మన పైనికులు పోరాడిన నాటికన్నా ఇప్పుడు సోవియట్ సరిహద్దులు భద్రంగా ఉన్నాయన్నారు. తూర్పు యూరప్‌లో సోవియట్ దౌత్యం విపలమయ్యిందన్న ఒక విమర్శపై ఆయన మాట్లాడుతూ సోషలిస్టు దేశాలలో వస్తున్న మార్పులను అడ్డుకొనడం ఎన్నడూ సోవియట్ లక్ష్యం కాదని ఆయన చెప్పారు.

తూర్పు యూరప్‌లో మార్పుల గురించి సోవియట్ దౌత్యవేత్తలు ముందే ఊహించారని, కానీ ఈ దేశాల్లో నిరంకుశత్వం, కమాండు వ్యవస్థలను పూర్తిగా తొలగించాలనేది మన ఉద్దేశ్యమని, సగం సగం చేసే మార్పులు విషాదంతో ఫలితాల నిస్తాయని శ్రీ షెవర్డ్‌నాడ్జె వివరించారు

పిడివాదాన్ని, మూసపోత సిద్ధాంతాలను ఖండిస్తూ పెరిస్త్రోయికాను తాను సమర్థించానని, ఇంకా సమర్థిస్తానని, పెరిస్త్రోయికా సమాజ పునర్నిర్మాణానికి ఉద్దేశించబడిందని, పూర్తి ప్రజాస్వామీకీకరణకు ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు

ఈ శతాబ్దంలోని చివరి చతుర్థ భాగంలోని పరిణామాలలో రెండు విరుద్ధ వ్యవస్థలమధ్య పోరాటం ఎంతో కాలం జరగలేదని, అందువల్ల వర్గం, గ్రూపు లేదా ఇతర ప్రయోజనాలపై ఉమ్మడి మానవ విలువల ప్రాధాన్యతా భావనను తాను అమలు జరుపుతున్నానని శ్రీ షెవర్డ్‌నాడ్జె వివరించారు.

అనియత విద్యాశిక్షణ శిబిరం ముగింపు

నిడదవోలు, జులై 4 (నవవార్త): గత 2 మాసములనుండి నిడదవోలులో శిక్షణ గరవుచున్న అనియత విద్యాశిక్షణ శిబిరపు ముగింపు సమావేశము ప్రాజక్టు అధికారి శ్రీ యస్ వి యస్. మూర్తి అధ్యక్షతను జరిగింది వివిధ ప్రాంతాల నూపద్రేజర్లు శ్రీయుతులు వి శ్రీనివాసరావు, వి జగదీశ్వరరావులు, తమ సలహాలిచ్చారు శ్రీ సాంబశివరావు, మోహనరావు ప్రకాశం, రమణమూర్తి ప్రసంగించారు

మినీలారీ వర్కర్ల యూనియన్

నిడదవోలు, జులై 4 (నవవార్త): స్థానిక మినీలారీ వర్కర్ల యూనియన్ నూతన కార్యవర్గ యెన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా శ్రీ మాఫే జానీ, వుపాధ్యక్షులుగా యస్.వి. సత్యనారాయణ, కార్యదర్శి నాగబాబు, సహాయ కార్యదర్శిగా అచ్చన్న, కోశాధికారిగా యం.డి యాసిన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శ్రీయుతులు సీను, బ్రహ్మం, మూరిబాబు, కృష్ణ, చిట్టిబాబులు కార్యవర్గ సభ్యులు

ఎ.పి.కార్బయిడ్,రాయలసీమ పేపర్ మిల్లులను తెరవాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 4 రాష్ట్రంలో మూతబడిన పరిశ్రమలలో ఎ.పి. కార్బయిడ్‌ను, రాయలసీమ పేపర్‌మిల్లులను ప్రభుత్వం వెంటనే తెరిపించాలని సి.ఐ.టి.యు రాష్ట్ర మండలి డిమాండ్ చేసింది.

ఈ రెండు మిల్లులను ప్రభుత్వం వెంటనే తెరిపించకపోతే ఈనెల 30వ తేదీన సచివాలయం ముందు పికెటింగ్ నిర్వహించాలని సి.ఐ.టి.యు రాష్ట్ర మండలి నిర్ణయించింది

సి.ఐ.టి.యు. రాష్ట్ర మండలి జూన్ 29 నుంచి జూలై ఒకటి వరకు జరిపిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను, చేసిన తీర్మానాలను ఈ మండలి అధ్యక్షుడు శ్రీ వర్సా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీ నండూరి ప్రసాదరావు ప్రభృతులు ఈ రోజు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి, ఉద్యోగకల్పనకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేస్తున్నదని, ఇందుకోసం ప్రవాస భారతీయుల పెట్టుబడులు సేకరించేందుకు అధికార బృందాలతో సహా ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు వెళ్ళినట్లు ప్రకటించారని కానీ రాష్ట్రంలో మూతబడిన పరిశ్రమలను తెరిపించడానికి ప్రయత్నం చేయలేదని సి.ఐ.టి.యు రాష్ట్ర మండలి విమర్శించింది.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు దాటినప్పటికీ, ఇంత వరకు ఇతర రంగాలలో లాగా కార్మిక రంగానికి ఒక విధానం ఏర్పడలేదని కార్మికశాఖ చేపట్టినప్పటినుంచి మూతబడిన పరిశ్రమలను తెరుస్తామని కార్మిక మంత్రి ప్రకటనలు చేసి, ఇప్పుడు ఆ విషయం ప్రస్తావించటం లేదని సి.ఐ.టి.యు పేర్కొన్నది

కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం మే 31న పార్లమెంటులో ప్రవేశపెట్టిన పారిశ్రామిక విధాన ప్రకటన గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిరిగానే వుందని ఇది స్వతంత్ర భారత దేశ పారిశ్రామికాభివృద్ధికి ప్రమాదకరంగా ఉన్నదని మండలి హెచ్చరించింది

ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన పారిశ్రామిక విధానం విదేశీ స్వదేశీ గుత్త పెట్టుబడుల పెరుగుదలకు, దోపిడీకి అవకాశం ఇచ్చిందని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ప్రకటించిన పారిశ్రామిక విధానంలో కూడా ఈ లోపాలే వున్నాయని సి.ఐ.టి.యు రాష్ట్ర మండలి పేర్కొన్నది

అస్సాం ప్రభుత్వానికి ఎ.బి.ఎస్.యు. హెచ్చరిక

న్యూఢిల్లీ, జులై 4: ఆగస్టు 3వ తేదీన జరుగనున్న త్రైపాక్షిక సమావేశంలో బోడోలకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటుచేసే విషయంలో ప్రభుత్వం దృఢమైన ప్రతిపాదనకు రావటంలో విఫలమైతే బోడో ప్రజల కార్యాచరణ సంఘటితో కలిసి అఖిల బోడో విద్యార్థి సంఘం (ఎ.బి.ఎస్.యు) ప్రజా ఉద్యమాన్ని తిరిగి కొనసాగించగలదని ఆ సంఘం అధ్యక్షుడు శ్రీ సన్సుమా ఖుంగుర్ బ్విస్ ముతియరి మంగళవారంనాడు పేర్కొన్నారు నేడిక్కడ ఆయన పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బోడోలకు ప్రత్యేక రాష్ట్రం కావాలనే విషయంలో రెండు సంస్థలు దృఢమైన నిశ్చయంతోనే వున్నాయన్నారు

బ్రహ్మపుత్ర ఒడ్డున దక్షిణప్రాంతంలో స్వయంప్రతిపత్తిగల రెండు జిల్లా సమితులు ఏర్పాటు చేయాలని కూడా వారు కోరుతున్నారు. అస్సాం ప్రభుత్వం గిరిజనులను అణచివేసే విధానాలను కొనసాగిస్తూనే ఉన్నదని ఆయన ఆరోపించారు గిరిజనుల రక్షణను ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేయటం అవసరమన్నారు సోమవారం జరిగిన త్రైపాక్షిక సమావేశంలో ఈ విషయం లేవనెత్తినట్లు ఆయన వివరించారు

బోడోల సమస్యల పరిష్కారంలో ప్రధాని శ్రీ వి. పి సింగ్, హోమ్‌మంత్రి శ్రీ ముఫ్తీ మహమ్మద్ సయీద్, కార్మిక మంత్రి శ్రీ పశ్వాన్ చూపుతున్న వైఖరిని ఆయన ప్రశంసించారు అయితే రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఆయన విమర్శించారు

కాశ్మీర్‌లో ఆర్గురువధ

జమ్ము, జులై 4 : ఉగ్రవాదులు కాశ్మీర్ లోయలో 6గురు వ్యక్తులను చంపి, ముగ్గురిని గాయపరిచి, మరో నలుగురిని అపహరించుకుపోయారు. అయితే దక్షక దళంవారు 6గురు ఉగ్రవాదులను గతరాత్రి నిర్బంధంలోకి తీసుకున్నారు.

శ్రీనగర్ నగరంలో ఆలీకాదక ప్రాంతంలో ఒక మహిళను ఆమె నివాసంలో ఉగ్రవాదులు కాల్చి చంపారు.

ఆర్.ఎం.ఎస్. తరలింపుపై వివిధ సంస్థల వినతి

నిడదవోలు, జులై 4 (నవవార్త). విశాఖ రేంజి పోస్టల్ వున్నతాధికారి శ్రీ నటరాజ్ (పి.యం జి) జూన్ 30న యిక్కడకు వచ్చిన సందర్భంగా వివిధ సంస్థల ప్రతినిధులు, పలువురు పురప్రముఖులు ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనను కలిసి–స్థానిక ఆర్.యం ఝస్ తరలింపువద్దని సహేతుకంగా కోరారు

ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రజాప్రభుత్వం ప్రజల అవసరాలకు అదనపు సౌకర్యాలు కలుగచేయవలసి వుండగా వున్నదానిని తీసివేయ్యడం ప్రజాస్వామ్యకాదని, యిందువల్ల వుత్తరాలు ఆలస్యమౌతాయని, ఒక ప్రక్క రేట్లు విపరీతంగా పెంచుతూ ప్రజలకిబ్బంది కలిగించడం మంచిదికాదని చెప్పారు

ఎమినిటీస్ అధ్యక్షులు శ్రీ సి.కె.బి దేవర మాట్లాడుతూ విజయవాడనుండి నిడదవోలుకు గుడివాడ, ఏలూరు 2 మార్గాలు పటములో చూపి ఆర్డికంగా ఏలూరు మార్పు ప్రభుత్వానికి నష్టమని, ప్రజలకు సకాలంలో వుత్తరాలు బట్వాడాకాక అసౌకర్యమని అందుచే యీ మార్పును విరమించుకోవలసిన దిగా కోరారు లైన్సు మాజీ అధ్యక్షులు శ్రీమడివల్లి శ్రీరాంజీ ప్రస్తుత అధ్యక్షులు శ్రీ పి. సత్యనారాయణరాజు, లైన్సుక్లబ్ అధ్యక్షులు శ్రీ పి నారాయణరావు మార్పును తీవ్రంగా వ్యతిరేకించి విరమించమని కోరారు

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనేక మంది సహచరులతో వచ్చి 33 నం.రంల చరిత్రగలిగి సకాలంలో టపాలు చేరవేయుటలో దోహదం జేస్తోన్నదని, లోగడ తాము కేంద్ర ప్రభుత్వానికి వ్రాశామని, అట్టి మార్పులేదని సమాధానం యివ్వరని యిప్పుడు తలపెట్టిన మార్పు వాగ్దాన భంగమని కనుక దానిని రద్దుచేయాలని స్థానిక యం పి శ్రీమతి జమున కేంద్ర మంత్రిని కోరారని చెప్పారు. యింకను చైతన్య సాహితి సమాఖ్య వినియమదార్ల సంఘం యువజన కాంగ్రెస్ పురపాలకులు అదే విజ్ఞప్తులందజేశారు.

పి యం.జి. శ్రీ నటరాజ్ సమాధానంగా జిల్లాకు ఒకే ఒక ఆర్ యం యస్ వుండాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందువల్ల నిడదోలు యేలూరులోవున్న రెండింటిలోనూ నిడదవోలును ఏలూరులో విలీనం చేస్తున్నామని, అక్కడనుండి తెల్లవారేసరికి ఎస్సు, రైళ్లలో జిల్లా అన్ని ప్రదేశాలకు టపాలు పంపువీలవుతుందని, ఆ కారణంగా యేలూరునే యెన్నిక చేసినట్లు చెప్పారు ఆర్ యం యస్ లో ఒక భాగమే అనగా టపాలు దింపుకొనుట మాత్రమే యేలూరని, పంపుట యిక్కడ నుంచే జరుగుతుందని లయినా మీ కోరికలు ప్రభుత్వానికి తెల్పగలమని చెప్పారు యిప్పటికన్న తొందరగా వుత్తరాలు అందగలవని హామీ యిచ్చారు

పక్కాగృహాలు నిర్మించాలి

భీమవరం, జులై 4 (నవవార్త) మే నెలలో సంభవించిన తుఫాను కారణంగా గొల్లవానితిప్పు గ్రామంలో అనేక ఇళ్లు పూర్తిగాను, కొన్ని పాక్షికంగాను దెబ్బతిన్నాయని, అందువల్ల బాధితులకు పక్కాగృహాలు నిర్మించవలసిందిగా, ఎం ఎల్ ఎ శ్రీ సుభాష్ చంద్రబోస్‌కు, శ్రీ రాజేష్ పైలెట్‌కు గ్రామసర్పంచ్ శ్రీ బోకూరి విజయరాజు ఒక వినతి పత్రం సమర్పించారు

ఇళ్ళకాలనీకి శంకుస్థాపన

భీమవరం, జులై 4 (నవవార్త) పాలకోడేరు మండలంలోని కుముదవల్లి గ్రామంలో బలహీనవర్గాల ప్రజలకు శాశ్వత గృహనిర్మాణ పథకానికి శ్రీ రాజేష్‌పైలెట్ శంకుస్థాపన చేశారు.

శ్రీ రాజేష్‌పైలెట్ వెంట భీమవరం ఎం ఎల్ ఎ శ్రీ బోసు, కుముదవల్లి సర్పంచ్ శ్రీ భూపతిరాజు ఆంజనేయురాజు, ఎం డి ఓ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు

ప్రధాని సంతాపం

న్యూఢిల్లీ, జులై 4 అనేక మరణ మృతికి కారణం అయిన మక్కా దురంతం పట్ల ప్రధాని శ్రీ విశ్వనాథ ప్రతాప్ సింగ్ తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు

'హజ్ యాత్ర సందర్భంగా ఈ ప్రమాదం జరగడం నన్ను ఎంతో విచారంలో ముంచివేసిందని' ఆయన ఒక సంతాప సందేశంలో పేర్కొన్నారు ఈ షాక్ నుండి తేరుకోలేనని కూడా ప్రధాని అన్నారు భారత ప్రజల తరపున తన ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతున్నానని శ్రీ సింగ్ అన్నారు

బోఫోర్స్ రికార్డులను హైకోర్టుముందుంచాలి

న్యూఢిల్లీ, జులై 4 ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి శ్రీ పి.కె. జైన్ వద్ద వున్న బోఫోర్స్ కేసు రికార్డులను జులై 10న హైకోర్టులో వుంచాలని ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి కె. బహిరి ఆదేశించారు

ట్రయల్ కోర్టు రికార్డులను తనిఖీ చేయడానికి అనుమతివ్వాలని కోరుతూ బోఫోర్స్ మాజీ ఏజెంట్ శ్రీ విన్ చద్దా పెట్టుకున్న పిటీషన్‌పై జడ్జి ఈ ఆదేశం ఇచ్చారు శ్రీ జైన్ జూన్ 5న, 7న ఇచ్చిన ఆదేశాలను సి.బి.ఐ తనకు వ్యతిరేకంగా జారీ చేసిన వారంట్లను కొట్టి వేయాలని కూడా శ్రీ చద్దా పిటీషన్‌లో కోరారు ఆయన పిటీషన్‌కు అయిదు రోజుల్లో సమాధానం ఇవ్వాలని జస్టిస్ శ్రీ బహిరి సి.బి.ఐ.ను ఆదేశించారు

అమానుల్లాఖాన్ తొలగింపు అమానుల్లా తొలగింపు

ఇస్లామాబాద్, జులై 4 జమ్ము కాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ చైర్మన్ పదవినుండి, ప్రాథమిక సభ్యత్వం నుండి అమానుల్లాఖాన్‌ని తొలగించడం జరిగింది. డాక్టర్ ఫరూఖ్ హైదర్ క్రొత్త అధ్యక్షునిగా నియమితుడయ్యాడు జె.కె. ఎల్ ఎఫ్ కేంద్ర కమిటీ సుదీర్ఘ సమావేశానంతరం ఈ ప్రకటన వెలువడింది.

అమానుల్లాఖాన్ కాశ్మీర్‌లోతాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు మద్దతు తెలిపిన మరో ముగ్గురు కమిటీ సభ్యులకు కూడా కేంద్ర కమిటీ నంజాయిషీ నోటీసులను పంపింది

టెలికమ్యూనికేషన్స్ శాఖ

దేశ నిర్మాణానికి ప్రాథమిక వనరులు సమకూర్చుతోంది.

చిలకలూరిపేట టెలిఫోన్ చందాదారులకు ముఖ్య గమనిక

నిర్వహణ మరియు సాంకేతిక కారణాలుగా, ప్రస్తుతం చిలకలూరిపేటలో అమలునందున్న 3 సంఖ్యలుగల టెలిఫోన్ నెంబర్లకు ముందు "2" చేర్చడం ద్వారా నాలుగు సంఖ్యల నెంబర్లుగా మార్చుచేయడం జరుగుతుంది ఉదాహరణకు '539' టెలిఫోన్ నెంబరు '2539'గా మారుతుంది ఈ మార్పులు తేది. 7-7-1990న 24-00 గంటలకు అనగా 1990 జూలై 7-8 తేదీల మధ్య అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తుంది చిలకలూరిపేటలో యిప్పటికే నాలుగు సంఖ్యలతో పనిచేస్తున్న టెలిఫోన్ నెంబర్లలో మార్పు వుండదు

చిలకలూరిపేట నుంచి ఈ దిగువ టెలిఫోన్ ఎక్స్ఛేంజీలకు డయలింగ్ కోడ్సు కూడా ఈ దిగువ తెలిపిన విధంగా అదే తేది నుంచి మార్పు జరుగుతుంది.

వ నెం	టెలిఫోన్ ఎక్స్ఛేంజి పేరు	ప్రస్తుత డయలింగ్ కోడ్	కొత్త డయలింగ్ కోడ్
1	మార్టూరు	11	81
2	కోమటినేనివారిపాలెం	12	82
3.	ఉప్పలపాడు	13	83
4	యడ్లపాడు	14	84
5.	మురికిపూడి	15	85

టెలికామ్ డిస్ట్రిక్ట్ మేనేజర్,
గుంటూరు-522007

ఎన్.ఆర్.ఐ.లరాయితీలపై పరిశీలన

న్యూఢిల్లీ, జులై 4 · భారతదేశంలోని పారిశ్రామిక రంగంలో ప్రవాస భారతీయులు ప్రవేశించడానికి, పెట్టుబడులు పెట్టడానికి వీలుగా విదేశీ మారక ద్రవ్య చట్టం (ఫెరా) క్రింద కొన్ని సాధారణ మినహాయింపులను మంజూరు చెయ్యడానికి ప్రభుత్వం ప్రతిపాదనలను పరిశీలిస్తున్నది

భారత రిజర్వు బ్యాంకుకి చెందిన ద్రవ్య మార్పిడి విభాగం కంట్రోలర్ శ్రీ ఎ పి సోధాని, ఓవర్‌సీస్ ఎకనామిక్ ఫోరం (ఎ.ఐ ఇ ఎఫ్) సంయుక్త వ్యాపార కమిటీ సమావేశంలో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు

ప్రవాస భారతీయుల వనరులపై మినహాయింపులు ఇవ్వడం జరుగుతుందని, అలాగే వారి డిపాజిట్లపై కూడా మినహాయింపులు ఇవ్వబడతాయని ఆయన అన్నారు ప్రవాసభారతీయులు సంప్రదింపుల సంఘం సహకారంతో రిజర్వు బ్యాంకు మినహాయింపుల విషయాన్ని పరిశీలిస్తోందని, ఇప్పుడిప్పుడే ఆర్థిక మంత్రిత్వశాఖ దృష్టి కూడా దీని పైపు మళ్లిందని శ్రీ సోధాని చెప్పారు ఈ సమావేశానికి అనేకమంది అధికారులు, ఆర్థిక శాస్త్రనిపుణులు, ప్రవాసభారతీయులు హాజరయ్యారు

భారతదేశంలో అత్యంత ప్రధానమైన ఈ విభాగానికి ప్రవాస భారతీయుల పెట్టుబడులను ఆకర్షించడానికి అనేక ఇతర అంశాలను గురించి ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆయన తెలిపారు.

డిపాజిట్ల విషయంలోనూ, దానిపై ఇచ్చే వడ్డీ రేట్ల విషయంలోనూ తగినన్ని మినహాయింపులు ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, వీటితోపాటు మరిన్ని రాయితీలు కూడా కల్పించబడతాయని ఆయన తెలిపారు

అంతేకాకుండా అక్రమంగా డబ్బు రవాణా, బదీలీలవంటి వాటిని నిరోధించడానికి ఈ పథకాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు

రికార్డు స్థాయిలో సింగరేణిబొగ్గు ఉత్పత్తి

హైదరాబాద్, జులై 4 ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో సింగరేణి కాలరీస్ బొగ్గు రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి జరిగింది ఇది గత సంవత్సరం కన్నా 18 శాతం ఎక్కువ వుంది సింగరేణి కాలరీస్ నుండి విద్యుత్కేంద్రాలకు సరఫరా చేసిన బొగ్గు 14 శాతం పెరిగింది అలాగే సిమెంట్ పరిశ్రమలకు సిపిఐ అయిన మొత్తం 67 శాతం గత సంవత్సరం కన్నా పెరిగినట్లు ఒక అధికార ప్రకటనలో తెలిపారు

ఐ.ఎన్.టి.యు.సి.లో చేరిన హోటల్ ఉద్యోగుల సంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 4 ఆంధ్రప్రదేశ్ హోటల్ ఉద్య

దేశం కమిటీలు

1వ పేజీ తరువాయి)

ఎ -అనకాపల్లి-పల్లిసిటీ)

తూర్పుగోదావరిజిల్లా

శ్రీ విద్యాల రామచంద్రరావు (కన్వీనర్-తాళ్లరేవు) సభ్యులు శ్రీయుతులు తోట సుబ్బారావు (జగ్గంపేట), సీతంశెట్టి వెంకటేశ్వరరావు (రంపచోడవరం), కుడిపూడి సత్యాలి (కొత్తపేట), ఎ వి సూర్యనారాయణరాజు (రాజోలు), యన్. మూలారెడ్డి (అనపర్తి), పల్లారి నారాయణమూర్తి (అలమూరు), బండారు సత్యనారాయణమూర్తి (కొత్తపేట), ఎ జె వి బి మహేశ్వరరావు (పెద్దాపురం- పల్లిసిటి)

పశ్చిమగోదావరి జిల్లా

శ్రీ కలిదిండి రామచంద్రరాజు కన్వీనర్, శ్రీ బోళ్ల బలరామయ్య (తణుకు), శ్రీ కె వి రెడ్డినాయుడు (పెనుగొండ), శ్రీ బొమ్మిడి నారాయణరావు (మునిసిపల్ చైర్మన్-భీమవరం), శ్రీ మహమ్మద్ అహమ్మద్ షరీఫ్ (నర్సాపురం), శ్రీ వి కృష్ణమూర్తి (కొవ్వూరు), శ్రీ కె చిట్టెయ్య, శ్రీ ఎం రంగారావు (ఏలూరు - పల్లిసిటీ)

కృష్ణాజిల్లా

శ్రీ అంబటి బ్రాహ్మణయ్య (అవనిగడ్డ - కన్వీనర్), శ్రీ కె పి రెడ్డయ్య (ఉయ్యూరు), శ్రీ సైకం అర్జునరావు (అవనిగడ్డ), శ్రీ వల్లభ నేని బాబూరాజేంద్రప్రసాద్ (ముదినేపల్లి), శ్రీ బొప్పన గంగధరచౌదరి (బందరు), శ్రీ మిర్యాల పూర్ణానందం (తిరువూరు), శ్రీ బి రమేష్‌నాయుడు (బందరు), శ్రీ ప్రతాప్ నైని (నూజివీడు), శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు (విజయవాడ - పల్లిసిటీ)

గుంటూరు జిల్లా

డాక్టర్ కోడెల శివప్రసాదరావు (నర్సరావుపేట - కన్వీనర్), డాక్టర్ ఎం. ఎన్ ఎన్. కోటేశ్వరరావు (మంగళగిరి), శ్రీ బండారు బజాక్ ప్రభాకర్ (గుంటూరు), శ్రీ కిలారు కోటేశ్వరరావు (గుంటూరు), శ్రీ షేక్ నయీద్ సాహెబ్ (గుంటూరు), శ్రీ ఎం బాలకోటిరెడ్డి (దుగ్గిరాల), శ్రీ పెదవీరిరెడ్డి (నర్సరావుపేట), శ్రీ సిహెచ్ రాఘవరావు (ఎం. పి పి పేమూరు), డాక్టర్ రమణారావు (గుంటూరు), శ్రీ ఎన్ తంగవ్వ (తెనాలి), శ్రీ మురళి (కూచినపూడి), శ్రీ సంకురాత్రి రామారావు (గుంటూరు - పల్లిసిటీ).

ప్రకాశం జిల్లా

డాక్టర్ డి వెంకటేశ్వరరావు (పమిచూరు - కన్వీనర్), శ్రీ కె బలరామకృష్ణమూర్తి (మార్టూరు), శ్రీ ముక్కు కాశిరెడ్డి (కనిగిరి), శ్రీ నజ్జి చంద్రమౌళి (చీరాల), శ్రీ ఏనుదాసు (ఎం పి పి), డాక్టర్ ప్రభాకరరావు (ఒంగోలు), శ్రీ జె వెంకటరెడ్డి (మార్కాపురం), శ్రీ బి రంగనాయకులు (ఎం.పి.పి - గిద్దలూరు), శ్రీ నరసింహారావు (సింగరాయకొండ), శ్రీ ఎం లంజయ్య (మార్కాపురం - పల్లిసిటీ)

చిత్తూరు జిల్లా

శ్రీ జి వి శ్రీనాథరెడ్డి (చిత్తూరు - కన్వీనర్), శ్రీ ఎ ఎం రాధాకృష్ణ (నగరి), సిహెచ్ రామచంద్రారెడ్డి (వాజల్పాడు), శ్రీ కె శ్రీనివాసులు (ఎం పి పి శాంతిపురం - కుప్పం), శ్రీ ఎస్ శ్రీహైదర్ (మునిసిపల్ చైర్మన్ - పుంగనూరు), శ్రీ మురుగయ్య (పుత్తూరు), శ్రీ ఆనంద్ (మదనపల్లి), శ్రీ రాజశేఖరరెడ్డి (తిరుపతి), శ్రీ వి ఎన్ రాజసింహులు (చిత్తూరు), శ్రీ కోలా రాము (తిరుపతి పల్లిసిటీ)

ఖమ్మం జిల్లా

శ్రీ పి. కృష్ణప్రసాద్ (మధిర, కన్వీనర్), శ్రీ సామినేని పాన్నంతరావు (పాలేరు), శ్రీ బాణోతు లాల్‌సింగ్, శ్రీ పీటర్సన్ (కొత్తగూడెం), శ్రీ వల్లంకొండ వెంకట్రామయ్య, శ్రీ షాబుద్దీన్ (ఖమ్మం), శ్రీ భవానీ శంకర్ (బూర్గంపహాడ్), శ్రీ గురునాథరెడ్డి (సత్తుపల్లి), శ్రీ బోళ్ళ వెంకటేశ్వర్లు పల్లిసిటీ

నెల్లూరుజిల్లా

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి (రాపూరు-కన్వీనర్), శ్రీ వి మునిరెడ్డి (నూళ్ళూరుపేట), శ్రీ కె వెంచురామయ్య(నవాబుపేట), శ్రీ పెళ్ళకూరు ప్రభాకరరెడ్డి (కోవూరు), శ్రీ విజయరామిరెడ్డి (ఉదయగిరి), శ్రీ వెంకటయ్య చౌదరి, శ్రీ గాన్ మెహబ్దీన్, శ్రీ సత్యనారాయణ శెట్టి (వెంకటగిరి), శ్రీ కొండవనాయుడు (కావలి, పల్లిసిటీ)

తెలుగు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్

శ్రీ ఇ. పెద్దిరెడ్డి (కరీంనగర్, కన్వీనర్), శ్రీ లక్ష్మీ నారాయణ (రంగారెడ్డి), శ్రీ ఆర్ రామమోహనరావు (రంగారెడ్డి), శ్రీ గోపాల్ (చిత్తూరు), శ్రీ వల్లా సింహాచలం (విశాఖపట్నం).

తెలుగు రైతు

శ్రీ యడ్లపాటి వెంకట్రావు (గుంటూరు, కన్వీనర్), శ్రీ బద్దం నర్సారెడ్డి (నిజామాబాద్), శ్రీ వరుపుల సుబ్బారావు (తూర్పుగోదావరి), శ్రీ సుబ్బరాయుడు (కడప)

తెలుగు మహిళ

శ్రీమతి కె ప్రతిభా భారతి (శ్రీకాకుళం-కన్వీనర్), శ్రీమతి ఎన్నేటి సీతాదేవి (కృష్ణా), శ్రీమతి లక్ష్మీదేవమ్మ (చిత్తూరు), శ్రీమతి లక్ష్మి మాధవరెడ్డి (ఆదిలాబాద్), శ్రీమతి వడ్డేపల్లి లక్ష్మి (కరీంనగర్)

ఇవి సంతకొచ్చిన గేదెలు కావు- విజయవాడ బాప్టిస్టు పాలెంలో ఒక వీధిలోని పరిస్థితి.

సిటీబస్ కొత్తరూట్లకు అనుమతెప్పుడు ?

గుంటూరు, జూలై 4 (నవవార్త)

గుంటూరు పట్టణంలో ప్రస్తుతం తిరిగే సిటీబస్సుల సంఖ్య నిమాత్రం చాలక ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు ఈ విషయం తెల్సుకున్న జిల్లా అధికారులు కూడా గతంలో ఎన్నో మార్లు కనీసం క్రొత్తగా 60 బస్సులు కావాలని బహిరంగంగా ప్రకటించారు

1989 మోటార్ చట్టం ప్రకారం 1989 సెప్టెంబరు నుండి 1990 మార్చి వరకు సిటీ రూట్ల పర్మిట్లం కొరకు ప్రతి ఒక్క సభ్యుడు రు 600 చలానా కట్టి ఆర్ టి సి కార్యాలయంలో అర్హతలతో దరఖాస్తులు దాఖలు చేశారు. అయితే జిల్లాలో బాధ్యత గల ప్రజా నాయకులు కొందరు కలెక్టర్‌పై ఒత్తిడి తెచ్చి ఆర్ టి.సి. సమావేశం జరుగనీయకుండా చూస్తున్నారని తెల్సింది

ఇది గమనించిన దరఖాస్తుదారులంతా ఒత్తిడి చేయగా కలెక్టర్ మార్చి 13వ తేదిన సమావేశాన్ని నిర్వహించి దరఖాస్తుదారులందరికీ పర్మిట్లు గ్రాంట్ చేశారు అయితే పాత బస్సు యజమానులతో లాలూచీపడిన రాజకీయ నాయకులు కొందరు తిరిగి కలెక్టర్‌పై ఒత్తిడి తెచ్చి ఆ రూట్లను అమలుపరుకుండా చూస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. తమకు రూట్లు కేటాయించి త్రిప్పుకోవానికి అనుమతివ్వాలని నిత్యం కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నా ఫలితం శూన్యం

ఈ రూట్లను అమలుపరిస్తే ఒక్కో బస్సు వలన ప్రతి మూడు నెలలకు ప్రభుత్వానికి 10 వేలు ఆదాయం వస్తుందని, పైగా ప్రజలకు ఇబ్బందులుండవని, మార్చి 13 నుండి నేటివరకు రూట్లు ఇవ్వనందున ప్రభుత్వం చాలా లక్షల రూపాయల ఆదాయం కోల్పోయిందని సిటీ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ తన్నీరు సీతారామయ్య ఆరోపించారు. జిల్లాలో ప్రభుత్వ పక్షానగల ప్రముఖుడు ఒకరు ఈ అలస్యానికి కారణమని వారు ఆరోపించారు

'లా'మార్కుల జాబితా విడుదలకు వినతి

ఏలూరు, జూలై 4 . లా విద్యార్థుల మార్కుల జాబితాలను వెంటనే విడుదల చేయాలని సర్ సి ఆర్.రెడ్డి లా కాలేజి విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ ఎం ఈశ్వరయ్య, విద్యార్థినుల ప్రతినిధి డి. లలితాపద్మజా ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

పరీక్షా ఫలితాలు ప్రకటించి 50 రోజులైనా ఇంతవరకు మార్కులు జాబితా విడుదల కాకపోవడం వెట్టి నిరసన వ్యక్తం చేశారు. (వి)

నైతికరాజకీయాలునగుబాటు

న్యూఢిల్లీ, జూలై 4 :

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం-అదే జనతాదళ్ ప్రభుత్వం నైతిక రాజకీయాలకు తిలోదకాలు వదలి సమస్యాత్మక రాజకీయాలు చేపట్టినట్లు కనిపిస్తున్నది. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణ హెగ్డే రెండవసారి ప్రదర్శించిన రాజీనామా డ్రామా విజయవంతం కావటమే ఇందుకు తార్కాణం.

సారా పీపాల కుంభకోణం రచ్చకెక్కిన వెంటనే శ్రీ హెగ్డే రాజీనామా చేసినట్లు చేసి ఆ మరుక్షణంలో ముఖ్యమంత్రి అయినట్లుగానే ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవికి కూడ రాజీనామావంటి రాసి సమర్పించి, తన పదవిని కాపాడుకున్నారు.

శ్రీ హెగ్డే తాను రాజీనామా చేశానని అనుకున్నా ప్రధాన మంత్రి మాత్రం రాజీనామాకు ఆయన తమ సంసిద్ధతను తెలియజేశారని మాత్రమే అనుకున్నారు. అందుకు కారణం రాజీనామాను స్క్రిప్టింగ్ పాడ్‌నుంచి చించిన ఒక పేటైన గిలకటమే. తాను సమర్పించింది రాజీనామాయేనని, రాజీనామాకు సంసిద్ధతకాదని శ్రీ హెగ్డే ఆ తరువాత వివరించటం జరిగింది.

ఈ రాజీనామాను గురించి ఢిల్లీలోని ప్రధాని చెంగుకూరులోని ఉపప్రధానిని సంప్రతించటంలో ఆయన రాజీనామాను ఆమోదించటానికి వీలులేదని చెప్పటం, కులదీప్‌సింగ్ కమిషన్‌పై రాజకీయ వ్యవహారాల సంఘం నిర్ణయం తీసుకు వేరకూ పదవిలో కొనసాగమని శ్రీ హెగ్డేను ప్రధాని అర్థించటం, ఆయన అంగీకరించటం అంతా నాటకీయంగా జరిగిపోయింది. ఢిల్లీలో పరిస్థితులు అనుకూలంగా మల్పిన మరుక్షణం శ్రీ హెగ్డే హాటాహాటిన బెంగుళూరు చేరుకొని ఉపప్రధాని దర్శనం చేసుకున్నారు. ఆ వెంటనే ఉభయులూ బెంగుళూరు సమీపంలోని ఒకటి రెండు మెట్ట సాగు క్షేత్రాలను సందర్శించి దొడ్డబల్లపూర్‌లో జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగించారు. వక్త దేవీలాల్. అనువాదకుడు హెగ్డే.

"నేనే ఆయన స్థితిలో వుంటే రాజీనామా చేసేవాణ్ణే కాదు. శ్రీ హెగ్డేకు ఆ మాటే చెప్పాను" అన్నారు దేవీలాల్. అంతటితో ఆగక "కర్ణాటక ప్రజలు జనతాదళ్‌కు ఓటువేసి వుంటే ఒక రైతు ముఖ్యమంత్రిగా లభించేవారు" అన్నారు శ్రీ హెగ్డేను చూపుతూ ఉప ప్రధాని. "మా స్నేహంలో స్థంభాలు వుంటేకదా పూడ్చటానికి" అంతకు ముందు అన్నారు శ్రీ హెగ్డే.

ఎయిర్‌కండీషన్ గదుల్లోని ఈజీ చైర్లలో కూర్చొని రైతులకోసం ప్రణాళికలు రూపొందించే రాజకీయ నాయకుడు శ్రీ దేవీలాల్ దృష్టిలో ఒక్కసారిగా కష్టించి చెమటోడ్చే రైతుగా మారిపోయాడంటే ఎవరూ ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదు. ఆయన ఎన్నడూ నైతిక రాజకీయాలు వల్లించిన వ్యక్తికాదు. కనీసం మాటిమాటికీ "అంతరాత్మ" అనే శ్రీ హెగ్డేకు వూడ్చదగు రంధ్రాలే కనిపించకపోవటం ఆశ్చర్యపడక తప్పదు.

దేశ రాజకీయాల్లో నైతిక రాజకీయాలన్న సమాధానాన్ని ప్రవేశపెట్టింది శ్రీ హెగ్డే అంటారు. ఆయన మేధావి ఎన్నికల సందర్భంగా వల్లించిన నీతులను అంత తేలిగ్గా మరచిపోయారంటే ఏమైనా కావచ్చు- ఈనాటికీ అలాగే వుంది. అయితే ఇప్పుడాయన ప్రధాన మంత్రి, ఆర్థికశాఖ పోషిస్తున్నా పేరందిన ప్రొఫెసర్ మధుదండావతే చేతుల్లో వుంది. శ్రీ దండావతే కాదంటారేమో భయంతోనే కావచ్చు ప్రధానమంత్రి, ప్రసంగబాంక్ మాజీ ఉద్యోగి అప్పాలాలియామ తన కార్యాలయంలో కార్యదర్శిగా నియమించి ఆర్థిక విధానంపై ఒక రహస్య పత్రాన్ని తయారు చేయించారు. ఆ పత్రంలోని అంశాలు వెల్లడించకుండా అమెరికన్ రిటర్న్‌డ్ పారిశ్రామిక మంత్రి అజిత్‌సింగ్‌చేత అందుకు అనుగుణమైన పారిశ్రామిక విధానాన్ని తయారు చేయించారు. రహస్యపత్రానికి చేరువగా వచ్చేవరకు 8వ ప్రణాళికా మార్గదర్శకపత్రాన్ని రెండు మూడుసార్లు తిరగవ్రాయించారు. ఇదంతా సామాన్యులకు సాధ్యమయ్యేపనికాదు. "మెత్తని పులి దర్మమూతి" అన్నారు ఆ కోవకు చెందిన వ్యక్తి ప్రధానమంత్రి.

శ్రీ వి.పి.సింగ్‌మీద శ్రీ చంద్రశేఖర్‌కు అదిమంచి అనుమానమే. పరిశ్రమల మంత్రి ప్రకటించిన కొత్త విధానం ఆయన అనుమానాలను బలపరచడంతో రచ్చకెక్కారు. ఈ లోపల రహస్య పత్రం గుట్టుబట్టయింది. ఆ పత్రం ప్రధాని కార్యాలయంలో తయారయింది కాదనీ, ప్రధాని కార్యాలయానికి అందిన అనేక పత్రాలలో ఒకటనీ ప్రభుత్వం వివరించింది. అంతటితో ఆ వ్యవహారం సమాప్తమైంది అనుకున్నారు. కాని అలా జరగలేదు.

హెగ్డే డ్రామాతో

ఆయన జ్ఞానశక్తి ఓలిఫోన్ టాపింగ్‌పై జల్లెలో ఏడి కాగితాన్ని విమర్శించిన జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ బొమ్మై జ్ఞానశక్తితో అన్ని విధాలా పోటీ పడుతున్నదనే అనుకోవాల్సివుంటుంది. ఆ మాటకు వస్తే ప్రధాని శ్రీ విశ్వనాథప్రతాప్‌సింగ్ జ్ఞానశక్తి కూడ అంత తక్కువైనదేమీ కాదు. ప్రధాని పదవి అధిష్ఠించిన తరువాత చేసిన తొలి ప్రధాన ప్రసంగంలో ఆయనకు జాతిపిత మహాత్మాగాంధీనీ, నవభారత నిర్మాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూనూ జ్ఞాపకం రాలేదు. అంత మాత్రాన ఆయన శ్రీ జయప్రకాష్ నారాయణ్‌నూనీ, డా.రామ్ మనోహర్ లోహియానూనీ విస్మరించలేదు జనం అన్నట్లో అంతగా పట్టించుకోలేదు కాని నైతిక రాజకీయాలకు గుడ్‌బై కొట్టడం ఆనాడే ఆరంభమైంది. శ్రీ వి.పి.సింగ్ అంతరంగం ఎవరికీ ఒక పట్టాన అంతుబట్టదు. ఆయన ఎత్తులూ అలాంటివే. రాజీవ్‌గాంధీ ప్రభుత్వంలో మంత్రిగా వుంటూనే ఆ ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి గుట్టు చప్పుడుగా చేయదగినవన్నీ చేశాడంటారు కాంగ్రెస్‌వాళ్ళు. అది గిట్టనివాళ్ళు అనే మాటలే అనుకుందాం. బహిరంగాతి సంస్థలకు గుట్టుగా ద్వారాలు తెరిచింది కూడ ఆయన ఆర్థిక మంత్రిగా వుండగానే అన్నమాట మాత్రం నిజం.

బహిరంగాతి సంస్థలపై శ్రీ వి.పి. సింగ్ మోజు-అమోజుకు కారణాలు నవభారత నిర్మాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగానీ జ్ఞానకం రాలేదు. అంత మాత్రాన ఆయన శ్రీ జయప్రకాష్ నారాయణ్‌నూనీ, డా.రామ్ మనోహర్ లోహియానూనీ విస్మరించలేదు జనం అన్నట్లో అంతగా పట్టించుకోలేదు కాని నైతిక రాజకీయాలకు గుడ్‌బై కొట్టడం ఆనాడే ఆరంభమైంది. శ్రీ వి.పి.సింగ్ అంతరంగం ఎవరికీ ఒక పట్టాన అంతుబట్టదు. ఆయన ఎత్తులూ అలాంటివే. రాజీవ్‌గాంధీ ప్రభుత్వంలో మంత్రిగా వుంటూనే ఆ ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి గుట్టు చప్పుడుగా చేయదగినవన్నీ చేశాడంటారు కాంగ్రెస్‌వాళ్ళు. అది గిట్టనివాళ్ళు అనే మాటలే అనుకుందాం. బహిరంగాతి సంస్థలకు గుట్టుగా ద్వారాలు తెరిచింది కూడ ఆయన ఆర్థిక మంత్రిగా వుండగానే అన్నమాట మాత్రం నిజం.

బహిరంగాతి సంస్థలపై శ్రీ వి.పి. సింగ్ మోజు-అమోజుకు కారణాలు

ఉగ్రవాదంపై పోరుకు భారత్, బ్రిటన్ అంగీకారం

జెనీవా, జూలై 4. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలోను, భద్రతారంగంలోను తమ మధ్యగల సహకారాన్ని మరింతగా అభివృద్ధి చేసుకునేందుకు భారత్-బ్రిటన్ దేశాలు అంగీకరించినట్లు భారతదేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ముఫ్తీ మహ్మద్ సయీద్ పేర్కొన్నారు

బ్రిటన్ దేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ డేవిడ్ వాడింగ్టన్‌ను కలుసుకున్న అనంతరం స్వదేశానికి బయల్దేరిన శ్రీ సయీద్ ఇక్కడ కొంతసేపు ఆగారు

బ్రిటన్‌లో కాశ్మీర్, పంజాబ్ ఉగ్రవాదుల కార్యకలాపాలను అదుపుచేస్తామని శ్రీ డేవిడ్ వాడింగ్టన్ హామీ ఇచ్చినట్లు ఆయన విలేఖరులకు తెలిపారు. బ్రిటిష్ పోలీసులు బరిన్ రిపబ్లికన్ ఆర్మీ (ఐ.ఆర్ ఎ)తో ఏ విధంగా వ్యవహరిస్తున్నారో అధ్యయనం చేసేందుకు కొందరు భారత్ అధికారులను అక్కడకు పంపే అవకాశమున్నదని శ్రీ ముఫ్తీ వివరించారు స్కాట్‌లాండ్ యార్డును కూడా సందర్శించాననీ, అక్కడ అనుసరిస్తున్న విధానాలపట్ల ఆకర్షితుడనయ్యానని ఆయన తెలిపారు.

బ్రిటిష్ విధానంలో పోలీసులు దిగువ స్థాయిలో ఉద్యోగంలో చేరి సాధించిన విజయాలతోను, అర్హతలతోను, ప్రమోషన్లు పొందుతారని ఆయన వివరించారు ఈ విధానాన్ని సమగ్రంగా అధ్యయనం చేయవలసిందిగా దేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖను కోరనున్నట్లు ఆయన తెలిపారు

ఇరుదేశాల దేశ వ్యవహారాల మంత్రుల మధ్య జరిగిన చర్చల్లో 'ఎక్స్‌టెండ్ ప్రోగ్రామ్' ను మరింత విస్తరింపచేయాలనే నిర్ణయం తీసుకున్నారు.

శ్రీ ముఫ్తీ మహ్మద్ సయీద్‌తో పాటు కొందరు సీనియర్ అధికారులు కూడా చర్చల్లో పాల్గొన్నారు.

అసమ్మతి

1వ పేజీ తరువాయి)

అడ్‌హాక్ కమిటీలను రూపొందించామని శ్రీ ఎన్.టి.ఆర్ తెలిపారు

ఈనెల 12న అడ్‌హాక్ కమిటీల కన్వీనర్లంతా గండిపేటలోని పార్టీ కార్యాలయంలో సమావేశం కావాలని ఆయన పేర్కొన్నారు వారు సభ్యుల్ని చేర్పించే కార్యక్రమాలకు సంబంధించిన ఆదేశాలు తీసుకుని కార్యోన్ముకులు అవుతారని ఆయన పేర్కొన్నారు

గండిపేటలోని పార్టీ కార్యాలయంలో ఈనెల 14న తెలుగుయువత, 18న తెలుగు విద్యార్థి సమావేశాలు జరుగుతాయని ఆయన పేర్కొంటూ ఈ సమావేశాల్లోనే చర్చలు జరిపి అడ్‌హాక్ కమిటీని వేస్తామని చెప్పారు తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాల ప్రచారానికి ఈ అనుబంధ సంస్థలు కృషి చేయాలని ఆయన సూచించారు.

వెట్టిచాకిరి

హైదరాబాద్, జూలై 4

రాష్ట్రంలోని అనంతపురం జిల్లా తలుపుల మండలం కొత్తపులవాండ్లపల్లి ప్రాంతంలో వెట్టిచాకిరి పేటికీ కొనసాగుతున్నదనీ, దీనిని ప్రతిఘటించిన దళితులు అత్యాచారాలకు గురవుతున్నారని మార్క్సిస్టు లెనినిస్ట్ సెంటర్, సామాజిక విప్లవ సమాఖ్య కన్వీనర్ శ్రీ కె జి సత్యమూర్తి తెలిపారు

బుధవారం పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ దళితులను రక్షించటానికి చట్టాలున్నా అవి అమలుకావటం లేదనీ అంటూ ఈ ప్రభుత్వాలు వెట్టిచాకిరీకి వ్యతిరేక పక్షంలో ఉంటాయా, లేక సమర్థిస్తాయా అని ప్రశ్నించారు ఇది కేవలం దళితుల సమస్య కాదనీ, దేశ భవిష్యత్తుకు సంబంధించిన సమస్య అనీ శ్రీ సత్యమూర్తి అన్నారు దళితులపై దాడి జరిగితే అగ్రకులాలవారు కూడా స్పందించాలనీ, కులాతీతంగా ఈ దాడులను అందరూ ఖండించాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

దళితులకు ఆత్మసంరక్షణార్థమై చట్టబద్ధంగా ఆయుధాలు ఇవ్వటానికి ఈ ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు

భారతరత్న శ్రీ అంబేద్కర్ శత జయంతి సందర్భంగా నైనా ఈ ఒక్క సంవత్సరం దళితులపై దాడి జరుగకుండా ప్రభుత్వం హామీ ఇస్తుందా అని ఆయన ఉద్వేగంతో ప్రశ్నించారు

ప్రాణరక్షణ దళితుల జన్మహక్కనీ, ఈ అత్యాచారాలు ఇలాగే కొనసాగితే దళితులు తప్పనిసరిగా ఆత్మరక్షణకు పూనుకోవలసి వస్తుందనీ తద్వారా జరిగే పరిణామాలకు ఈ ప్రభుత్వాలే బాధ్యత వహించవలసి ఉంటుందని శ్రీ సత్యమూర్తి హెచ్చరించారు

అనంతపురం జిల్లాలో శ్రీ కుల్లయప్ప నజీవదహనం విషయమై తాము ఈనెల 11వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని ఆయన తెలిపారు

ప్రస్తుతం దళితులు నక్సల్బరీ యుగంలో ఉన్నారనీ ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుంటే మంచిదనీ ఆయన అన్నారు .

దిగజారుతున్న ప్రపంచ ఆర్థికవ్యవస్థ

ఐక్యరాజ్యసమితి, జూలై 4 : 1989లో క్షీణించిన ప్రపంచ ఆర్థిక పెరుగుదల తీరు 1990లో మరీ హీనస్థితికి దిగజారిపోయింది తూర్పు యూరప్‌లోనూ, సోవియట్ యూనియన్‌లోనూ అయితే ఆర్థిక వ్యవస్థలో, ప్రతిష్టంభన ఏర్పడిందని, సమితి వెలువరించిన ఒక నివేదికలో వెల్లడయింది

1989లో ప్రపంచ ఆర్థిక ఉత్పత్తి 3 1 శాతం పెరిగింది అయితే 1988లో పెరుగుదల 4 4 శాతంగా వున్నది అని ఐ రా సమితి అంతర్జాతీయ ఆర్థిక సాంఘిక వ్యవహారాల శాఖ జరిపిన 1990 ప్రపంచ ఆర్థిక సర్వేక్షణలో సంబంధించిన పైనివేదిక వెల్లడిస్తున్నది ఈ నివేదిక మంగళవారం విడుదల చేశారు.

ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన నిర్వహణలో వైవిధ్యం వుందని, పారిశ్రామికీకరణ జరిగిన మార్కెటు కల్గిన దేశాల ఆర్థిక వ్యవస్థలు విస్తృతం కావటం కొనసాగిందనీ వాటిలో 3 5 శాతం పెరుగుదలకానవచ్చిందనీ ఆ సర్వేక్షణ వివరించింది ఆ శాతం 1988లో సాధించిన 4 3 శాతానికి తగ్గినప్పటికీ అనుకున్నదాని కంటే కూడా ఎక్కువే అని నివేదిక వివరించింది

అయితే అభివృద్ధి చెందుతున్న దేశాలు మొత్తంమీద 1989లో, తిరోగమన ధోరణి ఆర్థికపరమైన పెరుగుదల విషయంలో వ్యక్తం అయిందని ఆ సర్వేలో వెల్లడి అయింది. 1988లో 4 5 శాతం స్థాయి నుంచి 1989లో 3.4 శాతంకి తగ్గిపోవటం గుర్తించబడింది. కాని ఆర్థిక నిర్వహణాధికారులో ఆయా ప్రాంతాల మధ్య వ్యత్యాసం చాలా వుంది. వైవిధ్యం ఎక్కువగా వ్యోతకం అయింది

పారిస్‌లో మౌలికంగా నెలకొని ఉన్న ఆర్థిక సహకారం, అభివృద్ధి సంస్థ (ఓ ఇ సి డి) కనుగొన్న అంశాలతో స్థూలంగా, యీ నివేదిక అంగీకరిస్తున్నది పారిశ్రామిక దేశాల ఆర్థిక వ్యవస్థలు స్థిరపథంలో సాగుతూ వున్నాయని ఆ సంస్థ గత వారం పేర్కొన్నది

ఓ ఇ సి డి పలికే, యీ నివేదిక కూడా ద్రవ్యోల్బణం గురించి హెచ్చరిస్తున్నది ప్రధానంగా తూర్పు యూరప్‌లోను, సోవియట్ యూనియన్‌లోనూ ద్రవ్యోల్బణం గురించి యీ హెచ్చరిక జరిగింది ఈ దేశాలు ప్రభుత్వ అదుపులున్న ఆర్థిక వ్యవస్థల నరళి నుంచి మార్కెటు ఆర్థిక వ్యవస్థల నరళికి మార్పు చెందుతున్న దశలో వున్నవి

"తూర్పు యూరప్‌లోను, సోవియట్ యూనియన్‌లోనూ 1989లో ఆర్థిక పెరుగుదల దాదాపు నిల్చిపోయిన దశలో దిగజారింది" అని యీ నివేదిక పేర్కొంటూ, ఉత్పత్తి 1 2 శాతం మాత్రమే పెరిగినట్లు తెలిపారు

1989లో ప్రపంచ వాణిజ్యం, చెప్పదగిన మరుకుదనంతో సాగింది. అది 6 7 శాతం ఆ సంవత్సరంలో పెరిగింది

ఋణభారంలో కుంగిన దేశాల ఋణసమస్యను "బ్రాడీ" పథకం పరిష్కరించలేక పోతున్నదని, అమెరికన్ మాజీ ఖజానా మంత్రి శ్రీ నికోలాస్ బ్రాడీ పేరిట పథకాన్ని అందులో విమర్శించారు లాటిన్ అమెరికా దేశాలు 1989లో ఇతర దేశాలకు 28 బిలియన్ డాలర్‌లు ఆర్థిక వనరులను బదిలీ చేశాయని విమర్శించింది ఆఫ్రికాకు చేకూరిన నికర ఆర్థిక వనరులు కేవలం 3 బిలియన్ డాలర్‌లు మాత్రమే అది అంతకు క్రితం ఏడాదిలో కంటె ఒక బిలియన్ డాలర్లు తక్కువ

అనేక లాటిన్ అమెరికన్ దేశాలలో అధిక ద్రవ్యోల్బణం తీవ్ర సమస్యగా పరిణమించింది స్వల్పకాలిక స్థిరీకరణ విధానాల వలన వ్యయం విపరీతం అయే ప్రమాదం వుంది దీర్ఘకాలిక అవకాశాలు అనిశ్చితం, అని ఆ నివేదిక తేటతెల్లం చేసింది

ప్రపంచంలో చమురు వినిమయం 1990లో రికార్డు స్థాయికి చేరుకొనగలదని, యీ సర్వేలో ముందుగా ఊహించింది ఖచ్చితంగా జరుగుతుందని అంచనా వేశారు నిలబెట్టదగిన ఉత్పత్తి స్తోమతకు, గిరాకీ లేదా డిమాండ్‌కు మధ్య వ్యత్యాసం తగ్గగలదని కూడా అందులో నిర్ధారణగా చెప్పారు

వర్తమాన దేశాలు ఒక గ్రూపుగా 1989లో ఆర్థిక పెరుగుదలలో ఒక తీవ్రమైన క్షీణతను అనుభవించాయి వాటి ఉత్పత్తి పెరుగుదల 1988లో 4 5 శాతం నుంచి 1989లో 3 4 శాతంకి తగ్గిపోయింది. అయితే ప్రాంతాల వారీగా ఆర్థిక వ్యవస్థల సరళిలో తేడా కనపడింది

దక్షిణ ఆసియా, తూర్పు ఆసియా దేశాలు ఆర్థిక వ్యవస్థలు 6 2 శాతం పెరిగాయి అయితే 1988లో ఆ పెరుగుదల 8 2 శాతం, చైనాలో పెరుగుదల రేటు ఎక్కువగా పడిపోయింది 1988లో 11 4 శాతం స్థాయి నుంచి 1989లో 3 9 శాతానికి రసీమని దిగజారి తూర్పు యూరపియన్ దేశాలకు సహాయపడే తాత్కాలిక చర్యగా రెండవ ప్రపంచ యుద్ధం దరిమిలా యూరోపియన్ పేమెంట్స్ యూనియన్ ఏర్పాటు చేసినట్లు సెంట్రల్ యూరోపియన్ పేమెంట్స్ యూనియన్ పెట్టాలని సర్వేక్షణ సూచన చేసింది

హైద్రాబాద్ చేరుకున్న ఉపేంద్ర

హైద్రాబాదు, జూలై 4 తన తల్లి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో విదేశీపర్యటనను కుదించుకొని కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ పి. ఉపేంద్ర బుధవారం ఉదయం హైద్రాబాదుకు తిరిగి వచ్చేశారు

హెచ్చు ధరలు పొందండి

చిట్టచివరి సేకరణ

అగ్రస్థాయి అంతర్జాతీయ సేకరణదారునికి

పాతరోలెక్స్ మరియు ఇతర తయారీలుకావాల్సి

తయారీలు: రోలెక్స్, కార్టియర్, జేగర్, రివర్సో పాటెక్ ఫిలిప్పీ, వచెరాన్, కాన్‌స్టాంటీన్ యూని వర్శల్ మొవాడో, ఒమేగా మూన్‌ఫేజ్ (లేక బంగారంతో చేసిన ఒమేగా తయారీ ఏవైనా) కారిజ్‌క్లాల్స్, రిపీటల్ వాచెస్ కూడా ఆమోదించబడును.

రోలెక్స్ ప్రిన్స్
18 కేరట్లు రూ.50,000/-
9 కేరట్లు రూ. 30,000/-
స్టీల్ రూ. 15,000/-

రోలెక్స్ ఎంప్టర్ పెర్ పెట్యువల్
18 కేరట్లు రూ.25,000/-
9 కేరట్లు రూ. 15,000/-
స్టీల్ రూ. 2,500/-

ఒమేగా కాన్‌స్టెల్లేషన్ స్టీల్